




వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

బుధవారం 30, ఏప్రిల్ 2025 | 16 పేజీలు

# మృత్యుకుహరంగా కల్వర్టులు...



కానరాని ప్రమాద సూచికలు... అదమరిస్తే ప్రాణాలు గాల్లోకి...

విధులు మరిచి అధికారులు నిద్రలోకి...

ప్రమాదం జరిగితే కానీ ఎన్ హెచ్ అధికారులు మేల్కొనరా...

పసర 163 వ జాతీయ రహదారి
చెన్నారెడ్డి ఫంక్షన్ హాల్ ఎదురుగా మృత్యుకుహరం...

ప్రమాదపుటంచున భారీ వాహనాలు ప్రయాణం..

మంత్రి సీతక్క, జిల్లా అధికారులు నిత్యం ఈ దారి వెంటే ప్రయాణం...

2 లో..




## వాగులను తోడేస్తున్న ఇసుక తోడేళ్లు..!



16లో..

మహముత్తారంలో జోరుగా అక్రమ ఇసుక రవాణా..

బరితేగించేస్తున్న ఇసుక అక్రమ రవాణాదారులు..

వాల్టా చట్టానికి తిలోదకలిస్తున్న మిన్నకుండి పోయిన వైనం

పెదవి విరుపు మాటలతో అధికారుల అండదండలు..!

స్మగ్లర్లకు స్వర్గ ద్వారమైన జిల్లెళ్ల వాగు..

జిల్లా కలెక్టర్ సారు చొరవతో నియంత్రించాలని వేడుకోలు..

మహముత్తారం, ప్రభాతవార్త
జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహముత్తారం మండలంలోని వాగులల్లో అధికారుల అండదండలతో ఇసుక అక్రమ రవాణాదారులు బరితెగించేస్తున్నారనే దానికి నిదర్శనం మహముత్తారం మండలంలోని జిల్లెళ్ల వాగు. ఇందుకు సంబంధించిన వివరాల మేరకు.. మహముత్తారం మండలంలోని పోలారం - ఊట్లపల్లి గ్రామాల మధ్య గల జిల్లెల్ల వాగులో..







## నేటి నుండి శ్రీభద్రకాళి భద్రేశ్వరుల కళ్యాణ బ్రహ్మోత్సవాలు



2లో..

బ్రహ్మోత్సవాలలో అన్ని కుల సంఘాలకు ప్రాతినిత్యం

ఆహ్వాన పత్రికను ఆవిష్కరించిన కార్యనిర్వహణాధికారి శేషు భారతి,ప్రధాన అర్చకులు భద్రకాళి శేషు

వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త :
చరిత్ర ప్రసిద్ధి గాంచిన వరంగల్ శ్రీ భద్రకాళి దేవస్థానం భద్రమ్మ గట్టు వరంగల్ మహానగరంలోని శ్రీ భద్రకాళి..



# మృత్యుకుహరంగా కల్వర్టులు...



గోవిందరావుపేట ప్రభాత వార్త:

కొన్ని శాఖల అధికారులలో నిరక్ష్యం్ల కొట్టొచ్చినట్టు కనబడుతోందని అనేక పుకార్లు షికార్లు చేస్తున్నాయి. అందులో ఆర్ అండ్ బి శాఖ అధికారులు ముందు వరసలో నిలుస్తున్నారన్న ఆరోపణలు వాహనదారులు, ప్రజల నుండి అనేకం వినబడుతున్నాయి. గోవిందరావుపేట మండలంలోని పసర 163 వ జాతీయ రహదారి పై నిత్యం వందలాది వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. పసర గ్రామం పరిధిలో జాతీయ రహదారి ప్రక్కన కల్వర్టు అతి ప్రమాదకరంగా మారింది. పసర ఊరు చివరలో ఉన్న చెన్నారెడ్డి ఫంక్షన్ హాల్ ఎదురుగా కల్వర్టు మృత్యుకుహరంగా మారింది. నిత్యం ఇసుక లారీలతో రద్దీగా ఉండే ఈ రహదారిపై రాత్రి సమయంలో ఎదురు, ఎదురుగా వచ్చే వాహనాల హై భీమ్ లైట్ వెలుతుర్ల కి కార్లు, మోటార్ సైకిల్లు, బస్సు లాంటి వాహనాలకి చీకటిగా ఉండడంతో ఆ సమయంలో రహదారి సరిగా కనిపించదు. ఈ కల్వర్టు అతి సమీపానికి వాహనాలు వస్తే కానీ కనబడదు. పొరపాటున కల్వర్టు అంచు గుండా వెళ్ళామంటే ప్రమాదాల బారిన పడక తప్పదు. గత 2023 జూలై 27వ భారీ వర్షం, వరద ఉధృతికి కల్వర్టు వర్షానికి దెబ్బతిని కల్వర్ట్ చుట్టూ ఉన్న మట్టి వర్షం తాకిడికి కొట్టుకపోయింది. దీంతో ప్రయాణికులు వాహనదారులు ప్రమాదకరంగా మారిన రోడ్డు నుంచి వెళ్లాలంటే జంకుతున్నారు. కనీసం కల్వర్టు పరిధిలో సూచిక బోర్డులు, భారీకేడ్లు కనీసం ఆ పరిధిలో అమర్చలేదు. దీంతో రాత్రి వేళలో ప్రమాదాలు జరిగే అవకాశాలు అనేకం ఉన్నాయి. అదేవిధంగా గుండ్ల వాగు బ్రిడ్జి పై వరద పోవడంతో, జాతీయ రహదారికి పెద్ద గండి లాగా ఏర్పడింది, 2023 వ సంవత్సరం ఉన్న కలెక్టర్ ఇలాత్రిపాటి ఆదేశాల మేరకు, బ్రిడ్జి ప్రమాద అంచుల్లో ఉందని, నెల రోజులు బ్రిడ్జిపై రాకపోకలు వెళ్ళవద్దని నిలిపారు. అదేవిధంగా బ్రిడ్జి పనులు మరమ్మత్తులు చేపట్టడంతో రాకపోకలు కొనసాగాయి. గుండ్ల బ్రిడ్జి కి సైడ్ బర్మ్ పనులు చేపట్టారు. 2024 వర్షాకాలం ఏ చిన్నపాటి వర్షం పడిన సైడ్ పోసిన మట్టి గాడి లాగా ఏర్పడి వాగులోకి కొట్టుకువెళ్తానే ఉంటుంది. బ్రిడ్జి ప్రమాదం ముంచే అవకాశం ఉందని, చరవాణిలో పసర సి ఐ, ఎస్ఐ తో మాట్లాడగా వారు అప్పటికప్పుడు బ్రిడ్జి ప్రమాదంలో అంచుల ఉందని భారీ వాహనాలను మేడారం మీదుగా తాడువాయి వైపు మలించి, పై అధికారుల దృష్టికి తీసుకువెళ్లి మరమ్మతులు చేపట్టారు. నేటికీ ఏ చిన్న వర్షం పడిన గుండ్ల వాగు బ్రిడ్జి వెంట ఉన్న మట్టి వాగులోకి కొట్టుకెళుతుంది. గుండ్ల వాగు బ్రిడ్జి సమీపంలో మట్టి కొట్టుకపోవడంతో, నేషనల్ హైవే అధికారులు పట్టించుకునే దాఖలు లేవు. 2024 వర్షాకాలం కల్వర్టు కాస్త ఉన్నచుట్టూ ఉన్న మట్టి కొట్టుకపోవడంతో, ఈ జాతీయ రహదారిపై ఈ కల్వర్టు రాత్రి చీకటి సమయంలో, కంటైనర్లు, , భారీ వాహనాలు అధికలోడుతో వస్తే కల్వర్టు కనపడక ప్రమాదం సంభవించే అవకాశాలు ఎక్కువగా కనపడుతున్నాయి. అదేవిధంగా ప్రతినెల ఈ హైవేపై నుండి ఏటూరునాగారం, మంగపేట, తాడ్వాయి, వాజేడు, వెంకటాపురం మండలాలకు మంత్రి సీతక్క, జిల్లా కలెక్టర్, ఇతర జిల్లా అధికార యంత్రాంగం నెలకి ఐదు ఆరుసార్లు ఈ రోడ్డుపై వెళ్తూ ప్రయాణం చేస్తుంటారు. మండలాలకి మంత్రి పర్యటన ఉందని, విషయం





అధికారులకు తెలిసిన వెంటనే అన్ని శాఖలకు సంబంధించిన అధికారులు ఆయా మండలాలకు వెళ్లి వస్తూ ఉంటారు. నిత్యం జాతీయ రహదారిపై ఐటిడిఏ అధికారులు రాకపోకలు సాగిస్తుంటారు. ఇంత ప్రాధాన్యత కలిగిన రహదారిని అధికారులు చూసి చూడనట్టుగా ఎందుకు ఇంత నిరక్ష ్యంల్లి చేస్తున్నారో అని ప్రజలు ముక్కున వేలేసుకుంటున్నారు.

# వరంగల్ జిల్లా గ్రామీణ ప్రజల్లో మారని కుల వివక్ష

కంప్యూటర్ కాలంలో కానరాని సమానత్వం

కొత్తూరు లో కొనసాగుతున్న కుల వివక్షత, అంటరానితనం

దళితుల ఆలయ ప్రవేశాన్ని అడ్డుకున్న వ్యక్తులపై చర్యలు తీసుకోవాలి

ఎంఎస్పి ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకుల రంగ ప్రవేశంతో....

ఎట్టకేలకు తొలగిన ఉత్కంట

దళితుల ఆలయ ప్రవేశానికి అనుమతించిన ముదిరాజ్ లు.

ఇప్పటికైనా పోలీస్, రెవెన్యూ యంత్రాంగం ప్రజల్లో అవగాహన కల్పించాలి.

*వరంగల్ కలెక్టరేట్ ఏప్రిల్ 29 ప్రభాతవార్త :*

సాంకేతిక పరిజ్ఞానం లో భారతదేశం ప్రపంచ దేశాలతో పోటీపడుతున్న ఈ రోజుల్లో కుల వివక్షత అంటరానితనం నివురు గప్పిన నిప్పులా మసులుతూనే, చాపకింద నీరులా ప్రవహిస్తుందనలో ఎలాంటి సందేహం లేదు. తెలంగాణ రెండవ రాజధాని నగరముగా, ఆర్థిక, సాంకేతిక రంగాలలో అభివృద్ధి చెంది, పేరు ప్రఖ్యాతులు పొందిన చారిత్రాత్మక ఓరుగల్లు విప్లవ వీరులకు, కవులు కళాకారులు మేధావులు ప్రముఖ రాజకీయ నాయకులకు జన్మనిచ్చి, సాయుధ పోరాటాలు, ఎన్నో సామాజిక రాజకీయ ఉద్యమాలకు పురిటి గడ్డగా పేరుగాంచిన వరంగల్ జిల్లాలో సభ్య సమాజం తలదించుకునే లాగా నేడు అంటరానితనం కులవివక్షత పేరుతో దళితుల ఆలయ ప్రవేశాన్ని అడ్డుకోవడం ప్రశ్నార్ధకంగా మారింది. ప్రజాస్వామ్య భారతదేశంలో అణగారిన వర్గాల ప్రజలు అన్ని రంగాలలో అభివృద్ధి చెంది, ఆర్థికంగా, సామాజికంగా చైతన్యమైనప్పటికీ మనువాదులు సనాతన ధర్మాలను పాటిస్తూ కులాలు మతాల పేరట గ్రామాల్లో వివాదాలను సృష్టిస్తూ... అగ్రవర్ణాల ఆధిపత్యం కోసం నేటికీ ఇలాంటి అవమానకరమైన సంఘటనలు సృష్టిస్తున్నారన్నంలో ఎలాంటి సందేహం లేదు. కలికాలంలో సాంకేతిక పరిజ్ఞానంలో ప్రపంచ దేశాలతో పోటీపడుతున్న తెలంగాణ రాష్ట్రంలో ఇంకా కుల వివక్షత, అంటరానితనం అవమానాలు గ్రామీణ ప్రజల్లో ఉండడం దురదృష్టకరం. ఇప్పటికైనా పోలీస్ రెవెన్యూ మొదలగు జిల్లా యంత్రాంగం గ్రామీణ ప్రజల్లో నెలకొన్న అంటరానితనం, కుల వివక్షత, నిర్మూలించుట కు ప్రత్యేక చర్యలు తీసుకొని ప్రజలను జాగృతం చేయవలసిన అవసరం ఎంతైనా ఉంది. వరంగల్ నగరానికి కూతవేటు దూరంలో ఉన్న వర్ధన్నపేట సమీపంలోని కొత్తూరులో ముదిరాజ్ కులస్తుల ఇలవేల్పైన పెద్దమ్మ తల్లి దేవాలయంలో గ్రామస్తులు నిర్వహిస్తున్న ప్రత్యేక పూజలు పాల్గొనడం వెళ్లిన దళిత కుటుంబాన్ని ముదిరాజ్ కులస్తులు ఆలయ ప్రవేశాన్ని అడ్డుకున్న సంఘటన మంగళవారం వరంగల్ జిల్లా రాయపర్తి మండలం కొత్తూరు గ్రామంలో చోటు చేసుకుంది. బాధ్యత కుటుంబం రాయపర్తి పోలీసులకు, ఎమ్మార్పీఎస్ జిల్లా బాధ్యులు మహేందర్ మాదిగ కు తెలియపరిచారు. సమాచారం అందుకున్న ఎంఎస్పి రాష్ట్ర నాయకులు ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్చార్జ్ జిల్లా ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యులు మహేందర్ మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులతో కలిసి కొత్తూరు గ్రామాన్ని సందర్శించి, దళిత కుటుంబాన్ని ఆలయ ప్రవేశాన్ని అడ్డుకున్న ముదిరాజ్ కులస్తులతో మాట్లాడి, ఇరు వర్గాల ప్రజలను సమన్వయ సహకారంతో సమస్యను పరిష్కరించి దళిత కుటుంబాన్ని ఆలయ ప్రవేశం చేయించి పెద్దమ్మతల్లి కి ప్రత్యేక పూజలు నిర్వహించి వేడుకల్లో పాల్గొనేలా చేశారు. దీంతో ఇరు వర్గాల ప్రజలు ఉత్కంఠ భరితమైన వాతావరణం నుండి ఊపిరిపించుకున్నారు. ఈ సందర్భంగా బిర్రు మహేందర్ మాదిగ మాట్లాడుతూ... ఇంకా జిల్లాలో కొనసాగుతున్న కులవివక్షత అంటరానితనం నిర్మూలించుటలో జిల్లా యంత్రాంగం విఫలమైందన్నారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా పోలీస్ రెవెన్యూ, యంత్రాంగం గ్రామాల్లో ప్రత్యేక జాగృతి కార్యక్రమాలను ఏర్పాటు చేసి ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. కొత్తూరు గ్రామంలో దళితుల ఆలయ ప్రవేశాన్ని అడ్డుకొనుటకు కుట్రపడిన బాధ్యులపై వెంటనే చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్పి జిల్లా ప్రధాన కార్యదర్శి ఐత రాజు మాదిగ ఎంఎస్పి రాయపర్తి మండల అధ్యక్షులు వశపాక కుమార్ మాదిగ ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు అయిత జంపి మాదిగ మండల ప్రధాన కార్యదర్శి గారే నరేష్ మాదిగ ఉపాధ్యక్షులు పీరని రాజు మాదిగ తదితరు పాల్గొన్నారు.



# నేటి నుండి శ్రీ భద్రకాళి భద్రేశ్వరుల కళ్యాణ బ్రహ్మోత్సవాలు

మొదటి పేజీ తరువాయి

భద్రేశ్వరుల శ్రీ కళ్యాణ బ్రహ్మోత్స వాలు ఏప్రిల్ 29వ తేదీ నుండి మే 10వ తేదీ వరకు నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని ఆలయ కార్యనిర్వాహణాధికారి శేషు భారతి తెలిపారు. సోమవారం భద్రకాళీ దేవాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ బ్రహ్మోత్స వాలలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మంచినీటి వసతి, చలువ పందిళ్లు, ప్రతిరోజు అన్న ప్రసాద వితరణకు అన్ని ఏర్పాట్లు చేశామని. ఈ కళ్యాణ బ్రహ్మోత్స వాలలో ప్రతిరోజు ఒక కుల సంఘం పూజా కార్యక్రమంలో పాల్గొనే విధంగా ఏర్పాటు చేశామని తొమ్మిది రోజులపాటు వివిధ కుల సంఘాలు అమ్మవారి సేవలో పాల్గొంటాయని తెలిపారు. ఆలయ ప్రధాన అర్చకులు భద్రకాళి శేషు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం వైశాఖ మాసంలో శ్రీ భద్రకాళి భద్రేశ్వరుల శ్రీ కళ్యాణ బ్రహ్మోత్స వాలు పది రోజులపాటు అత్యంత వైభవంగా నిర్వహిస్తామని ప్రతిరోజు అమ్మవారిని వివిధ వాహనాములలో ఊరేగింపులు చేస్తామని భక్తులందరూ అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని ఆయన కోరారు. కార్యక్రమంలో ఆలయ సూపరిండెంట్ విజయ్ కుమార్, నాగరాజు శర్మ, హరినాథ్, శ్యామ్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్ యం యం ఎస్ ను రద్దు చేయాలి

**కూలీలకు 200 రోజుల పని దినాలు కల్పించాలి.**

*హసన్ పర్తి, ఏప్రిల్ 29, ప్రభాతవార్త.*

ఉపాధి హామీ కూలీలైన హక్కుదారుల హక్కులను హరించి కాలరాసే విధంగా తీసుకువచ్చిన నేషనల్ మొబైల్ మానిటరింగ్ సిస్టం ను రద్దు చేయాలని, ఆధార్ యాప్ లాంటి కొత్త కొత్త జీవోలను సృష్టించి చట్టాన్ని అడుగడుగున ఉల్లంగిస్తున్నారని దళిత బహుజన ఫ్రంట్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చుంచు రాజేందర్ డిమాండ్ చేశారు. హసన్‌పర్తి మండలము లోని జయగిరి గ్రామంలో చేరువులో ఫండ్ పనిచేస్తున్న ఉపాది హామీ కూలీలైన హక్కుదారులతో సమావేశం ఏర్పాటు చేసి చుంచు రాజేందర్ మాట్లాడుతూ ఉపాధి హామీ పని ప్రారంభమై ఇరవై యేండ్లు కావస్తున్న ప్రారంభ దశలో ఇచ్చిన పనిముట్లు తప్ప కొత్తగా నేడు ఇచ్చిన దాఖలాలు లేవని కూలీలకు పనిముట్లు అందించాలన్నారు. కొత్త కూలీ కుటుంబాలకు జాబ్ కార్డులు అందించాలన్నారు. ఆర్థిక సంవత్స రంలో వంద రోజుల నుం డి రెండు వందల రోజుల పని దినాలను కల్పించాలన్నారు. రోజువారి వేత నం రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న 307 రూపాయలను నుండి 600 రూపా యలకు పెంచాలన్నారు. పనివద్ద కూలీలకు బట్టతో కూడిన పెద్ద టెంట్, కనీస సౌకర్యాలు కల్పిస్తున్న ఉపాధి హామీ సిబ్బందిని అభినంది ంచారు. క్షేత్ర సహాయకులకు వేతనాలు చెల్లించాలని కోరాడు. స్థానికంగా గ్రామంలో ఉపాధి హామీ కూలీలకు పనులు కల్పిస్తున్న ఫిల్డ్ అసిస్టెంట్ లకు నాలుగు నెలలు కావస్తున్న వేతనాలు చెల్లించకుండా రాష్ట్ర ప్రభుత్వం నిరక్ష్యంల్లి చేస్తుందని వెంటనే ఫిల్డ్ అసిస్టెంట్ లకు వేతనాలు చెల్లించాలని జిల్లా కలెక్టర్ ను మరియు రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ కూలీలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబానికి టెస్కాబ్ చైర్మన్ మార్నేని పరామర్శ

*ఐనవోలు, ప్రభాతవార్త*

మండలంలోని నందనం గ్రామానికి చెందిన దొనికెన చిన్న కొమురయ్య అనారోగ్యంతో బాధపడుతూ మృ తి చెందారు. ఈ విషయం తెలుసు కున్న టెస్కాబ్ చైర్మన్ మార్నేని ర వీందర్ రావు మంగళవారం సంఘ టన స్థలానికి చేరుకొని మృతుడి పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పి ంచారు. అనంతరం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వెంట తాజా మాజీ సర్పంచ్ బోయినపల్లి శ్రీనివా సరావు, నాయకులు బుర్ర రాజశేఖర్, యాకర యాదగిరి, సాంబయ్య, తదితరులు ఉన్నారు.

# డిగ్రీ విద్యార్థులకు మరోసారి పరీక్షలకు అవకాశం కల్పించాలని వినతి...

ఎడ్యుకేషన్ కేయూ, ఏప్రిల్ 29 ప్రభాతవార్త:

కాకతీయ యూనివర్సిటీ: యూనివర్సిటీ పరిధిలో గతంలో డిగ్రీ పూర్తి చేసిన విద్యార్థులకు మరోసారి సప్లమెంటరీ పరీక్షకు అవకాశం కల్పించాలని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి డి. తిరుపతి కోరారు. మంగళవారం కేయూ పరిపాలన భవనంలో డిగ్రీ పరీక్షలకు మరోసారి అవకాశం ఇవ్వాలని కోరుతూ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ వి. రామచంద్రం కు వినతి పత్రం అందజేశారు. కేయూ పరిధిలో సంవత్సరం ఆధారంగా డిగ్రీ పూర్తి చేసిన విద్యార్థులకు పరీక్షలు రాయడం కోసం యూనివర్సిటీ అవకాశం ఇచ్చిందని, చాలామంది విద్యార్థులకు ఎక్కువ గ్యాప్ రావడం వలన, తక్కువ సమయం ఉండడంతో, సరిగ్గా ప్రిపేర్ కాలేక పోవడం వలన ఎక్కువమంది ఫెయిల్ అయ్యే అవకాశం ఉందని, చాలామంది విద్యార్థులు మారుమూల గ్రామాల్లో ఉండటం వలన సరైన మెటీరియల్ దొరకక చదవలేక పోయారని, విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని సంవత్సరం ఆధారంగా చదివిన విద్యార్థులకు మరోసారి సప్లమెంటరీ పరీక్షకు అవకాశం ఇవ్వాలని వినతి పత్రం లో కోరారు. రిజిస్టర్ ను కలిసిన వారిలో బొక్క ప్రవర్తన, విజయ్ వర్మ పాల్గొన్నారు.

# రాజ్యాంగ విలువలు ప్రజలకు చేరవేయడమే కాంగ్రెస్ లక్ష్యం

## ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి

*పరకాల ఏప్రిల్ 29 (ప్రభాత వార్త)*

రాజ్యాంగ విలువలను ప్రజలకు చేరవేయడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని పరకాల శాసనసభ్యుడు రేవూరి ప్రకాశ్ రెడ్డి పేర్కొన్నారు. ఏఐసీసీ, టీపీసీసీ పిలుపు మేరకు రాజ్యాంగ పరిరక్షణ కోసం చేపట్టిన జై బాపు, జై భీమ్ జై సంవిధాన్ అభియాన్ ముగింపు కార్యక్రమం మంగళవారం పరకాల మండలంలోని నాగారం గ్రామంలో మండల పార్టీ



అధ్యక్షుడు కట్కూరి దేవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ అందించిన రాజ్యాంగాన్ని మతశక్తులు నిర్వీర్యం చేయడానికి కృషి చేస్తున్నాయన్నారు. ప్రతి ఒక్కరూ రాజ్యాంగ అవశ్యతను ప్రతి ఒక్కరికి తెలుపాలని సూచించారు. ప్రధాని నరేంద్రమోడీ రాజ్యాంగాన్ని అవహాస్యం చేస్తున్నారని పేర్కొన్నారు. సామాజిక న్యాయపోరాటం రాజ్యాంగ విలువలను ప్రజలకు చేరవేయడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం అన్నారు. ప్రపంచంలో అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారత్‌లో మత విద్వేషాలను రెచ్చగొట్టే విధంగా బీజేపీ పాలన కొనసాగుతుందన్నారు. రాజ్యాంగాన్ని నిర్లక్ష్యం చేస్తున్న మోదీ ప్రభుత్వంపై దేశం వ్యాప్తంగా ప్రజలు తిరుగబడాలన్నారు. కాంగ్రెస్ పార్టీ రాజ్యాంగ పరిరక్షణ కోసం జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ నినాదంతో ముందడుగు వేస్తోందని తెలిపారు. దేశంలో గత పదేళ్లుగా రాజ్యాంగ విలువలను నిర్వీర్యం చేసే ప్రయత్నాలు జరుగుతున్నాయని, దీనిపై ప్రజలు ఒకటిగా నిలబడి పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రజప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పార్ట్ టైం అధ్యాపకుల సమస్యలు పరిష్కరించాలి

*ఎడ్యుకేషన్ డేయు, ఏప్రిల్ 29 (ప్రభాతవార్త):*

కాకతీయ యూనివర్సిటీ పరిపాలన భవనం ముందు పార్ట్ టైం అధ్యాపకుల సమస్యలు పరిష్కరించాలని తొమ్మిదవ రోజు నిరసనను కొనసాగించారు. ఈ సందర్భంగా పార్ట్ టైం అధ్యాపకుల అధ్యక్షుడు డాక్టర్ వై రాంబాబు మాట్లాడుతూ పార్ట్ టైం అధ్యాపకులకు ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. మినిమం టైం స్కేల్ ఇచ్చి పార్ట్ టైం అధ్యాపకుల జీవితాలలో వెలుగులు నింపాలని కోరారు. పార్ట్ టైం అధ్యాపకులు ధర్నా ప్రాంగణములోనే మధ్యాహ్న భోజనాలు చేసి నిరసన వ్యక్తం చేశారు. గత తొమ్మిది రోజులుగా వివిధ రూపాలలో పార్ట్ టైం అధ్యాపకులు నిరసన వ్యక్తం చేస్తున్నారు, కాబట్టి మా సమస్యను ప్రభుత్వం పరిష్కరించి మాకు ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. రాష్ట్రంలోని 12 విశ్వవిద్యాలయాలలో 927 మంది పార్ట్ టైం అధ్యాపకులు పనిచేస్తున్నారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పార్ట్ టైం అధ్యాపకుల సమస్యలు పరిష్కరించి వారి కుటుంబాలను మానవతా దృక్పథంతో ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో డా.నరేందర్ నాయక్ డా. రాజేందర్ డా. శ్రీకాంత్ డా. మోహన్ డా. శ్రీధర్ డా. రామ్మోహన్ డా. శ్రీనివాస్ డా. హరికుమార్ డా.మాధవి డా. విజయ డా.సంధ్య డా. సదానందం డా. కుమార్ డా. కిరణ్ డా.నాగేశ్వరరావు డా.నవీన్ డా.యశోదర డా.సురేష్ డాక్టర్ విజయ్ కుమార్ డాక్టర్ ప్రభాకర్ డాక్టర్ కవిత డాక్టర్ దాసు డాక్టర్ మోనిక డాక్టర్ సోమశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



# కోట్లు కొట్టేసిన సైబర్ నేరస్థుడు అరెస్ట్..

### యజమాని పేరుతో బురిడీ కొట్టించిన ఘనుడు..

### వరంగల్ సైబర్ క్రైమ్ ఇంచార్జ్ డి.ఎస్పీ సి.హెచ్. ఆర్.వి. ఫణీందర్

*వరంగల్ క్రైం ఏప్రిల్ 29 ప్రభాతవార్త*

యజమాని పేరుతో మేసేజ్ చేసి కోట్లు కొట్టేసిన సైబర్ నేరస్థుడిని వరంగల్ పోలీస్ కమిషనరేట్ సైబర్ సెక్యూరిటీ పోలీసులు గత రాత్రి అరెస్టు చేసారు. నిందితుడి నుండి పోలీసులు రెండు సెల్ఫోన్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ అరెస్టుకు సంబందించి వరంగల్ సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ ఇంచార్జ్ డి.ఎస్పీ సి.హెచ్. ఆర్.వి. ఫణీందర్ వివరాలను వెల్లడిస్తూ ఉత్తరప్రదేశ్ రాష్ట్రం, ప్రతాప్ ఘడ్ జిల్లాకు చెందిన నిందితుడు ప్రదీప్ కుమార్ (39) హన్మకొండ పట్టణంలోని ప్రముఖ హచరీస్ సంస్థలో



పనిచేస్తున్నాడు. ఆ సంస్థకు చెందిన గుమాస్తాకు గత నెల 19వ తేదిన ఒక గుర్తు తెలియని ఫోన్ నంబర్ నుండి నేను మీ యజమానిని ఇది నా కొత్త ఫోన్ నంబర్ అని ఈ నంబర్ సేవ్ చేసుకోమ్మని సదరు సంస్థ గుమాస్తా వాట్సప్ మేసేజ్ పంపియడంతో తన యజమాని నంబర్ భ్రమ పడిన సంస్థ గుమాస్తా మేసేజ్లోని నంబర్ను తన ఫోన్లో సేవ్ చేసుకున్నాడు. మరుసటి రోజు గుమాస్తా తాను సేవ్ చేసుకున్న నంబర్కు ఫోన్ చేసి నేను మీటింగ్లో వున్నాను తరువాత చేస్తానని నమ్మ పలికాడు. మరుసటి రోజు గుమాస్తా సేవ్ చేసుకున్న నంబర్ నుండి నిందితుడు ఫోన్ చేసి ప్రస్తుతం వున్న బ్యాంక్ బ్యాలెన్స్ నుండి తను చెప్పిన ఆకౌంట్కు రెండు దఫాలుగా మొత్తం ఒక కోటి 68లక్షల రూపాయలను బదిలీ చేయించు కున్నాడు. మరోమారు నిందితుడు ఫోన్ చేయడంతో నిందితుడి మాటతీరును అనుమానించిన గుమాస్త తన సంస్థ యజమానికి సంబంధించిన వ్యక్తిగత నంబరు ఫోన్ చేయడంతో అసలు విషయం బయటపడింది. సంస్థ యజమాని, గుమాస్తా తాము సైబర్ నేరగాడి చేతిలో మోసపోయినట్లుగా గుర్తించి వెంటనే వరంగల్ పోలీస్ కమిషనరేట్ సైబర్ విభాగంలో ఫిర్యాదు చేసారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టి నేరస్థుడిని అరెస్టు చేసి రిమాండ్కు తరలించారు. నిందితుడి పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన సైబర్ క్రైమ్స్ ఇన్స్పెక్టర్ యాసిన్, ఎస్.ఐలు చరణ్, శివ, కానిస్టేబుళ్ళు శివ, జహూర్ ను డి.ఎస్పీ అభినందించారు.

# ఉదారత చాటుకున్న మంత్రి పొంగులేటి....

### బాలిక చదువుకు ఆర్థిక సహాయం అందజేసిన మంత్రి....

*వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త*

వరంగల్ నగరంలోని నాని గార్డెన్స్ లో భూభారతి చట్టం2025 అవగాహన కార్యక్రమంలో పాల్గొనడానికి వేదిక వద్దకు చేరుకున్న మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అక్కడే ఒక వృద్ధురాలు కాగితం చేతిలో పట్టుకొని దీన స్థితి లో ఏదో అవసరం కోసం వేచి చూస్తున్నట్లుగా ఉండడాన్ని గమనించిన మంత్రి స్వయంగా వేదిక పై నుండి నిలబడి ఆ వృద్ధురాలిని వేదిక మీదకు ఆప్యాయం గా పిలిచి ఇక్కడికి ఎందుకు వచ్చావు అమ్మా.. అని సమస్యను గురించి ఆరా తీయగా.. ఆ వృద్ధురాలు బదులిస్తూ తన పేరు వెల్పుల ఊర్మిళ అని 41 వ డివిజన్ శంభునిపేటలో తన నివాసమని, తన మనవరాలు వెల్పుల లిటి ఇటీవల 4 వ తరగతి పూర్తి చేసుకుని సెయింట్ గాబ్రియల్ పాఠశాలలో 5 వ తరగతి లో ప్రవేశానికి పరీక్ష రాసి సీటు సాధించడం జరిగిందని, కానీ లిటి తల్లిదండ్రులు మనస్పర్ధల వల్ల వేరు గా ఉంటున్నారని, తన మనవరాలికి సీటు దక్కినప్పటికిని చదివించే స్తోమత తనకు లేదని మంత్రి వద్ద వాపోగా, వెంటనే స్పందించిన మంత్రి చదువు కోవడానికి అయ్యే వ్యయాన్ని భరిస్తానని ప్రకటించి మంత్రి చూపిన ప్రోత్సాహించడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు.



# నేరాలు-దారుణాలు

## వడదెబ్బతో మిషన్ భగీరథ వాల్ ఆపరేటర్ మృతి..

*ములుగు జిల్లా క్రైమ్(వెంకటాపురం)ప్రభాత వార్త*

వెంకటాపురం(నూగురు) మండలంలోని జక్కులవారి వీధి నివాసి అయిన వాసం రవి కిరణ్ కుమార్ వ్రీ లేటు కన్నయ్య, వయస్సు: 40 సం., కులం:ఎస్టికోయ, వృత్తి: మిషన్ భగీరథ వాల్ ఆపరేటర్ అను వ్యక్తి గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ ఇంట్లోనే ఉంటూ మిషన్ భగీరథ నీరు వదులుతుండేవాడు.గత ఐదు రోజుల క్రితం అనగా తేదీ: 24.04.2025 నాడు మిట్ట మధ్యాహ్న సమయంలో ఇంటి నుండి మిషన్ భగీరథ నీరు వదిలిపెట్టి తిరిగి వస్తానని అతని



తల్లి అయినా వాసం సాలమ్మకు చెప్పి ఇంటి నుండి తన మోటార్ సైకిల్ తీసుకొని వెళ్లి తిరిగి రాకపోయేసరికి అతని తల్లి వాసం సాలమ్మ అన్నిచోట్ల వెతికినప్పటికీ ఎలాంటి ఆచూకీ లభించకపోవడంతో ఆమె తేది: 25.04.2025 నాడు పోలీస్ స్టేషన్కు వచ్చితన కుమారుడు ఆచూకీ తెలియడం లేదని దరఖాస్తు ఇవ్వగా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.దర్యాప్తులో భాగంగా తెలిసిన విషయం ఏమిటంటే మృతుడైన వాసం రవి కిరణ్ కుమార్ తన ఆరోగ్యం బాగలేనప్పటికీ మిట్ట మధ్యాహ్నం ఎండవేడిమిలో ఇంటి నుండి బయటకు వెళ్లటం వలన వడదెబ్బకు గురై అస్వస్థత కలిగి వి.ఆర్.కె పురం గ్రామ శివారులోని పాలెం ప్రాజెక్టు కాలువ సమీపంలో పడిపోగా, అది నిర్మానుష్య ప్రదేశమై ఎవరూ చూడకపోవడంతో మృతుడు చనిపోయినట్లుగా ప్రాథమిక విచారణ లో తెలుస్తుందని పోలీ సులు తెలిపారు..అతని మృతదేహాన్ని మృతుని తల్లి అయిన వాసం సాల మ్మ గుర్తించగా ఆమె ఇచ్చిన వాంగ్మూలం మేరకు దర్యాప్తు కొనసా గుతున్నదని వెంకటాపురం ఎస్ఐ కొప్పుల. తిరుపతి పత్రిక ప్రకటనలో తెలిపారు.

## కాంగ్రెస్ మండల అధ్యక్షునిపై దాడి

*నడికూడ, ఏప్రిల్ 29,ప్రభాతవార్త*

కాంగ్రెస్ పార్టీ నడికూడ మండల అధ్యక్షుడు బుర్ర దేవేందర్ గౌడ్ పై సోమవారం రాత్రి సమయంలో దాడి జరిగింది. అతని భార్య పోలీసుస్టేషన్ లో మంగళవారం పిర్యాదు చేశారు. వివరాల ప్రకారం సోమవారం మండల కేంద్రంలో జరిగిన జై బాపు,జై భీమ్, జై సంవిధాన్ ఎమ్మెల్యే



కార్యక్రమం అనంతరం మండల అధ్యక్షుడు బుర్ర దేవేందర్ తిరిగి వస్తుండగా నాగుర్ల శ్రీనివాస్, నాగుర్ల నగేష్, నాగూర్ల వెంకటేష్, లోని వెంకటేష్ లు దాడి చేసి తీవ్రంగా గాయపరిచ్చారని వారితో తన భర్త దేవేందర్ కు ప్రాణ హాని ఉందని వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పోలీసుస్టేషన్లో ఇచ్చిన పిర్యాదు లో పేర్కొన్నారు. ప్రస్తుతం దేవేందర్ ఓ ప్రైవేట్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నారు.పార్టీలో చురుకైన కార్యకర్తగా పనిచేస్తున్నానని ఇది చూసి కొందరు సొంత పార్టీ నాయకులు ఒర్వలేని తనంగా నాపై కుట్ర పన్ని ఈ దాడి చేయించారని భాధితుడు బుర్ర దేవేందర్ గౌడ్ ఆరోపించారు.


**తెలంగాణ రాష్ట్ర పౌరసరఫరాల శాఖ ములుగు జిల్లా**

Dated:03.05.2025

**బహిరంగ వేలం ప్రకటన**

ములుగు జిల్లాలోని మండల్ లెవెల్ స్టాక్ పాయింట్ ములుగు, ఏటూరునాగారం మరియు లక్ష్మీ మృగణపతి రైస్ మిల్ పసర నందు 2023-2024-2025 సంవత్సరాలలో వివిధ 6A కేసులలో సీజు చేయబడిన, నిలువ చేసి పాడైపోయిన బియ్యం ఎలా ఉందో అలా అనే ప్రాతిపదికన బహిరంగ వేలం ద్వారా అమ్మదానికి జిల్లా యంత్రాంగం నిర్ణయించినది. **ఈ వేలం పాటలో పాల్గొనాలనుకునేవారు రూ.10,000** డిడి, జిల్లా పౌరసరఫరాధికారి ములుగు గారి పేరు మీద చెల్లించి **02.05.2025 సాయంత్రం ఐదు గంటల లోపు** జిల్లా పౌరసరఫర అధికారి కార్యాలయంలో సమర్పించవలెను.

వేలం నిర్ణయించే స్థలము సమయము తేదీ 03.05.2025 వీడియో కాన్ఫరెన్స్ హాల్ కలెక్టర్ ఆఫీస్ ములుగు సమయం : మధ్యాహ్నం 3 గంటలకు

ఇతర వివరములకు జిల్లా పౌరసరఫరా అధికారి ములుగు 9989285745 గారిని సంప్రదించగలరు.

Sd/ కలెక్టర్ పౌర సరఫరా ములుగు.




## ధాన్యం కొనుగోలు చేయాలని రోడ్డెక్కిన రైతులు

*కాటారం, ఏప్రిల్ 29, ప్రభాతవార్త*



జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలంలోని రేగులగూడెం గ్రామంలో అన్నదాతలు ధాన్యం కొనుగోలు చేయాలని మంగళవారం రోడ్డెక్కి నిరసన చేపట్టారు. ఆరుగాలం కష్టపడి కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం పోసి చాలా రోజులు అవుతున్న ఇంకా ధాన్యం కొనుగోలు కేంద్రాలు తెరవలేదని ఆగ్రహం వ్యక్తం చేస్తు నిరసించారు. మంథని-కాటారం ప్రధాన రహదారిపై బైఠాయించి ధర్నా, రాస్తారోకో చేపట్టారు. ఇప్పటికైనా రైతుల కోరిక మేరకు ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని రైతులు డిమాండ్ చేశారు. నిరసన కార్యక్రమంలో జనగాం రాజబాబు నేత, దోమ సమ్మయ్య, జనగామ రాజబాబు, తూటి మనోహర్, పెర్క సమ్మయ్య, దోమ తిరుపతి, గట్టు మల్లేష్, మైదం మొగిలి, సోదారి సమ్మయ్య, దావు రాజు, జిముడ వంశీ, కుమ్మరి నగేష్, అన్నవేన భీమరాజు, సమ్మయ్య, సోదారి తిరుమల్ తదితరులు పాల్గొన్నారు.

## చివరి గింజ వరకు కొనుగోలు చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

*నల్లబెల్లి ఏప్రిల్ 29 ప్రభాతవార్త*

రైతు పండించిన ప్రతి ధాన్యపు గింజను చివరి వరకు కొనుగోలు చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని నర్సంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పాల్వాయి శ్రీనివాస్ పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని నారక్క పేట. గుండ్ల పహాడ్. కన్నరావుపేట. బోలోనిపల్లి గ్రామాలలో ఐకెపి సెంటర్ల ద్వారా వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ. నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశానుసారము కొనుగోలు కేంద్రాలను ప్రారంభించినట్లు ఆయన పేరు కొన్నారు.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. కాంగ్రెస్ ప్రభుత్వం అన్నదాతలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా. ప్రైవేటు వ్యక్తులకు దాన్యం విక్రయించి మోసపోకుండా. ప్రభుత్వమే అన్నదాత పండించిన పంటను కొనుగోలు చేస్తుంది అన్నారు. విక్రయించిన ధాన్యానికి సంబంధించిన నగదును త్రుతగతిన రైతుల ఖాతాలోకి జమ చేస్తున్నామని ఆయన గుర్తు చేశారు. రైతులు ప్రభుత్వ ఐకెపి కొనుగోలు కేంద్రాలను సద్వినియోగపరుచుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ ముప్పుకృష్ణ. మండల వ్యవసాయ అధికారి రజిత. మదర్ తెరిసా మహిళా సమాఖ్య ఏపీఎం సునీత. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చిట్యాల తిరుపతిరెడ్డి. మార్కెట్ కమిటీ సభ్యురాలు జ్యోతి. పార్టీ జిల్లా కార్యదర్శి మాలోతు రమేష్. వర్కింగ్ ప్రెసిడెంట్. పైనాల అశోక్ ఇస్తారు శేఖర్ గౌడ్. పార్టీ మండల ప్రధాన కార్యదర్శి. చార్ల శివారెడ్డి. ఆయా గ్రామాల రైతులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# కృషి ఫలితంగానే అవార్డులు

*నడిగూడెం, ఏప్రిల్ 29, ప్రభాతవార్త:*

వ్యవసాయ రంగంలో రైతుల సంక్షేమం దృశ్య విలువైన సేవలను సూచనలు సలహాలు అందించి రైతులు అభివృద్ధికి తోడ్పడడంతో పాటు ప్రకృతి వ్యవసాయం గ్రామాల్లో రైతులకు అవగాహన కల్పించి వారి అభివృద్ధికి కృషి చేసిన ఫలితంగానే అవార్డులు లభించాయని నడిగూడెం తాసిల్దార్ పి. సరిత అన్నారు. సామాజిక వ్యవసాయ కార్యకర్త, సిరి ఫౌండేషన్ వ్యవస్థాపకులు, డాక్టరేట్ అవార్డు గ్రహీత మొలుగూరి గోపయ్యకు స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన సన్మాన సభలో ఆమె మాట్లాడారు. స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ప్రకృతి వ్యవసాయం అభివృద్ధికి తోడ్పడడంతోపాటు రైతుల సంక్షేమానికి పాటుపడినందున గోపి పలు అవార్డులను సాధించగలిగారని అన్నారు. స్వచ్ఛందంగా రైతులకు సేవలను అందించడం అభినందనీయమన్నారు. గ్రామాల్లో రైతులను చైతన్య పరుస్తూ వారి గృహాలకు వెళ్లి ప్రకృతి వ్యవసాయం సాగుపై కలిగే ప్రయోజనాలను వివరించడము ఆయన సేవా కార్యక్రమాలకు నిదర్శనం అన్నారు. భవిష్యత్తులో మరిన్ని అవార్డులను సాధించాలని ఆకాంక్షి ంచారు. మండల పరిషత్ అభివృద్ధి అధికారి దాసరి సంజీవయ్య మాట్లాడుతూ వ్యవసాయమే జీవనాధారంగా జీవనాన్ని కొనసాగిస్తున్న రైతుల మేలు కోరి వారికి ప్రకృతి వ్యవసాయంపై అవగాహన కల్పిస్తూ సాగులో తీసుకోవలసిన మెలకువలను వివరించడము హర్షించదగ్గ విషయం అన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో ప్రకృతి వ్యవసాయం అవసరం అన్నారు. అవార్డులు సాధించటం అందరికీ ఆయన ఆదర్శనీయమన్నారు. సన్మాన గ్రహీత మొలుగూరి గోపి మాట్లాడుతూ తన ప్రస్థానాన్ని కొనసాగిస్తానని ప్రకృతి వ్యవసాయాన్ని అభివృద్ధి చేయడమే లక్ష ్యంగా ముందుకు సాగుతానన్నారు. ఇందుకు తనకు సహకరిస్తున్న అధికారులకు రైతులకు కృతజ్ఞతలు తెలిపారు. అగ్రికల్చర్ బీఎస్సీ చదువుకున్న నేపథ్యంలో వ్యవసాయ రంగంలో వినూత్న సంస్కరణలు అమలులో భాగంగా తన ప్రకృతి వ్యవసాయ పద్ధతులను రైతులకు వివరిస్తున్నట్లు తెలిపారు. గ్రామాల్లో రైతులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి తన సూచనలు సలహాలను తీసుకుంటున్నారని వారి అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానన్నారు. పలు అవార్డులతో పాటు డాక్టరేట్ స్వీకరించటం ఆనందంగా ఉందని ఈ సందర్భంగా సన్మానించటము తనకు మరింత బాధ్యతను పెంచిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ ఉపేందర్ రావు, ఎస్సై అజయ్ కుమార్, మండల వ్యవసాయ శాఖ అధికారి దేవ ప్రసాద్, పంచాయతీరాజ్ ఏఈ లావణ్య, మండల పరిషత్ సూపరిండెంట్ సయ్యద్ ఇమామ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గోపిని ఘనంగా సన్మానించారు.

## అటెండర్లు లేక అవస్థలు

*నడిగూడెం, ఏప్రిల్ 29, ప్రభాతవార్త:*

స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో అటెండర్లు లేక కార్యాలయ సిబ్బంది ఇబ్బందులు పడుతున్నారు. ఒక వాచ్మెన్, ముగ్గురు అటెండర్లకు గాను కేవలం ఒక అటెండర్ మాత్రమే ఉన్నారు. మిగిలిన పోస్టులు ఖాళీగా ఉన్నాయి. బదిలీపై వెళ్లడంతో కాళీ పోస్టుల్లో ఎవరిని భర్తీ చేయలేదు. దీంతో కార్యాలయంలో పనిచేసే సిబ్బంది ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి నెలకొంది. మండల పరిషత్ కార్యాలయానికి నిత్యం ప్రజాప్రతినిధులు, అధికారులు, ఉద్యోగులు, వివిధ పనులపై ప్రజలు వచ్చి వెళ్తుంటారు. ఒకే అటెండర్ నలుగురు చేయాల్సిన పని చేయడము ఇబ్బందిగా మారింది. పలు సందర్బాల్లో వచ్చిన వారికి కుర్చీలు వేసే నాధుడే కరువయ్యారు. వేసవి కాలం కావడంతో ఎంతోమంది దాహార్తితో ఉంటారు. కార్యాలయానికి వస్తే మంచినీరు ఇచ్చేందుకు సరిపడా అటెండర్లు అందుబాటులో లేకపోవడంతో ఉన్న ఒక్క అటెండర్ అన్ని పనులు చూసుకోవాలంటే పని భారం అవుతుంది. మండల పరిషత్ అధికారులు ఖాళీ పోస్టుల విషయమై ఉన్నతాధికారులకు విన్నవించారు. అయినప్పటికీ భర్తీ చేయలేదు. ఉన్న అటెండర్ కి ఒకేసారి నాలుగైదు పనులు చెప్తే ఎటు వెళ్లాలో అర్థం కాకుండా ఉంది. వెంటనే అధికారులు స్పందించి ఖాళీగా ఉన్న అటెండర్, వాచ్మెన్ పోస్టులను భర్తీ చేయాలని పలువురు కోరుతున్నారు.

## అంకిత భావంతో పనిచేసే ఉద్యోగికి గుర్తింపు



*కోదాడ,ఏప్రిల్ 29, ప్రభాతవార్త :*

ప్రభుత్వ ఉద్యోగి తన వృత్తిలో అంకిత భావంతో పని చేస్తే సమాజంలో మంచి గుర్తింపు వస్తుందని ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కొంపల్లి బిక్షపతి అన్నారు. స్థానిక ఎమ్మెస్ కళాశాల ఆవరణలో మాతంగి ప్రభాకర్ రావు ఉద్యోగ విరమణ అభినందన సభను ఎస్సీ ఎస్టీ రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కొంపల్లి బిక్షపతి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యానం విజయకుమార్ పాల్గొని మాట్లాడుతూ మాతంగి ప్రభాకర్ రావు తన వృత్తికి వన్నెతెచ్చారని కొనియాడారు. తను పనిచేసిన పాఠశాలలో విద్యాభివృద్ధికి ఎనలేని కృషి చేశారని గుర్తు చేశారు. అలాగే ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘానికి ఎనలేని కృషిచేసి బలోపేతం చేశారని సమాజానికి వీరి చేసిన సేవలు ఎంతో అభినందనీయమని తెలిపారు. ఈ సన్మాన కార్యక్రమానికి రాష్ట్ర బాధ్యులు బొడ్డు హుస్సేన్, పాల్వాయి వెంకటయ్య, మాండన్ రేణుక, నామ నాగయ్య, జిల్లా బాధ్యులు అమరబోయిన వెంకటరత్నం, అయోధ్య, ఉపేందర్, రవీందర్, రామకృష్ణ, రాములు, పోచన్న, ప్రసాదు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి



*అనంతగిరి ఏప్రిల్ 29 ప్రభాత వార్త:*

ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి అందే సతీష్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోనీ ఇందిరా క్రాంతి పథకం ద్వారా నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మండల అధికారి అందే సతీష్ పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు మద్దతు ధర కల్పించడానికి దాన్ని కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు మండల వ్యాప్తంగా పిఎసిఎస్ ఐకెపి ద్వారా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశామని సన్న రకం దొడ్డు రకం వరి ధాన్యం ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని సన్న రకానికి 500 బోనస్ కల్పిస్తుందని తెలిపారు రైతులు తేమశాతం ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా సెంటర్ వద్దకు తీసుకురావాలని తెలిపారు ఏ వన్ గ్రేడ్ కు మద్దతు ధర క్వింటాకు 2320 రూపాయలు ప్రభుత్వం అందిస్తుందని తెలిపారు ఈ కార్యక్రమంలో ఏపీఎం లక్ష్మి ్మ,వి బి కే ఈదుల రాధా, ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్ర నిర్వాహకులు సుజాత, కరుణ, లక్ష్మి ్మ, రమ తదితరులు పాల్గొన్నారు.



## ముగిసిన బాల విజ్ఞానమేళా సమ్మర్ క్యాంపు

*మునగాల ఏప్రిల్ 29 ప్రభాతవార్త*

వేసవిలో విద్యార్థుల విజ్ఞాన వినోదాల కొరకు బాలమేళా సమ్మర్ క్యాంపు నిర్వహించడం అభినందనీయమని జనవిజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షులు గోళ్ళమూడి రమేష్ బాబు అన్నారు. గత వారం రోజులుగా మాధవరం గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న సమ్మర్ క్యాంప్ ముగింపు సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు స్వయంగా తయారు చేసిన సృజనాత్మక ప్రయోగాలు తదితర అంశాలతో కూడిన ప్రదర్శనను విద్యార్థులను అభినందించారు. వేసవిలో బయట తిరిగి ఆరోగ్యాన్ని పాడు చేసుకోకుండా, ఇక్కడ నేర్చుకున్న అంశాలను ప్రతిరోజు ఇంటి వద్ద ప్రాక్టీస్ చేస్తూ విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని తెలిపారు. జనవిజ్ఞాన వేదిక నాయకులు షేక్ జాఫర్, పీ.వీ. దుర్గాప్రసాద్, క్రాంతి కుమార్ లు నిర్వహించిన ఫన్ షో, చిట్టి ప్రయోగాలు, తమాషా యాక్టివిటీ షో విద్యార్థులను విక్షి శేషంగా



ఆకట్టుకుంది. గ్రామస్థులు విద్యార్థుల తల్లిదండ్రు లు జనవిజ్ఞాన వేదిక కమిటీ సభ్యులను అభినందించారు, ఈకార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు అంబటి సత్యనారాయణ, ఉపాధ్యాయులు మురళి కృష్ణ, రేణుక, అగస్త్య ఫౌండేషన్ రిసోర్స్ పర్సన్స్ వీరేష్, వెంకటేశ్వర్లు, స్వరూప, గురవయ్య విద్యార్థులు తల్లిదండ్రులు

# దీర్ఘకాలిక భూ సమస్యలు శాశ్వత పరిష్కారానికి భూ భారతి

## జిల్లా కలెక్టర్ ప్రావీణ్య,

*పరకాల ఏప్రిల్ 29( ప్రభాత వార్త)*

సమస్యల శాశ్వత పరిష్కారానికి భూ భారతి ఎంతగానో దోహద పడుతుందని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య అన్నారు. మంగళవారం పరకాల పట్టణంలోని ఆర్ఆర్ గార్డెన్ లో నిర్వహించిన భూభారతి చట్టం పై అవగాహన సదస్సులో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, ఆర్డీవో డాక్టర్ నారాయణ, తదితరులు పాల్గొన్నారు. భూభారతినూతన ఆర్వోఆర్ చట్టం పై పరకాల మండలం పరిధిలోని గ్రామాలు, మున్సిపాలిటీ పరిధిలోని రైతులు, ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సదస్సులో భూభారతి నూతన ఆర్వోఆర్ చట్టంలోని మార్గదర్శకాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ప్రదర్శించగా పరకాల ఆర్డీవో డాక్టర్ కె. నారాయణ రైతులు, ప్రజలకు చదివి వినిపించారు. ఈ సదస్సులో పరకాల పరిధిలోని వివిధ గ్రామాలు, మున్సిపల్ పరిధిలోని రైతులు, ప్రజలు తాము గత కొంతకాలంగా ఎదుర్కొంటున్న భూసమస్యల పరిష్కారం గురించి జిల్లా కలెక్టర్, అధికారాలకు వివరించగా ఆర్డీవో సమాధానమిచ్చారు. రైతులు ప్రజలు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ భూ సమస్యల పరిష్కారం కోసం తీసుకువచ్చిన భూభారతి చట్టంలోని మార్గదర్శకాలను రైతులు, ప్రజలు తెలుసుకోవాలన్నారు. భూభారతి చట్టంలోని అంశాలకు సంబంధించిన కరపత్రాలను అందించామని, అందులోని ప్రతి సెక్షన్ గురించి సదస్సుకు హాజరైన ప్రతి ఒక్కరు తెలుసుకొని తమ తమ గ్రామాల్లోని రైతులు ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. భూభారతి చట్టానికి సంబంధించి అన్ని అంశాలు జూన్ రెండో తేదీ నుంచి అందుబాటులోకి రానున్నాయని అన్నారు. భూ సమస్యలపై భూభారతి చట్టం ద్వారా అప్పీల్ చేసుకున్నట్లయితే వాటిని విచారించి చట్టం ద్వారా తగిన పరిష్కారం లభిస్తుందన్నారు. భూ సమస్యల పరిష్కారానికి కొత్తగా సాదా బైనామా ద్వారా దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం కల్పించాలని అవగాహన సదస్సులలో పాల్గొన్న రైతులు, ప్రజలు తమ దృష్టికి తీసుకువస్తున్నారని పేర్కొన్నారు. గ్రామాలు, హనుమకొండ అర్బన్ ప్రాంతం తో పాటు పరకాల టౌన్ కు సంబంధించి రైతులు, ప్రజలు సూచించిన విధంగా సాదాబైనామా దరఖాస్తుల అంశాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామన్నారు. త్వరలో భూభారతి ఆన్లైన్ పోర్టల్ అందుబాటులోకి రానుందని, భూ సమస్యల పరిష్కారం కోసం పోర్టల్లో దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ విజయలక్ష్మి ృ, ఎంపీడీవో ఆంజనేయులు, మున్సిపల్ కమిషనర్ వెంకటేష్, వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మెన్ రాజిరెడ్డి, కుంకుమేశ్వర స్వామి ఆలయ కమిటీ చైర్మన్ రాజేశ్వరరావు,ఆయా గ్రామాల రైతులు, ప్రజలు పాల్గొన్నారు.



# ప్రమాదాల నివారణకు వేగంగా చర్యలు

*హసన్ పర్తి, ఏప్రిల్ 29 ప్రభాతవార్త.*

వర్ధన్నపేట ఎమ్మెల్యే కె. ఆర్ నాగరాజు సూచన మేరకు, హసన్ పర్తి మండల తహసిల్దార్ ఆఫీస్ నుంచి సీతంపేట క్రాస్ వరకు నిత్యం రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రదేశాలను సంబంధిత అధికారులు మంగళవారం పరిశీలించారు. ప్రమాదాల నివారణకు వెంటనే స్పందించి రోడ్డు ప్రమాదాల నుంచి కాపాడేందుకు తక్షణమే 2 కోట్ల నిధులు కేటాయించగా నేడు ప్రత్యక్షంగా సంబంధిత అధికారులతో హసన్ పర్తి డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కలిసి ప్రమాదం జరిపి స్థలాలను పరిశీలించారు. పెద్ద చెరువు కట్ట సమీపంతో పాటు సీతంపేట క్రాస్ రోడ్ ప్రాంతాలలో నిత్యం తరచూ రోడ్డు ప్రమాదంలో జరుగుతూ చాలావరకు మరణిస్తున్నారనీ ఈ రోడ్డు మార్గంలో సెంట్రల్ లైటింగ్, డివైడర్లు లేకపోవడంతో నిత్యం రోడ్డు ప్రమాదాలు సంభవించే అనేకమంది మరణించడం జరుగుతుందని వారు అధికారులకు సూచించారు. ఇట్టి ప్రమాదాలను ఎలాగైనా నివారించాలని స్థానిక ఎమ్మెల్యే కె. ఆర్ నాగరాజు తక్షణమే 2 కోట్ల రూపాయల తో పనులు చేపట్టాలని అధికారులకు సూచించడం. జరిగిందని కార్యకర్తలు తెలిపారు. అందులో భాగంగా మంగళవారం సంబంధిత అధికారులు ప్రమాదాలు చెరుకు స్థలాలను పరిశీలించి ఒక అంచనాకు రావడం జరిగినదని వారు తెలిపారు.గత పాలకులు 10సం. లుగా ఎన్నో ప్రమాదాలు జరిగిన పట్టించుకున్న పాపాన పోలేదు కాని ఇప్పుడు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రజల ప్రాణాలను దృష్టిలో పెట్టుకొని దూర దృష్టితో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో నిధులు తెస్తే, బిజెపి, బీఆర్ఎస్ నాయకులు అసత్య ప్రచారాలతో జబ్బలు తడుముకోవడం సిగ్గుచేటని వారు హేళన చేశారు. నాలుగున్నర ఏళ్ళు కళ్ళు మూసుకున్న కార్పొరేటర్ పదవి కాలం దగ్గర పడటంతో ప్రజల దృష్టిని మళ్లించడానికి అనవసరపు పనులు చేపడుతూ ఉనికిని చాటుకునే ప్రయత్నం చేయడం ప్రజలు గమనిస్తున్నారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు కనపర్తి కిరణ్ మాజీ దేవస్థానం చైర్మన్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు. జన్ను రవీందర్. మాజీ జడ్పిటిసి లు వింజమూరి వెంకటేశ్వర్లు, పోతరాజు ప్రభాకర్. మాజీ వరంగల్ గ్రీన్ మార్కెట్ డైరెక్టర్ వీసం సురేందర్ రెడ్డి,కోడల మురళి. పెద్దమ్మ నరసింహ రాములు యూత్ అధ్యక్షులు ఇందిరమ్మ కమిటీ సభ్యులు తాళ్ల మధు. బోయిని శశికాంత్. సోషల్ మీడియా కోఆర్డినేటర్ ,ఎర్రగట్టుగుట్ట ధర్మకర్త బిగుళ్ల సురేష్. కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



# ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే.

*శాయంపేట, ఏప్రిల్ 29, (ప్రభాతవార్త)*

శాయంపేట మండలం తహరాపూర్ గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ప్రారంభించారు.ఈ మేరకు ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులు మద్దతు ధర పొందాలంటే ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలకే వరి ధాన్యాన్ని తీసుకురావాలన్నారు. దళారులను నమ్మి మోసపోకుండా జాగ్రత్తపడాలని అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రంకు తీసుకువచ్చే రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా నిర్వాహకులు తగిన ఏర్పాట్లు చేయాలని పేర్కొన్నారు. అధికారుల పర్యవేక్షణలో కొనుగోలు కేంద్రాలు నడవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్థానిక తహసిల్దార్ కల్వల సత్యనారాయణ,ఎంపీడీవో ఫణి చంద్ర, ఏపీఎం శ్రీధర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దూదిపాల బుచ్చిరెడ్డి, చిందం రవి, నిమ్మల రమేష్, పోలేపల్లి శ్రీనివాసరెడ్డి, జిన్న రాజేందర్, రేణుకుంట్ల సదయ్య, కుక్కల తిరుపతి,బడుగు అశోక్, ఎల్ సమ్మయ్య, చందనాల సునీల్ మండల మాజీ ప్రజా ప్రతినిధులు ఐకెపి సెంటర్ నిర్వాహకులు పాల్గొన్నారు.



# మృతుల కుటుంబాలను పరామర్శించిన ఝాన్సీ రాజేందర్ రెడ్డి

*రాయపర్తి ప్రభాతవార్త మార్చి 29*

నేడు రాయపర్తి మండలం,సూర్య తండా గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు దేశ్యా నాయక్ గారు నిన్న సాయంత్రం ఆనారోగ్యంతో మరణించగా, ఈరోజు వారి పార్థీవ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి,ప్రగాఢ సానుభూతి తెలియజేసిన. గౌరవ పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ శ్రీమతి ఝాన్సీ రాజేందర్ రెడ్డి గారు, అనంతరం పాన్య నాయక్ తండా గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కోక్య నాయక్ గారు,ఆనారోగ్యంతో మరణించగా,ఈరోజు వారి పార్థీవ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి,కుటుంబ సభ్యులను పరామర్శించిన. గౌరవ పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ శ్రీమతి ఝాన్సీ రాజేందర్ రెడ్డి గారు ఝాన్సీ రెడ్డి గారి వెంట ఈ కార్యక్రమంలో బ్లాక్ అద్యక్షులు హమ్య నాయక్,మండల పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి మరియు,మండల ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.




# మే 1న ఉమ్మడి జిల్లా బాల్ బ్యాడ్మింటన్ పోటీలు

*ప్రభాత వార్తా సుబేదారి:*

కార్మికుల దినోత్సవాన్ని పురస్కరించుకొని మే ఒకటో తేది (గురువారం)న సాయంత్రం మూడు గంటల నుండి హనుమకొండ జేఎన్ఎస్ గ్రౌండ్స్ లోని బాల్ బ్యాడ్మింటన్ క్రీడా మైదానంలో ఉమ్మడి జిల్లా బాల్ బ్యాడ్మింటన్ పోటీలు నిర్వహిస్తున్నామని హనుమకొండ బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ అధ్యక్షుడు మల్లారెడ్డి, ప్రధాన కార్యదర్శి రడం శ్రీనివాస్ తెలిపారు. హనుమకొండ బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వన్డే టోర్నమెంట్ ని ఉమ్మడి వరంగల్ జిల్లా బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ సమక్షంలో ఈ టోర్నమెంటును నిర్వహించడం జరుగుతుందని వారు చెప్పారు. ఉమ్మడి వరంగల్ జిల్లా బాల్ బ్యాట్మెంటన్ ఆధ్వర్యంలో ఆసక్తి కలిగిన క్రీడాకారులు బుధవారం రోజు సాయంత్రం నాలుగు గంటల లోపు సమాచారాన్ని అందించి పేరు నమోదు చేసుకోవాలని కోరారు. ఈ టోర్నమెంట్ లో పాల్గొని క్రీడా నైపుణ్యాన్ని ప్రదర్శించి జయప్రదం చేయవలసిందిగా సీనియర్ క్రీడాకారులకు క్రీడాభిమానులకు క్రీడాకారులకు విజ్ఞప్తి చేశారు వివరాలకు సంప్రదించవలసిన నెంబరు: 7675051084,9000257005

# నేడు హనుమకొండ డిపోలో డయల్ యువర్ డిఎం ప్రోగ్రాం

*ఏప్రిల్ 29, ప్రభాతవార్త హన్మకొండ టౌన్ :*



నేడు ది 30 04 2025 బుధవారం మధ్యాహ్నం 11 గంటల నుండి 12:00 వరకు డయల్ యువర్ డిఎం ప్రోగ్రాం నిర్వహిస్తున్నట్లు డిపో మేనేజర్ భూక్య ధరమ్ సింగ్ ఒక ప్రకటనలో తెలియజేశారు. హనుమకొండ డిపో పరిధిలోని మండలాలైన జమ్మికుంట, వేలేరు, అయినవోలు , పర్వతగిరి, సంగ్నె, ఖిలా వరంగల్, హనుమకొండ, హసన్ పర్తి కమలాపూర్ మరియు వరంగల్ హనుమకొండ కాజీపేట పరిధిలోని గ్రామాల ప్రజలు డిపో అభివృద్ధి, మరియు బస్సు సర్వీసులపై 8977781103 నెంబర్ కి కాల్ చేసి తమ తమ సూచనలను, సలహాలను తెలియజేసి డిపో అభివృద్ధికి తోడ్పడవలసిందిగా డిపో మేనేజర్ ధరమ్ సింగ్ ఒక ప్రకటనలో తెలియజేశారు.

# వార్తకు స్పందన

## పోస్టులను భర్తీ చేయుటకు శ్రీకారం

*ఏప్రిల్ 29, ప్రభాతవార్త హనుమకొండ టౌన్ :*

ఇటీవల " ఆర్టీసీలో ప్రమోషన్లు లేక మోషన్ " అని "వార్తా" దిన పత్రికలో వచ్చిన వార్తకు స్పందించిన ఆర్టీసీ అధికారులు 33 టిఐ త్రీ పోస్టులను, మరియు 88 ఏ డి సి పోస్టులను భర్తీ చేయుటకు శ్రీకారం చుట్టింది. కండక్టర్లు, డ్రైవర్లు, మెకానిక్ ల నుండి ఏడీసీ పోస్టులకు, ఏడిసి పోస్టుల నుండి టిఐ 3 పోస్టులకు ప్రమోషన్స్ కోసం సర్క్యులర్ విడుదల చేయడంతో వరంగల్ రీజియన్ లోని 9 డిపోల కండక్టర్లు, డ్రైవర్లు మెకానిక్ లు మరియు ఎడిసిలు వార్త పత్రిక ప్రతినిధికి మరియు ఆర్టీసీ రీజినల్ మేనేజర్ డి. విజయభాను కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



# మంత్రి సీతక్కని విమర్శిస్తే సహించేది లేదు

**హామీలు నెరవేరుస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**

**మంత్రి సీతక్క చేస్తున్న అభివృద్ధి కనిపించడం లేదా**

**ములుగు నియోజకవర్గ ఆడబిడ్డ దనసరి సీతక్క**

**ములుగు, ఏప్రిల్ 29, ప్రభాతవార్త :** మంత్రి సీతక్కని విమర్శిస్తే సహించేది లేదని కాంగ్రెస్ పార్టీ ములుగు మండల మహిళా అధ్యక్షురాలు గుంటోజు పావని అన్నారు. ములుగు జిల్లా కేంద్రంలోని ములుగు పట్టణ నాయకురాలు కొయ్యడ లక్ష్మీ ఆధ్వర్యంలో మండల మహిళా కాంగ్రెస్ ముఖ్య నాయకుల సమావేశం ఏర్పాటు చేయగా అట్టి సమావేశానికి ముఖ్య అతిథిగా ములుగు మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు గుంటోజు పావని విచ్చేసి బి.ఆర్.ఎస్. పార్టీ ములుగు నియోజకవర్గ ఇంచార్జి బడే నాగజ్యోతి అధికారం కోల్పోయేసరికి మతి భ్రమించి, సీతక్క పై అసత్య ప్రచారాలు, విమర్శలు చేస్తున్నదని, సీతక్కని విమర్శించే స్థాయి కానీ, అర్హత కానీ నాగజ్యోతి గారికి లేవని, ఇంకోసారి సీతక్కని విమర్శిస్తే సహించేది లేదని హెచ్చరించారు. ఈ సందర్భముగా పావని మాట్లాడుతూ సీతక్కని సీతమ్మ అని సంబోధించడం సరి కాదని, సీతక్క కూడా తనలాంటి గిరిజన మహిళే అని కూడా తెలుసుకోలేని స్థితిలో బి.ఆర్.ఎస్.పార్టీ ములుగు నియోజకవర్గ ఇంచార్జి బడే నాగజ్యోతి ఉన్నారని అన్నారు. గత పదేండ్ల అధికారంలో ములుగు నియోజకవర్గాన్ని ఏనాడు పట్టించుకొని బి.ఆర్.ఎస్. పార్టీ నేడు కాంగ్రెస్ పార్టీ గురించి సీతక్క గురించి మాట్లాడడం హాస్యాస్పదంగా ఉందని అన్నారు. గత పదేండ్ల కాలంలో నాగజ్యోతి కూడా జిల్లా జెడ్పీ వైస్ చైర్మన్ మరియు చైర్మన్ పదవిలో ఉన్నారని, నాగజ్యోతి పదవిలో



ఉన్నప్పుడే కరోనా లాంటి వైరస్ వచ్చి ప్రజలు కష్టాలు పడుతుంటే ఏనాడు ప్రజల కష్టాలను పట్టించుకోని జ్యోతి ఇవ్వాళ సీతక్క గురించి మాట్లాడడం విడ్డూరంగా ఉంది అని అన్నారు. నాగజ్యోతికి సీతక్క అధికారంలోకి వచ్చాక ములుగు నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి పనులు మీ కండ్లకు కనపడడం లేదా అని ఎద్దేవ చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే మహిళలకు ఉచిత బస్ ప్రయాణ సౌకర్యం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, దారిద్ర్యరేఖకు దిగువన ఉన్నవారికి సన్న బియ్యం పంపిణీ, ప్రతి నియోజకవర్గానికి మొదటి విడతగా 3500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు, మహిళా సంఘాలకు స్వయం శక్తి పథకాలు, వడ్డీ లేని రుణాలు, ఇందిరా శక్తి క్యాంటీన్లు, టీ స్టాళ్ల ఇలా వినూత్న పథకాలతో మహిళా అభివృద్ధి కోసం పనిచేస్తున్న కాంగ్రెస్ పార్టీని విమర్శించడం సిగ్గుచేటని అన్నారు. సీతక్క కరోనా సమయంలో పెద్ద, పెద్ద కారులు లేకున్న, అధికారం లేకున్న ప్రజల కోసం నిత్యం అందు బాటులో ఉండి ప్రజా సేవ చేశారు, అదే మీరు అధికారంలో ఉండి అందులో జిల్లా జెడ్పీ వైస్ చైర్మన్ పదవిలో ఉండి ప్రజల మధ్యన ఎందుకు కనపడలేదు అని ప్రశ్నించారు. సీతక్క గారు ప్రజల మనిషి అని, పదవి ఉన్న లేకున్న సీతక్క ప్రజల కోసం పని చేస్తుంది అని అన్నారు. ఇప్పటికే అయిన సీతక్క గారిని విమర్శించడం మానుకొని ప్రజా సమస్యలపై దృష్టి సారించాలని కోరారు. సీతక్క గారిని విమర్శిస్తే పెద్ద నాయకులు కారు ప్రజా సమస్యల్లో పాల్గొని పోరాటం చేస్తే మంచి నాయకులు అవుతారని గుర్తుంచుకో అని హితవు పలికారు. ఇకనైన సీతక్క గారిని విమర్శించడం మానుకో అని, ఇంకోసారి సీతక్క గారిని విమర్శిస్తే సహించేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ములుగు మండల మహిళా కాంగ్రెస్ నాయకులు అల్లూరి సంధ్య, పిట్టల రాధిక, పోలోజు గౌతమి, గుంటోజు మాధవి, జక్కుల కవిత, గుగ్గిల జయ, బుగ్గ స్వరూప, కొయ్యడ సాంబలక్ష్మీ, బలుగూరి విజయ, కొయ్యడ సుమలత, తెంపల్లి రాధ, గడ్డం ఈశ్వరమ్మ, కాకి సౌందర్య, జక్కుల సరళ, జక్కుల పావని, మేర లక్ష్మీ, ఇమ్మడి సుమలత తదితర నాయకులు పాల్గొన్నారు.

## భూభారతి చట్టంతో భూ సమస్యల పరిష్కారం

**సీఎం రేవంత్ రెడ్డి చారిత్రాత్మక నిర్ణయం**

**రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం**

**ములుగు పిఎసిఎస్ చైర్మన్ బొక్క సత్తిరెడ్డి**

**ములుగు, ఏప్రిల్ 29, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూభారతి చట్టంతో పేదల భూ సమస్యలు పరిష్కరించబడి న్యాయం చేయబడుతుందని కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా నాయకులు, పిఎసిఎస్ చైర్మన్ బొక్క సత్తిరెడ్డి అన్నారు. ములుగు జిల్లా కేంద్రంలో ఆయన ప్రభాతవార్తతో మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ధరణితో ప్రజలు ఎన్నో సమస్యలు ఎదుర్కొన్నారని ఆయన తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా పేద ప్రజలు ఎదుర్కొన్న భూమి సమస్యలను పరిష్కరించేందుకు గాను రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ధనసరి అనసూయ (సీతక్క) లతోపాటు



రాష్ట్రంలోని మంత్రులు సీనియర్ నాయకులు సమీక్షించి పేద ప్రజల సమస్యలను పరిష్కరించే దిశగా భూభారతి చట్టాన్ని ప్రవేశపెట్టారని ఆయన అన్నారు. భూభారతి ఆర్ వో ఆర్ చట్టం రూపొందించేందుకు రాష్ట్ర ముఖ్య మంత్రి నిర్ణయం తీసుకున్నారని, ములుగు జిల్లాలో వెంకటాపూర్ మండలాన్ని పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేయడం, రైతు అవగాహన సదస్సులను ఏర్పాటు చేసి రైతులకు అవగాహన కల్పించారని అన్నారు. రైతు అవగాహన సదస్సులో రైతుల నుండి అనూహ్య స్పందన వచ్చిందని అన్నారు. భూభారతి చట్టంతో రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు ఎంతో సంతోషంగా ఉన్నారని, ఇన్ని రోజులు పెండింగ్లో ఉన్న తమ భూ సమస్యలు పరిష్కారం అవుతాయని రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారని బుక్క సత్తిరెడ్డి పేర్కొన్నారు.

## గిరిజనేతరుల అక్రమ పట్టాలు రద్దు చేయాలి

**ఆదివాసీ సంక్షేమ పరిషత్ ములుగు జిల్లా అధ్యక్షులు తాటి నాగరాజు**

**ములుగు జిల్లా క్రైమ్(వెంకటాపురం),ప్రభాత వార్త:** వెంకటాపురం మండలంలో 1/70 చట్ట విరుద్ధంగా చేసిన గిరిజనేతరుల అక్రమ పట్టాలు రద్దు చేయాలని ఏఎస్పీ ములుగు జిల్లా అధ్యక్షులు తాటి నాగరాజు డిమాండ్ చేసారు.వెంకటాపురం (నూగూరు) మండల తహసీల్దార్ లక్ష్మి రాజయ్య కు ములుగు జిల్లా ఆదివాసీ సంక్షేమపరిషత్ జిల్లా అధ్యక్షులు తాటి నాగరాజు ఆధ్వర్యంలో వినతి పత్రం అంద చేసారు.ఈ సందర్భంగా తాటి నాగరాజు మాట్లాడారు.ఏజెన్సీ ప్రాంతంలో 1/70 చట్టానికి విరుద్ధంగా గిరిజనేతరులకు ఇందిరమ్మ ఇల్లు ఇవ్వకుండా నిలుపు ద ల చేయాలన్నారు.భూ భారతి కూడా ఏజెన్సీ ప్రాంతంలో గిరిజనేతరులకు భూమిపై హక్కు పట్టాలు కల్పించకుండా ఆదివాసులకు మాత్రమే సాగులో ఉన్న భూములకు పట్టాలు ఇవ్వాలని మెమో రం డం ఇవ్వటం జరిగిందని తెలిపారు. సంఘం పేరుతో గిరిజనేతరులకు కొంత మంది కోవర్టు లుగా పనిచేస్తున్నారన్నారు. వారందరి అసలు రూపం ప్రజల ముందు ఉంచే రోజులు దగ్గరలో



ఉన్నాయని ప్రకటనలో తెలిపారు. గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన ధరణి అనేది 1/70 చట్టానికి విరుద్ధంగా చట్టాన్ని ఉల్లంఘించి గిరిజనేతరులకు ఏజెన్సీ ప్రాంతంలో ప్రభుత్వ భూములకు పట్టాలు ఇచ్చారన్నారు.ఆ అక్రమ పట్టాలు రద్దు చేయాలన్నారు. ఆదివాసులకు మాత్రమే భూ భారతిని అమలు చేసి సాగులో ఉన్న ఆదివాసుల అందరికీ పట్టాలి ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శులు బొగ్గుల సమ్మయ్య ,శ్యామల వెంకటేశ్వర్లు,ఉయిక గోపి ,శ్యామల వంశీ ,కనితి శేషు పాల్గొన్నారు.

## రామాయణం కళాకారులకు సన్మానం

***ములుగు, ఏప్రిల్ 29, ప్రభాతవార్త :***

ములుగు జిల్లా కన్నాయిగూడెం మండలంలోని బుట్టాయిగూడెం గ్రామంలో సోమవారం రాత్రి రామాయణం ప్రదర్శన చేస్తున్న కళాకారులను దుర్గం మల్లయ్య వెల్ఫేర్ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షులు దుర్గం సూరయ్య ఆధ్వర్యంలో శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో రామాయణం కళాకారులతో పాటు గ్రామస్తులు తదితరులున్నారు.

# ములుగు వార్త

## దేశానికి మంచి పేరు తీసుకురావాలి

**అథ్లెట్ కు రూ.12,000 ఆర్థిక సహాయం**

**దేశ ఖ్యాతిని చాటేది క్రీడాకారులే**

**బీఆర్ఎస్ ములుగు నియోజకవర్గ ఇన్చార్జ్ శ్రీమతి బడే నాగ జ్యోతి.**

**ములుగు, ఏప్రిల్ 29, ప్రభాతవార్త :**



35 సార్లు రాష్ట్రస్థాయి అథ్లెట్ పోటీలలో ప్రథమ స్థానం పొంది జాతీయస్థాయిలో జరిగే అథ్లెట్ పోటీలలో పాల్గొని రాష్ట్రానికి పేరు తెచ్చిన తాడ్వాయి మండలం కాల్వపల్లి గ్రామానికి చెందిన క్రీడాకారుడు కుర్సం రవి ని ములుగు నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ శ్రీమతి బడే నాగజ్యోతి ఆమె క్యాంపు కార్యాలయంలో అభినందించారు. ఈ సందర్భంగా ఆమె ఆయనకు శాలువా కప్పి 12 వేల రూపాయల ఆర్థిక బహుమానాన్ని అందించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ రానున్న రోజులలో జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరిచి భారతదేశానికి మంచి పేరు ప్రఖ్యాతులు సంపాదించే విధంగా క్రీడను పెంపొందించుకోవాలని ఆమె ఆకాంక్షి ంచారు. క్రీడల ఉత్తమ ప్రతిభ కనబరచడం కోసం ఏ అవసరం ఉన్న తన దృష్టి తీసుకురావాలని ఆమె సూచించారు.

## ఉద్యమకారుల వివరాలు టి యు ఎఫ్ కు సమర్పించాలి

**తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జిల్లా ప్రధాన కార్యదర్శి చంటి భద్రయ్య**

**ప్రభాతవార్త, ఏప్రిల్ 29, ప్రభాతవార్త :** తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం సభ్యులకు, నాయకులకు తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మన జిల్లాలో,మరియు మన మండలాలలో ఉద్యమ సమయంలో ఉద్యమంలో పనిచేసిన వారు ఎంతమంది ఉన్న వారికి సంబంధించిన ఆధారాలను కేసులు అయినట్లు అయితే ఎఫ్ ఐ ఆర్ కాపీలు, కేసులు కానివాళ్ళు అయితే మీటింగుల్లో పాలుగొన్న , ధర్నా లో పాల్గొన్న ఆధారాలు, పేపర్ కటింగులు , పోటోలు ఇతరాత్రా ఆధారాలు ఏవీ ఉన్న కూడా తమ తమ బయో డేటా పామ్ తో జతపర్చి తమ మండలానికి చెందిన గిగినీ అధ్యక్షుడిని సంప్రదించి బయో డేటాను అందించగలరని మనవి.ప్రతి ఒక్క ఉద్యమకారుడు తప్పనిసరిగా 200 రూపాయలు సభ్యత్వ రుసుము చెల్లించి నమోదు చేసుకోగలరు.వీలైనంత త్వరగా సమాచారం అందిస్తే రాష్ట్ర కమిటీ పంపించడం జరుగుతుంది. మన జిల్లాలో ఉన్న ఉద్యమకారుల లెక్క కూడా తేలిపోతుంది.కావున ఉద్యమ కారులు అందరు తప్పనిసరిగా బయో డేటాను అందించగలరు.

## బయక్కపేట, నీలాలతోగుల్లో తాగూ నీటిసౌకర్యం,,,!!

**గ్రామపంచాయతీ అద్వర్యంలో వాటర్ క్యాన్ల పంపిణీ,**

**ప్రజలదాహం తీర్చడంలో పంచాయతీ అదికారులు,**

**సిబ్బ ది సేవలు**

**తాడ్వాయి ప్రభాతవార్త ఏప్రిల్ 29**



ప్రస్తుత వేసవికాలంలో ఎండలు మండి పోతున్నాయి. ఈక్రమంలో ప్రజలు దాహంతో ఇబ్బంది పడకుండా అదికారులు చర్యలు తీసుకుంటు తాగునీటిని అందిస్తున్నారు. మండలంలోని బయక్కపేట, నీలాలతోగులో తాగునీటికి అలమటించకుండా పటిష్టమైన చర్యలు చేపట్టారు ఎంపిడి ఓ ఆదేశాలతో మండల అధికారి ఎంపి ఓ ఆగ్రామాలను సందర్శించారు. గ్రామపంచాయితీ ట్రాక్టర్ ద్వార వాటర్ క్యాన్లను పంపినిచేయించారు. గ్రామపంచాయితీ అధికారులు, సిబ్బంది వాటర్ క్యాన్లను పంపిణీ చేయడంతో గ్రామంలో నీటి ఎద్దడి నివారించ గలిగారు. ఈవేసవిలో తాగునీటిని అందించడం ఎంతో బాగుందని గ్రామస్తులు అధికారుల సేవలను కొనియాడారు. మండల కేంద్రానికి మారుమూలన గల ఈప్రాంతాల అవసరాలను తెలుసుకుని వాటర్ క్యాన్లను పంపిణీతో తాగునీటి ఎద్దడిని నివారించడం ఎంతోమేలు చేశారని అంటున్నారు. మీరుణం తీర్చుకోనిదని అంటున్నారు.

# గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీకే సాధ్యం



మంగపేట ఏప్రిల్ 29, ప్రభాతవార్త.

మంగపేట మండలం లోని బుచ్చంపేట గ్రామంలో ఎస్సీ సబ్ ప్లాన్ నిధుల ద్వారా తెలంగాణ రాష్ట్ర పంచాయతీ గ్రామీణ అభివృద్ధి. శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క చొరవతో బుచ్చంపేట గ్రామానికి ములుగు జిల్లాలోనే అత్యధికముగా 50 లక్షల రూపాయల సిసి రోడ్లు ,డ్రైనేజీల నిర్మాణమునకు నిధులు .మంజూరు చేయడం జరిగినదని. విషయంలో సీతక్క ఆదేశాను సారంగా జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ , మైల జయరాం రెడ్డిల చూచన ప్రకారముగా గ్రామంలో ఈరోజు రోడ్లు, డ్రైనేజ్ లకు శంకుస్థాపన కార్యక్రమం జరిగినది. గ్రామానికి పెద్ద మొత్తంలో నిధులు కేటాయించి నందుకు గాను గ్రామ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సీతక్క చిత్ర పటానికి పాలాభిషేకం చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో హ్యూమెన్ రైట్ చైర్మన్ బండ జగన్ మోహన్ రెడ్డి. జిల్లా అధికార ప్రతినిధి అయ్యోరి యానయ్య. గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు. కాటూరు నాగయ్య. మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ చెట్టు పెల్లి వెంకటేశ్వర్లు. బుచ్చంపేట మాజీ సర్పంచ్ పగిడిపల్లి వెంకటేశ్వర్లు. కాంగ్రెస్ మండల కార్యదర్శి ఎంపెల్లి సమ్మయ్య. బుచ్చంపేట మాజీ ఉపసర్పంచ్ పల్లె శోభన్ బాబు. జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి తూడి భగవాన్ రెడ్డి. మైనారిటీ మండల నాయకులు. ఇదైతుల్లా. జిల్లా యువజన కాంగ్రెస్ నాయకులు ఎడ్ల నరేష్. అంబేద్కర్ సంఘం మండల కార్యదర్శి బాసరి కానీ హరికృష్ణ. ఎన్. ఎస్. యు. మండల అధ్యక్షులు. బోడ జయరాజు. యూత్ నాయకులు బాసరికాని నాగార్జున్. మండల కాంగ్రెస్ నాయకులు ఎం పెల్లివీరస్వామి. సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మహిపా లాలయ్య. యూత్ నాయకులు కిరణ్. బుచ్చంపేట గ్రామ సీనియర్ నాయకులు పగిడిపల్లి రవి. బల్లెం మాణిక్యం. ఎంపెల్లి మాణిక్యం . బొడ్డు అంబేద్కర్. శ్రీనివాస్. మామిడి ఎల్లమ్మ. తదితరులు పాల్గొన్నారు.

## అడవుల అభివృద్దినే లక్షంగా పనులు

**పర్యాటకులకు ఆహ్లాదం కలిగే విదంగా తాడ్వాయి అడవులు, మహర్దశ కలుగ నున్న వన కుటీరాలు , ఎరగడి మంటలను నివారించిన వైల్డులేఫ్ , ఎఫ్ డి ఓ పరశీలనలొ సాగు తున్న పనులు.**



**తాడ్వాయి ప్రభాతవార్త (ఏప్రీల్ 29)**అడవుల అభివృద్దికి లక్షంగా అడవుల్లో పనులుచేస్తున్నారు.ఈ అభయారణ్యం మానవాళిమనుడకు దోహద పడనున్నాయి. తాడ్వాయి అడవుల్లో చేపట్టె ప్రతిపని మానవులకు, జంతువు లకు అభినావ సంభందం ముడిపడి ఉంటుందనే విధంగా ఉన్నాయి. అడవుల్లో చేపట్టేపనులు అందరి బాగుకోసమే అన్నట్టుగా ఉన్నాయి. ఈపనులను చూస్తె ఎంతబాగున్నాయే అనేవిధంగా చెక్ డ్యామ్ లు,కాజువేలు నిర్మాణం అడవిలో పడినవర్షం నీరంతానిలువ చేరి భూమిలోకి ఇంకుతుంది. అంతేకాకుండా అడవిలోని జంతువుల దాహం తీరుస్తాయి.. ఆహల్లాదం గొలిపే అడవుల్లో అందాలు, పశ్చికబయల్లు ,వన్యప్రాణుల సంచారం చూసే పర్యాటకులకు కనువిందుచేస్తాయి. ఈపనులన్నీ ఎఫ్ డి ఓ పర్యవేక్షనలో జరుగు తున్నాయి. తాడ్వాయి వైల్డులేఫ్ రెంజర్ ఆద్వర్యంలొ చేస్తున్నారు గతంలొ మునుపెన్నడు లేనివదంగా ఈపనులుచేస్తున్నారు. అది తాడ్వాయి అభయారణ్యంలొ చేయడం ఎంతొగొప్పవిషయంగా ఉందటున్నారు. తాడ్వాయి అడవులకు మరొకప్రత్యేకత కూడ ఉంది.పర్యాటకులు వస్తె జీవనదులుగా ప్రవహించే వాగులు,తోగులు, తాడ్వాయికి సమీపంలో కొండపర్తివద్ద ప్రవహిస్తున్నాయి. మొండ్యాలతోగు, నర్సాపురం సమీపంలో ప్రవహిస్తున్న గౌరారం తోగు ఉన్నాయి.ఆహల్లాదాన్ని ఇస్తాయి. ఎంతసేపు వాగులొ విహరం చేసినా తనివితీరదని పిస్తుంది . ఎరగడిమంటలను నివారించి న వైల్డులేఫ్ !!ఈసారి వేసవిలొ ఎరగడి మంటలు గతంలొ వలె విస్తరించలేదు వైల్డ్ లేఫ్ విభాగం అధికారులు ముందస్తుగ చర్యలుచేపట్టారు మేడారం ఏరియలొ ఒకటీమ్, కాటాపురం ఏరీయలో మరొకటేమ్, చౌలేడు, లింగాల ఏరిలొ, చింతలమోరీ ఏరీయలొ అడవుల్లో ఎల్లప్పుడు పర్యటిస్తు ఎరగడి మంటలను నివారించేది. మేడారం ఏరియలొ గత ఏడాది మాసిబ్బంది చాలాకష్టం గా మంటలను ఆర్పినారని ఎఫ్ డి ఓ అన్నారు. డి ఆర్ ఓ,,,,ఎఫ్ ఎస్ ఓ లింగయ్య ,, బేష్ క్యాంపు సిబ్బంది కృషి ఎంతొ ఉందని ఎఫ్ డి ఓ అభినందించారు ఈసారి అంతపెద్దగా మంటలు రాలేదు. కొద్దొ గొప్పొ వస్తె పెద్దగా కాకుండా వన్యప్రాణి విభాగం దృష్టిపెట్టి నివారించారు. అడపా, దడపా కురిసిన వర్షాలు కూడ మంటలు చల్లారినాయి. మంటలు వ్యాపించలేదు .దీంతొ అడవుల్లో ఈసారి మంటలు నివారించబడ్డాయి. అడవులకు నష్టంలేకుండా అయింది.వనకుటీరాల వెనుకవైపు నుంచి నిర్మిచే రోడ్డుద్వార పర్యాటకులు అడవంతా వాహనం ద్వార 16 కిలోమీటర్లు తిరగవచ్చును. పర్యాటకులు ఎంతో ఆనందం పొందవచ్చును.

## లోక కళ్యాణార్థం, గ్రామ రక్షణ కోసం చిరుతల రామాయణం

ఏటూరునాగారం రూరల్,ఏప్రిల్ 29, ప్రభాత వార్త :

కన్నాయిగూడెం మండలంలోని బుట్టాయిగూడెం గ్రామంలో లోక కళ్యాణార్థం కోసం, గ్రామ రక్షణ కోసం చిరుతల రామాయణం అనే మహా యజ్ఞాన్ని నిర్వహిస్తున్నారు. జానపద కళ లో భాగంగా పౌరాణిక నాటకంలో గ్రామంలోని యువకులు రామాయణం లోని వివిధ పాత్రలను వేషధారణ గావించి, రామాయణంలోని వివిధ ఘట్టాలను నాటకం రూపంలో ప్రజలకు వివరిస్తున్నారు. రామాయణంలో శ్రీరామ జననం అహల్య శాప విమోచన, శ్రీ సీతారాముల కళ్యాణం అరణ్యకాండ, జటాయువు వద శోకావళి సుగాంది ప్రవేశం, కిష్కింద కాండ వాలి వధ, లంకా దహనం, రావణ వధ అనే భాగాలను రామాయణంలో వివరించనున్నారు. ఈ యొక్క రామాయణ ఘట్టాన్ని కుమ్మరి రాజమల్లు, రావుల లక్షీ ్మనారాయణ దర్శకత్వంలో జరుగుతుంది......రామాయణ కళాకారులను సన్మానం చేసిన దుర్గం సూరయ్య వెల్ఫేర్ ట్రస్ట్.జానపద కళలు కనుమరుగవుతున్న నేపథ్యంలో చిరుతల రామాయణం పేరుతో జానపద కళాకారులను గుర్తించి మంగళవారం రాత్రి చిరుతల రామాయణం నిర్వహిస్తున్న కళాకారులను ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం లక్షీ ్మపూర్ గ్రామానికి చెందిన దుర్గం సూరయ్య వెల్ఫేర్ ట్రస్ట్ చైర్మన్ దుర్గం సూరయ్య కళాకారులను శాలువాతో సన్మానం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రామాయణం రూపంలో జానపద పౌరాణిక కలలను కాపాడుతున్నందున ధన్యవాదాలు తెలిపారు. జానపద పౌరాణిక కళలను బ్రతికించాలని ప్రజలు ఆదరించాలని హితవు పలికారు.ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా నేతకాని సంఘం నాయకుడు గోగు మల్లయ్య, సంఘం నాయకులు తదితరులు ఉన్నారు.





ఏటూరునాగారం
వార్త

## వైభవంగా బాబా ఆలయ సిల్వర్ జూబ్లీ వేడుకలు

**మూడు రోజులపాటు వార్షికోత్సవ వేడుకలు**

**బాబా సేవలో భక్త జనం**



**ప్రభాతవార్త ఏటూర్ నాగారం:** మండల కేంద్రంలోని శ్రీ షిరిడి సాయిబాబా ఆలయ మందిరంలో సిల్వర్ జూబ్లీ వేడుకలను మంగళ వారం ఆలయ కమిటీ అంగరంగ వైభవంగా నిర్వహించారు. సిల్వర్ జూబ్లీ సందర్భంగా మూడు రోజుల పాటు వార్షికోత్సవ వేడుకల్లో భాగంగా మొదటి రోజు గణపతి పూజ, గోపూజ నిర్వ హించిన అనంతరం సాయంత్రం పరమ శివునికి మరియు సాయి నాధునికి బిల్వ పత్రాలచే పుష్పాలచే మహిళలు సాయి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పుష్ప అభిషేకం నిర్వహించారు. రెండవ రోజు హోమాలు నిర్వహించారు. అనంతరం మూడో రోజు అయిన మంగళవారం ఉదయం ఆలయ అర్చకులు భాను ప్రకాష్ శర్మ ఆధ్వర్యంలోసాయిబాబాకు ప్రత్యేక పూజలు ,అర్చనలు ,అభిషేకాలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు .అనంతరం మహా అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని చేపట్టారు .ఈ సందర్భంగా బాబా ఆలయానికి భక్తజనం పోటెత్తారు .ఆలయ కమిటీ చైర్మన్ పెండ్యాల ప్రభాకర్ ఆధ్వర్యంలో ఆలయ కమిటీ బాబా ఆలయాన్ని విద్యుత్ కాంతులతో పచ్చని తోరణాలతో సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు .భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సకల ఏర్పాట్లు చేశారు .ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ పెండ్యాలప్రభాకర్ ,ప్రధాన కార్యదర్శి బచ్చు సతీష్ కుమార్ ,కోశాధికారి చిందుకూరి వెంకట్రావు ,ఆలయ కమిటీ సభ్యులు, సాయి భక్తులు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## సేవకు ఉత్తమ అవార్డు

**ఎస్.పి. శబరీష్ చేతుల మీదుగా ప్రశంస పత్రం, రివార్డ్ అందజేత.**

గోవిందరావుపేట ప్రభాతవార్త.




జిల్లాలో పసర ఎస్. ఐ.ఏ. కమలాకర్ సేవకు ఉత్తమ అవార్డు ఎంపిక కావడం జరిగింది.మంగళవారం జిల్లా ఎస్పీ.పి. శబరీష్ చేతుల మీదుగా ఎస్ ఐ కమలాకర్ నగదు రివార్డ్ ను అందుకున్నారు.ఈ సందర్భంగా ఎస్ ఐ కమలాకర్ మాట్లాడుతూ, నేర పరిశోధనలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన పోలీసులు జరిగిన నేరాలను, చాకచక్యంగా పరిష్కరించిన పోలీసులను గుర్తించి నగదు బహుమతి రివార్డులు అందజేయడం జరుగుతుంది అని అన్నారు.గంజాయి నియంత్రణ, దొంగతనాలు నియంత్రణ, రోడ్డు ప్రమాదాల నివారణ చర్యలు చేపట్టడం, పశువుల అక్రమ రవాణా అడ్డుకోవడం మరియు పిడిఎస్ రైస్ అక్రమంగా తరలించేవారిపై కేసులు నమోదు చేశామని అన్నారు. అదేవిధంగావిధి నిర్వహణలో సహకరించిన అధికారులకు, స్టేషన్ సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా రివార్డు అందుకున్నపసర ఎస్ఐకి డి.ఎస్.పి.ఎన్ .రవీందర్ పసర సిఐ గద్ద.రవీందర్, పోలీస్ స్టేషన్ సిబ్బందితో పాటు స్థానికులు అభినందనలు తెలిపారు.

## ప్రమాదాల నివారణకు రహదారులపై హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేయాలి

### రహదారి భద్రత నియమాలను ప్రతి ఒక్కరూ ఖచ్చితంగా పాటించాలి

### జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ:*



ప్రమాదాల నివారణకు రహదారులపై హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ పేర్కొన్నారు. మంగళవారం, జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మినీ సమావేశ మందిరంలో డీసీపీ రాజ మహేంద్ర నాయక్ తో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ రహదారి భద్రతపై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. జాతీయ, ఇతర ప్రధాన రహదారులు కలిసే ప్రాంతాల్లో స్పీడ్ బ్రేకర్ (వేగ నియంత్రికలు) లను ఏర్పాటు చేయాలన్నారు. ప్రమాదాలు జరిగేందుకు అవకాశం ఉన్న చోట్లలో ప్రమాద హెచ్చరిక సూచిక బోర్డులు, బ్లింకర్స్, తెల్ల రంబుల్ స్ట్రిప్స్ లను ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. రాఘవపూర్ శివారు నుంచి బస్టాండ్ వరకు, ఛాగల్ శివారు నుంచి బస్టాండ్ వరకు, ఘనపూర్ (స్టేషన్) నుంచి పల్లగుట్ట క్రాస్ రోడ్స్ వరకు, అలాగే జనగామ మున్సిపాలిటీ పరిధిలోని డివైడర్ ల వద్ద, కోమల్ల టోల్ గేట్ తర్వాత దాబాల వద్ద ప్రజలు ప్రమాదాలకు గురికాకుండా రెయిలింగ్, సీసీ కెమెరాలు, లైటింగ్ ను, బ్లింకర్ లను, హెచ్చరిక బోర్డులను, ప్రమాద సూచిక బోర్డులను ఏర్పాటు చేయాలని, జాతీయ రహదారుల్లో, శివారు ప్రాంతాల్లో గల దాబాల్లో ఆకస్మిక దాడులు నిర్వహించాలని ఎక్సైజ్, పోలీసు శాఖ అధికారులను ఆదేశించారు. అదే విధంగా ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా శిరస్త్రాణం (హెల్మెట్) ధరించాలని, మైనర్ లు ద్విచక్ర వాహనం నడిపితే వారి తల్లిదండ్రులపై కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. రహదారి భద్రతా ప్రమాణాలను ప్రతి ఒక్కరూ ఖచ్చితంగా పాటించాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. అనంతరం మాదకద్రవ్యాల నిర్మూలనపై సమీక్షి ంచారు. ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలోని మూడు నియోజకవర్గాల్లో గల బస్టాండ్ లు, రైల్వే స్టేషన్ పరిధిలో ఆకస్మిక తనిఖీలు చేపట్టాలని, మాదకద్రవ్యాల నిర్మూలన గురుంచి ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు. ఈ సమీక్ష సమావేశంలో జిల్లా రవాణా శాఖ అధికారి జీవీ. శ్రీనివాస్ గౌడ్, మునిసిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, ఇతర సంబంధిత జిల్లా అధికారులు, ఎక్సైజ్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎల్ ఎస్ యు సి పై అవగాహన

*జనగామ టౌన్, ఏప్రిల్ 29 ప్రభాతవార్త:*

జిల్లా న్యాయ సేవ అధికారి సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జ్ సి. విక్రమ్ జనగామ లోని బాలా సదన్ చిల్డ్రన్ హోమ్ ఫర్ గర్ల్స్ ను మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా జాతీయ లీగల్ సర్వీస్ అథారిటీ వారు రూపొందించిన చైల్డ్ ఫ్రెండ్లీ లీగల్ సర్వీసెస్ ఫర్ చిల్డ్రన్ స్కీం 2024 ఎల్ ఎస్ యు సి చట్టముపై పిల్లలకు అర్థమయ్యే రీతిలో అవగాహన కల్పించారు. పిల్లలకు ఎప్పుడు జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ స్నేహభావంతో ఉంటుందనీ, మీకు ఆనందం వచ్చిన, కష్టం వచ్చినా ,బాధలు వచ్చినా ఫ్రెండ్స్ కు ఎలా చెప్పుకుంటారో జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ కూడా ఒక ఫ్రెండ్ గా మీరు చెప్పుకోవచ్చు అని అన్నారు. . అలాగే పిల్లల వసతులు ఎలా ఉన్నాయి. భోజనము, టిఫిను మరియు స్నాక్స్ గురించి అడిగి తెలుసుకున్నారు. బాలికలు ఎల్లప్పుడూ కష్టపడి చదవాలి చదువుతోపాటు బాగా ఆటలు ఆడాలి ,ఆటల్లో రాణించినవారు చాలా గొప్ప వాళ్ళు అయ్యారు అని వివరించారు. ఈ కార్యక్రమానికి జిల్లా న్యాయ సేవధికారి సంస్థ సీనియర్ సివిల్ జడ్జ్ సీ .విక్రమ్ తో పాటు బాలా సదన్ హోమ్ ఫర్ చిల్డ్రన్ సిబ్బంది ఎం కృష్ణవేణి, బి ప్రవంతి తదితరులు పాల్గొన్నారు.



# పుష్కర పనుల్లో వేగ నియంత్రణ పాటించాలి

### -పుష్కరాల నిర్వహణ సమన్వయంతో కృషి చేయాలి..

### -జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

### -కాళేశ్వరంలో జరుగుతున్న అభివృద్ధి పనుల పరిశీలన

### -సమీక్ష సమావేశంలో అధికారులకు కలెక్టర్ దిశానిర్దేశం

*కాళేశ్వరం, ఏప్రిల్ 29, ప్రభాతవార్త*



సరస్వతి పుష్కరాలు ఘనంగా



నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో కృషి చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. మంగళవారం విఐపి ఘాట్, సరస్వతి మాతా విగ్రహం ఏర్పాటు, టెంట్ సిటి ఏర్పాటు, పార్కింగ్ ప్రదేశాలు, జాయ్ రైడ్, సత్రం, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్న ప్రదేశాలను పరిశీలించారు. అనంతరం ఈఓ కార్యాలయంలో పనులు పర్యవేక్షణ ప్రత్యేక అధికారులు, రెవెన్యూ, పోలీస్, దేవాదాయ, ఇరిగేషన్, విద్యుత్, ఆర్ డబ్ల్యుఎస్, పీఆర్, రవాణా, వైద్య తదితర శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విఐపి ఘాట్ వద్ద టెంట్ సిటీ, ఎగ్జిబిషన్, ఫుడ్ కోర్టు, స్టాల్స్, కిడ్స్ జోన్ తదితర ఏర్పాటు చేయుటకు మార్కింగ్ చేయాలని తహసీల్దార్‌ను ఆదేశించారు. విఐపి ఘాట్ వెళ్ళు రహదారి నిర్మాణానికి మార్కింగ్ చేయాలన్నారు. జాయ్ రైడ్ చేసేందుకు కౌంటర్ ఏర్పాటు చేయాలని తెలిపారు. సమయం లేదని పనుల్లో వేగం పెంచాలని సూచించారు. సరస్వతి పుష్కరాలకు భక్తులు పెద్ద ఎత్తున వచ్చే అవకాశం ఉన్నందున అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పుష్కరాలను అత్యంత ఘనంగా నిర్వహించేలా ప్రత్యేక ప్రణాళికలు రూపొందించామని తెలిపారు..పుష్కరాల సందర్భంగా వచ్చే భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు చేపట్టామని తెలిపారు. ప్రత్యేక ఘాట్లు, తాత్కాలిక వసతి కేంద్రాలు, ఆరోగ్య శిబిరాలు, తాగునీటి ఏర్పాట్లు, పరిశుభ్రత చర్యలు చేపట్టాలని సూచించారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ట్రాఫిక్ నియంత్రణ, భద్రతా ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని ఆదేశించారు. ఈ పుష్కరాలలో ప్రత్యేకంగా ప్రతి రోజు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహణకు స్టేజ్ ఏర్పాట్లు, విద్యుద్దీకరణ చేయాలని తెలిపారు. సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు ప్రవచన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. రెవెన్యూ, పోలీస్, దేవాదాయ శాఖల అధికారులు సంయుక్తంగా పార్కింగ్ ప్రదేశాలను గుర్తించి విద్యుద్దీకరణ చేయాలని సూచించారు. విధులు నిర్వహించే సిబ్బందికి నాణ్యమైన ఆహారం అందించాలని సూచించారు. పట్టణంలోని ప్రధాన కూడళ్ళు, పార్కింగ్, ఆర్టీసీ ప్రదేశాల్లో సురక్షి త మంచినీరు సరఫరా చేయాలని తెలిపారు. భక్తులు నదిలోకి వెళ్ళడానికి అనువుగా చలువ పందిళ్ళు ఏర్పాటు చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, స్థానిక సంస్థలు అదనపు కలెక్టర్ విజయలక్ష్మి ్, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, విద్యుత్ శాఖ ఎస్ ఈ మల్హూర్ నాయక్, దేవాదాయ శాఖ ఎస్‌ఈ కనక దుర్గా ప్రసాద్, డిపిఓ నారాయణ రావు, పరిశ్రమల శాఖ జిఎం సిద్దార్థ, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. మధు సూదన్, ఇరిగేషన్, పంచాయతి రాజ్, ఆర్‌డబ్ల్యూఎస్



ఈఈలు తిరుపతి రావు, వెంకటేశ్వర్లు, నళిని, ఆబ్కారీ ఈఎస్ శ్రీనివాస్, కాటారం డిఎస్పీ గడ్డం రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోళ్లను సజావుగా నిర్వహించాలి

### పీహెచ్‌సీ ఓపీ సేవలను మరింతగా పెంచాలి

### సఖి కేంద్రం ఫిర్యాదుల పట్ల వెంటనే స్పందించాలి

### జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ:*



ధాన్యం కొనుగోళ్లను సజావుగా నిర్వహించాలని, ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రంలో ఓపీ సేవలను మరింతగా పెంచాలని, సఖి కేంద్రం సహాయక నంబర్ కు వచ్చే ఫిర్యాదుల పట్ల తక్షణమే స్పందించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని వెంకిర్యాల, గానుగుపహాడ్ గ్రామాల పరిధిలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల (పీఏసీఎస్) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సందర్శించి, పర్యవేక్షి ంచారు. ఈ సందర్భంగా కేంద్రంలో రైతులు ఆరబోసిన ధాన్యం తేమ శాతాన్ని, ధాన్యం కొనుగోళ్ల రిజిస్టర్ లను తనిఖీ చేసి, ఓపీఎంఎస్ లో ఎప్పటికప్పుడు నమోదు చేస్తున్నారా? రైతులు కేంద్రంలో ఆరబోసిన ధాన్యం తేమ శాతాన్ని ప్రతిరోజూ పరిశీలిస్తున్నారా? సకాలంలో ధాన్యాన్ని మిల్లులకు తరలిస్తున్నారా? అలాగే కేంద్రంలో రైతులు ఆరబోసిన ధాన్యం కుప్పల గురించి పలు వివరాలను కేంద్ర నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. ధాన్యం కొనుగోళ్లలో రైతులను ఇబ్బంది పెడితే కఠిన చర్యలు తప్పవని కేంద్ర నిర్వాహకులను హెచ్చరించారు. తాలు లేకుండా సరిచూసుకోవాలని, తేదీ, రైతు పేరు, ఫోన్ నంబర్, ధాన్యం కొనుగోళ్ళ పూర్తి వివరాలతో రిజిస్టర్లలో సక్రమంగా నమోదు చేయాలని, తేమ శాతం వచ్చిన వెంటనే ధాన్యం కొనుగోలు పూర్తిచేసి, అదే రోజు సంబంధిత మిల్లులకు తరలించాలని, కేంద్రాల్లో ఎక్కువ రోజుల వరకు నిల్వ చేయకూడదని కేంద్ర నిర్వాహకులను ఆదేశించారు. అనంతరం గానుగుపహాడ్ గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించి, ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కేంద్రంలోని సిబ్బందికి సంబంధించిన హాజరు రిజిస్టర్ లను పరిశీలించి, తగు సూచనలు చేశారు. ప్రతి రోజూ విధులకు తప్పనిసరిగా హాజరు కావాలని సూచించారు. లేని పక్షంలో శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఆరోగ్య ఉప కేంద్రానికి వచ్చే రోగులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా ఎప్పటికప్పుడు సిబ్బంది అందుబాటులో ఉండాలన్నారు. ఉప కేంద్రంలో ఉన్న ఔషధాల గడువు తేదీని పరిశీలించి, సరిపడా మందుల నిల్వలు ఉండేలా చూసుకోవాలని సూచించారు. తదనంతరం జిల్లాలోని వడ్లకొండ రోడ్డు నందు గల సఖి కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించి, పరిశీలించారు. ఈ నేపథ్యంలో సంబంధిత రికార్డులను తనిఖీ చేసి, స్టాఫ్ రూం, కౌన్సెలింగ్ గదులను తనిఖీ చేశారు. అలాగే మహిళలకు అందిస్తోన్న సేవల గురించి ఆరా తీశారు. ఇప్పటివరకు వచ్చిన ఎన్ని ఫిర్యాదులకు పరిష్కారం చూపించారని? బాల్య వివాహాల నిర్మూలనకు తీసుకుంటున్న చర్యలపై వివరాలను అడిగి తెలుసుకున్నారు. గ్రామస్థాయిలో అవగాహన కార్యక్రమాలను విస్తృతంగా చేపట్టాలని సూచించారు. ఈ పరిశీలనలో కలెక్టర్ వెంట తహసీల్దార్ హుస్సేన్, డీటీ సీఎస్ శ్రీనివాస్, సఖి కేంద్రం నిర్వాహకురాలు రేణుక, ఇతర సంబంధిత అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఇక భూసమస్యలు జిల్లాలోనే పరిష్కారంభూసమస్యల పరిష్కారానికే భూభారతి చట్టం

### హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీభ్యూ భారతి చట్టం అవగాహన సదస్సులో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, పరకాల ఆర్డీవో నారాయణ, తహసీల్దార్ నాగరాజు

*నడికూడ, ఏప్రిల్ 29,ప్రభాతవార్త:*

భూ సమస్యల పరిష్కారానికి భూభారతి చట్టాన్ని రాష్ట్ర ప్రభుత్వం తీసుకు వచ్చిందని, ఈ చట్టం ద్వారా 90 శాతం భూ సమస్యలు జిల్లాలోనే పరిష్కారమవుతాయని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు.మంగళవారం హనుమకొండ జిల్లా నడికూడ మండలం నర్సక్కపల్లి లోని సాయిరాం గార్డెన్ లో రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా తీసుకువచ్చిన భూభారతి చట్టంపై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా భూ సమస్యల పరిష్కారమే లక్ష ్యంగా రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా అమల్లోకి తీసుకువచ్చిన భూభారతి చట్టంలోని మార్గదర్శకాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ప్రదర్శించగా అందులోని అంశాలను పరకాల ఆర్డీవో డాక్టర్ కె. నారాయణ రైతులకు, ప్రజలకు చదివి వినిపించారు. మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన రైతులు, ప్రజలు పలు భూ సమస్యలను కలెక్టర్, అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. భూభారతి చట్టం ద్వారా భూ సమస్యల పరిష్కారానికి ఉన్న అవకాశాలను ఈ సందర్భంగా రైతులకు ప్రజలకు ఆర్డీవో, తహసిల్దార్ వివరించారు. ఈ సందర్భంగా అవగాహన సదస్సులో పాల్గొన్న రైతులు, ప్రజలను ఉద్దేశించి జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ ప్రతి మండలంలో భూభారతి చట్టంపై అవగాహన సదస్సులను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భూభారతి చట్టంలోని మార్గదర్శకాలను ముద్రించిన కరపత్రాలను చదివి అవగాహన పెంపొందించుకోవాలన్నారు. కొద్ది రోజుల్లోనే ప్రతి రెవెన్యూ గ్రామంలో భూ సమస్యల పరిష్కారానికి రెవెన్యూ సదస్సులు నిర్వహించుకోనున్నట్లు తెలిపారు. రికార్డుల్లో చోటు చేసుకున్న తప్పులను సవరించుకునేందుకు భూభారతి చట్టం ద్వారా అవకాశం ఉందన్నారు. తప్పుగా ఏవైనా పాస్ బుక్కులు ఇచ్చినట్లయితే వాటిని క్యాన్సిల్ చేసే అవకాశం ఉందన్నారు. వచ్చే ఏప్రిల్ వరకు పహాణీల్లో తప్పులను సవరించుకునే అవకాశం ఉందన్నారు. భూభారతి చట్టంలో ముఖ్యమైన అంశం అప్పిలు వ్యవస్థ అని పేర్కొన్నారు. భూ సమస్యలు ఉన్నట్లయితే వాటిపై అప్పీలు చేసుకునే అవకాశం భూభారతి చట్టంలో ఉందన్నారు. 90 శాతం భూ సమస్యలు జిల్లాలోనే పరిష్కరించుకునే అవకాశం భూభారతి చట్టం కల్పించిందన్నారు. 15 రోజుల్లో భూభారతి చట్టం ఆన్లైన్ పోర్టల్ లో దరఖాస్తు చేసుకునే అవకాశాన్ని ప్రభుత్వం కల్పిస్తుందన్నారు. భూభారతి చట్టంపై నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో ప్రతిభ కనపరిచిన నడికూడ జెడ్పి ఉన్నత పాఠశాల విద్యార్థులు వైష్ణవి, హరీష్, ఊమిక కు కలెక్టర్ చేతుల మీదుగా బహుమతులను అందజేశారు. అదేవిధంగా భూభారతి సంబంధించిన పోస్టర్ను ఆవిష్కరి ంచారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులతో పాటు మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన రైతులు ప్రజలు పాల్గొన్నారు.






## నేడే ఎస్ ఎస్ సి ఫలితాలు విడుదల

### మధ్యాహ్నం ఒంటి గంటకు రిలీజ్ చేయనున్న సీఎం

*వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త*

పదో తరగతి పరీక్షల ఫలితాల నేడు విడుదల కానున్నాయి. ఫలితాలను సీఎం రేవంత్ రెడ్డి నేడు (బుధవారం) మధ్యాహ్నం ఒంటి గంటకు రవీంద్ర భారతిలో విడుదల చేయనున్నారు. ఈ విషయాన్ని రాష్ట్ర ప్రభుత్వ పరీక్షల విభాగం మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొంది. మార్చి 21 నుంచి ఏప్రిల్ 4వరకు రాష్ట్ర వ్యాప్తంగా పదో తరగతి పరీక్షలు జరగ్గా దాదాపు 5లక్షల మందికి పైగా విద్యార్థులు హాజరయ్యారు. జవాబు పత్రాల మూల్యాంకనం పూర్తి కావడం, మార్కుల మెమోలను ఎలా ఇవ్వాలన్న అంశంపై పూర్తిస్థాయిలో క్లారిటీ రావడంతో అధికారులు ఫలితాల విడుదలకు రంగం సిద్ధం చేశారు. విద్యార్థులు తమ ఫలితాలను https://bse.telangana.gov.లో పొందవచ్చు. పదో తరగతిలో ఈ సారి మార్కుల మెమోలపై సబ్జెక్టుల వారీగా మార్కులు, గ్రేడ్లు ఇవ్వనున్నారు.

## భూ భారతి చట్టంలో ప్రతి భూ సమస్యకు శాశ్వత పరిష్కారం

### రైతులకు భూ భారతి చట్టం శ్రీరామరక్ష రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

*వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త*

భూ భారతి చట్టంలో ప్రతి భూ సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని.. రైతులకు భూ భారతి చట్టం శ్రీరామరక్ష అని తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. భూ భారతి 2025 చట్టం పై నిర్వహిస్తున్న అవగాహన సదస్సుల్లో భాగంగా మంగళవారంవరంగల్ పట్టణంలోని నాని గార్డెన్స్ లో రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా అమల్లోకి తీసుకువచ్చిన భూభారత్ చట్టం అవగాహన సదస్సులో రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర అటవీ పర్యావరణ దేవాదాయ శాఖ మంత్రి శ్రీమతి కొండ సురేఖ, నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి, ఎమ్మెల్యే కె ఆర్ నాగరాజు, వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద , జిడబ్ల్యూ ఎంసీ కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాఖేడే లతో కలసి పాల్గొన్నారు.ఈ అవగాహన సదస్సులో ముందుగా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న భూభారతి చట్టంలోని అంశాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ప్రదర్శించగా అందులోని అంశాలను జిల్లా కలెక్టర్ సత్య శారద కూలంకషంగా వివరించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో నెలకొన్న భూ సమస్యల పరిష్కారానికి దేశంలోని 18 రాష్ట్రాలకు చెందిన రెవెన్యూ చట్టాలను క్షుణ్ణంగా పరిశీలించామని, దేశానికి రోల్ మోడల్ గా భూభారతి చట్టాన్ని రాష్ట్రంలో అమల్లోకి తీసుకు వచ్చామని అన్నారు. రైతుల వారసత్వంగా వచ్చే భూమిలో అనుభవించలేక అనేక సమస్యలు ఏర్పడ్డ ఈ ధరణి నుంచి చిన్న చిన్న సమస్యలు మార్చుకొనుటకు ప్రతిదీ కోర్టు ద్వారా పరిష్కరించుటకై నిరుపేద రైతులకు సాధ్యం కాలేదని, కానీ ప్రస్తుతం ఉన్న ప్రజా పాలన ప్రభుత్వ రైతు శ్రేయస్సు కోసం సమస్యలు పరిష్కరించుటకు రెండంచల వ్యవస్థను తీసుకువచ్చి రైతులకు అండగా నిలిచిందని అన్నారు. భూ భారతి చట్టం రైతుల పాలిట భద్రత నేస్తం అని అన్నారు. సభాముఖంగా రైతులైన కొంగరి భాస్కరరావు, విజయ్ కుమార్, గోపాల రాధాకృష్ణ ల యొక్క సమస్యలను నేరుగా అడిగి తెలుసుకుని పరిష్కరించుటకు మంత్రిగారు అధికారులను ఆదేశించారు. ఎన్నికలకు ముందు రాష్ట్రంలోని భూ సమస్యల పరిష్కారానికి హామీ ఇచ్చామని, రైతులు ఎదుర్కొంటున్న భూ సమస్యలను పరిష్కరించేందుకే భూ భారతి చట్టాన్ని తీసుకువచ్చినట్లు తెలిపారు. రాష్ట్రంలో భూ సమస్యల పరిష్కారానికి అద్భుతమైన చట్టాన్ని అందించాలని ఉద్దేశంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతులమీదుగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి రోజున భూభారతి చట్టాన్ని తీసుకువచ్చిందన్నారు. ఇందిరమ్మ ప్రభుత్వం పేదలకు ఉపయోడే విధంగా చట్టాలను అమల్లోకి తీసుకువస్తుందన్నారు. వివిధ రాష్ట్రాలకు చెందిన రెవెన్యూ చట్టాలను అందులోని అంశాలను పరిశీలించి, రాష్ట్రవ్యాప్తంగా మేధావులు, రైతులు సలహాలు సూచనలతో రూపొందించిన మార్గదర్శకాలతో భూభారతి చట్టాన్ని తీసుకువచ్చినట్లు పేర్కొన్నారు. దేశంలోనే భూ సమస్యల పరిష్కారం కోసం అద్భుతమైన భూభారతి చట్టాన్ని తీసుకువచ్చామన్నారు. ఈ చట్టంలో ఫలితాలను చూడాలని రాష్ట్రంలోని నాలుగు మండలాలను పైలెట్ ప్రాజెక్ట్ గా ఎంపిక చేసినట్లు తెలిపారు. భూభారతి చట్టం పై రాష్ట్రం లోని అన్నీ మండలాల్లో అవగాహన సదస్సులను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భూ సమస్యలు ఉన్న మీ ఇంటి వద్దకే రెవెన్యూ అధికారులను పంపించి సాధ్యాసాధ్యాలను పరిశీలించి వాటిని పరిష్కరిస్తారని అన్నారు. 2020లో వచ్చిన ధరణి చట్టానికి భూ సమస్యలను పరిష్కరించే ఎలాంటి రూల్స్ లేవన్నారు. ప్రతి భూ సమస్య పరిష్కారానికి భూభారతి చట్టంలో మార్గాలు ఉన్నాయన్నారు. సాదా బైనమా అంశాలను ధరణిలో పొందు పరచలేదన్నారు. ధరణి విషయమై భూ సమస్యల పరిష్కారం కోసం కోర్టుల వరకు వెళ్లినా పరిష్కారం కాలేదన్నారు. రాష్ట్రంలో అప్పుల భారం ఉన్నా కూడా పేదవాడి కలను సాకారం చేసేందుకు నాలుగు లక్షల ఇందిరమ్మ ఇండ్లను నిర్మించి ఇవ్వాలని ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందన్నారు. పేదవారికి చెందిన భూమిని పేదవారికే ఇచ్చేందుకు భూ భారతి చట్టం తోడ్పడుతుందన్నారు. ఏ ఒక్క నిరుపేద రైతన్న ఏ ఆఫీస్ చుట్టూ తిరిగినవసరం లేదని, మీ ముందుకే అధికారులు వస్తారని అన్నారు. రైతులకు ఒక్క పైసా కూడా ఖర్చు లేనివిధంగా భూ భారతి చట్టం ద్వారా భూ సమస్య పరిష్కారానికి ఉపయోగ పడుతుందన్నారు. అప్లికేషన్ ఫారాన్ని అధికారులే అందజేస్తారని అన్నారు. భూ సమస్యలు శాశ్వతంగా.. సులువుగా పరిష్కారమయ్యే విధంగా భూభారతి చట్టం రూపొందించినట్లు చెప్పారు. ఈనెల 30 వరకు అన్ని మండలాల్లో భూభారతి చట్టంపై రైతు అవగాహన సదస్సులు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ప్రతి జిల్లాలో పైలెట్ గా ఒక మండలాన్ని ఎంపిక చేసుకొని భూ భారతి చట్టం ద్వారా పరిష్కార మార్గాలను అధికారులు తెలియజేస్తారన్నారు. జూన్ రెండవ తేదీన రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా ఇందిరమ్మ ప్రభుత్వం మండలాల్లో భూభారతి చట్టం సదస్సును నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. జూన్ మూడవ తేదీన ప్రతి రెవెన్యూ గ్రామానికి ప్రతి భూ సమస్యల పరిష్కారానికి చట్టం ద్వారా అవగాహన సదస్సులను నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. క్షేత్రస్థాయిలో చట్టాలను అమలు చేసే బాధ్యత అధికారులపై ఉందని పేర్కొన్నారు. రైతుల భూ సమస్యలను పరిష్కరించేందుకు తీసుకువచ్చిన భూభారతి చట్టం అమలులో అధికారులు ఎలాంటి తప్పులు చోటు చేసుకోకుండా బాధ్యతగా వ్యవహరించాలన్నారు. అధికారులు ఎక్కడైనా తప్పు చేసినట్లయితే చర్యలు ఉంటాయన్నారు. సాదా బైనామా దరఖాస్తులను కూడా భూభారతి చట్టం ద్వారా పరిష్కారం అవుతాయన్నారు.రాష్ట్రంలో భూ సమస్యల పరిష్కారం కోసం తీసుకువచ్చిన భూభారతి చట్టం రైతుల చుట్టమని పేర్కొన్నారు. న్యాయమైన ప్రతి సమస్యను అధికారులు పరిష్కరించాలని సూచించారు. రాబోయే నాలుగు సంవత్సరాలలో ఇందిరమ్మ ఇండ్ల విషయంలో ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని, 20 లక్షల ఇళ్లను కట్టించాలనే లక్ష ్యంతో ప్రభుత్వం ముందుకెళ్తుందన్నారు. మొదటి విడతలో నాలుగు లక్షల ఇందిరమ్మ ఇండ్లను ప్రభుత్వం అత్యంత నిరుపేదలకు అందిస్తుందన్నారు. తమది పేదల ప్రభుత్వం అని పేర్కొన్నారు. పేదవాడి ప్రభుత్వము. సన్న బియ్యం మాదిరిగానే భూభారతి చట్టంతో ప్రభుత్వానికి మంచి పేరు వస్తుందన్నారు. ఇచ్చిన ప్రతి హామీని ఎన్ని ఇబ్బందులు ఉన్నా అంకితభావంతో ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. ఐదు వందల రూపాయలకే సిలిండర్, రాజీవ్ ఆరోగ్యశ్రీ ద్వారా 10 లక్షల బీమా పెంపు, సన్న బియ్యం పథకం ఇందిరమ్మ ఇండ్లు తదితర పథకాలను ప్రజల వద్దకు తీసుకువచ్చి అర్హులైన లబ్ధిదారులకు అందించే దిశగా ప్రభుత్వం పని చేస్తుందని మంత్రి అన్నారు.రైతుల సన్న బియ్యం పంటకి 500 రూపాయలు బోనస్ ప్రకటించి రైతన్నకు నేస్తంగా నిలిచిందని అన్నారు.రాష్ట్ర అటవీ పర్యావరణ దేవాదాయశాఖ మంత్రి శ్రీమతి కొండ సురేఖ మాట్లాడుతూ ఆత్యంత ప్రతిష్టాత్మకమైన భూభారతి చట్టం ప్రయోజనాలు సామాన్య ప్రజలకు చేరినప్పుడే దానికి సార్ధకత ఏర్పడుతుందని అన్నారు. రైతులు, ప్రజల మేలు కోసం ఈ చట్టాన్ని తీసుకువచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రులకు కృతజ్ఞతలు తెలియజేశారు. భూ సమస్యలు లేని రాష్ట్రంగా తెలంగాణను తీర్చిదిద్దాలన్న లక్ష ్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో భూభారతి చట్టాన్ని తీసుకువచ్చామని అన్నారు. భూ భారతి చట్టంపై ప్రజల్లో అవగాహన కల్పించడంతోపాటు, పకడ్బందీగా అమలు చేయాలన్న లక్ష ్యంతో జిల్లాలోని అన్ని మండలాల్లో జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సులను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ధరణి స్థానంలో కొత్త భూమి హక్కుల రికార్డు భూ భారతి చట్టం అని ఈ చట్టం లో హక్కుల రికార్డులలో తప్పుల సవరణకు అవకాశం, రిజిస్ట్రేషన్, మ్యుటేషన్ చేయడానికి ముందు భూముల సర్వే, మ్యాప్ తయారీ ,పెండింగ్ సాదాబైనామా ధరఖాస్తుల పరిష్కారం అవకాశం ఉందన్నారు. వారసత్వంగా వచ్చిన భూములకు మ్యుటేషన్ చేసే ముందు నిర్ణీత కాలంలో విచారణ చేయాలని, భూమి హక్కులు మ్యుటేషన్ చేసి రికార్డులలో నమోదుకు, పాసు పుస్తకాలలో భూమి పటం ఏర్పాటుకు అవకాశం ఉందన్నారు. భూ సమస్యల పరిష్కారనికి రెండు అంచెల అప్పీల్ వ్యవస్థ, వ్యక్తికి ఆధార్ భూమికి భూధార్ కార్డుల జారీ చేస్తున్నట్లు చట్టంలో ఉందని తెలిపారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణిమాట్లాడుతూ భూభారతి చట్టం ఎంతోమంది మేధావులు, రైతులు, ఎన్నో వర్గాల అభిప్రాయాలు, ఆలోచనల మేరకు చేసినదే ఈ చట్టం అని అన్నారు. ఈ చట్టం వందేళ్లు వర్ధిల్లుతుందని అన్నారు.భూ సమస్యల పరిష్కారానికి ఈ చట్టం ద్వారా రైతులకు న్యాయం జరుగుతుందన్నారు. రైతులు, ప్రజలు ఈ చట్టంపై పూర్తి అవగాహనను పెంపొందించుకోవాలని కోరారు. వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాట్లాడుతూ రైతులకు భూమి అంటే ఆత్మగౌరవం, విశ్వాసమని అన్నారు.రైతుకు భూమికి విడదీయని బంధం ఉంటుందన్నారు. రైతులకు అనేక సందర్భాలలో భూమి అండగా ఉంటుందన్నారు. ధరణి పోర్టల్ తీసుకురావడంతో రైతులు ఇబ్బందులు పడ్డారని అన్నారు. రైతుల పక్షాన రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలుస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన భూభారతి చట్టం ద్వారా రైతులకు న్యాయం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిడబ్ల్యూ ఎంసీ కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాఖేడే, అదనపు కలెక్టర్ సంధ్యారాణి, కార్పొరేటర్లు, స్థానిక ప్రజాప్రతినిధులు, రెవెన్యూ, సంబంధిత శాఖల అధికారులతో పాటు వరంగల్, ఖిలా వరంగల్ మండలాల్లోని రైతులు, ప్రజలు పాల్గొన్నారు.



# జనగామ వార్త

## ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఆకస్మిక తనిఖీ

### అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ:



కొడకండ్ల లోని ఎం ఎల్ ఎస్ పాయింట్ ని మంగళవారం అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్ ఆకస్మికంగా తనిఖీ చేసారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ..సరైన తూకం తో నిర్ణీత గడువు లోగ చౌక ధరల దుకాణం కి సన్న బియ్యం చేరాలని..అర్హులైన లబ్ధిదారులకు సన్నబియ్యం అందాలని అధికారులను ఆదేశించారు.అనంతరం పాలకుర్తి లోని వల్మిడి, శాంత పురం, దర్దేపల్లి,అలాగే కొడకండ్ల మండలం లోని ఐకేపీ,పీఏసీఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాలను,ఏడునూతల ఐకేపీ, కడగుట్టతండా లోని ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాలను అదనపు కలెక్టర్ పరిశీలించి.. తేమ శాతం రాగానే కొనుగోలు జరగాలని ఎలాంటి ఆలస్యం చేయకూడదని, కొనుగోలు ప్రక్రియ పూర్తి కాగానే ఓపీఎం ఎస్ లో నమోదు చేయాలని కేంద్ర నిర్వాహకులకు అదనపు కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమం లో అదనపు కలెక్టర్ వెంట మార్కెటింగ్, సివిల్, రెవిన్యూ అధికారులు పాల్గొన్నారు.

## పెహల్గామ్ లో ఉగ్ర దాడికి బిజెపి నిరసన

రఘునాథపల్లి, ఏప్రిల్ 29 ప్రభాతవార్త:



జమ్మూ కాశ్మీర్ పెహల్గాంలో అమాయక పర్యాటకులపై జరిగిన ఉగ్రదాడిని ఖండిస్తూ మంగళవారం మండల కేంద్రంలో బీజెపి మండల అధ్యక్షులు పుప్పాల వేణు కుమార్ ఆధ్వర్యంలో పాకిస్తాన్, ఉగ్రవాదానికి వ్యతిరేకంగా నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి డా. గుండె విజయరామా రావు, సీనియర్ నాయకులు వల్లాల ఉపేందర్, కావటి ముత్యాలు, మర్కాల వెంకట్ రెడ్డి,లెక్కల దామోదర్ రెడ్డి,వల్లపు తిరుమల్ ప్రసాద్,మండల ప్రధాన కార్యదర్శులు సల్ల వాసు దేవ రెడ్డి, దైతల రంజిత్,బోల్ల అఖిల్, తోట మహేష్, చెవ్వ రాజు, నీరటి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## స్పెషల్ మేజిస్ట్రేట్ ను సన్మానించిన సీనియర్ న్యాయవాదులు

కొత్తగూడెం లీగల్, ఏప్రిల్ 29 - ప్రభాతవార్త:

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం లో ఇటీవల స్పెషల్ సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్‌గా బాధ్యతలు తీసుకున్న మెండు రాజమల్లును మంగళవారం సీనియర్ న్యాయవాదులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో సింగరేణి కాలరీస్ స్టాండింగ్ కౌన్సిల్స్ జి. వి. కే. మనోహర్ రావు, వెల్లంకి వెంకటేశ్వరరావు, ప్రభుత్వ ఇన్సూరెన్స్ కంపెనీల స్టాండింగ్ కౌన్సిల్ రావి విజయకుమార్, ఛీఫ్ లీగలేడ్ డిఫెన్స్ కౌన్సిల్ ఊటికూరు పురుషోత్తమరావు లు సన్మానించారు.



## పేద ప్రజల ఆరోగ్యానికి ఆర్థిక భరోసా సీఎం సహాయ నిధి

### ఎమ్మెల్యే కడియం శ్రీహరి

రఘునాథపల్లి, ఏప్రిల్ 29 ప్రభాతవార్త:



రఘునాథపల్లి మండలంలోని కోడూరు గ్రామానికి చెందిన శాగంటి యాకయ్య అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స కోసం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం ఎమ్మెల్యే దృష్టికి రావడంతో వారికి సీ ఎం సహాయ నిధి ద్వారా మంజూరు అయిన 4లక్షల 75వేల రూపాయల ఎల్ ఓ సీ ని బాధిత కుటుంబ సభ్యులకు స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాల సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తోందని అన్నారు. ఆరోగ్య శ్రీ లో వర్తించని వ్యాధులకు, ప్రాణాపాయ స్థితిలో ఉన్న నిరుపేదలకు వైద్యానికి అయ్యే ఖర్చులను రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఆర్థిక సహాయాన్ని బాధితులకు అందిస్తోందని అన్నారు. ముఖ్య మంత్రి సహాయ నిధి ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ఎందరో నిరుపేదల ప్రాణాలు నిలబడుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ ఆరోగ్య మిషన్

### దరఖాస్తు అభ్యర్థుల మెరిట్ జాబితా విడుదల..

జనగామ టౌన్, ఏప్రిల్ 29 ప్రభాతవార్త:

కలెక్టర్ జిల్లా మేజిస్ట్రేట్ జనగామ జిల్లా అనుమతితో, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి, జనగామ జిల్లా కార్యాలయము లో నేషనల్ హెల్త్ మిషన్ స్కీమ్ నందు 33ఖాళీగా ఉన్న వివిధ కాంట్రాక్ట్ / అవుట్సోర్సింగ్ పోస్టుల భర్తీ చేయుటకొరకు, గతములో ఇచ్చిన నోటిఫికేషన్ 01/2025 తేది 21.03.2025 సంభంధించి, అర్హత కలిగిన అభ్యర్థుల నుండి, 24.03.2025 నుండి 29.03.2025 రోజు వరకు స్వీకరించిన ధరఖాస్తులకు సంబందించిన మెరిట్, ఎంపిక ఆయిన అభ్యర్థుల జాబితా లను జనగామ జిల్లా అధికారిక వెబ్సైట్ లో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి కార్యాలయములో నోటీస్ బోర్డ్ నందు ఏర్పాటు చేసినట్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ మల్లికార్జునరావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇట్టి మెరిట్, ఎంపికైన అభ్యర్థుల జాబితా లకు సంబందించిన ఏమైనా అభ్యంతరాలు ఉన్నట్లయితే, అభ్యంతరములకు సంబందించిన అవసరమైన తగిన ధృవ పత్రములను జత పరిచి మే 01 వ తేదీ సాయంత్రం 5:00 గంటల లోపు జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి కార్యాలయము, జనగామ నందు స్వయముగా సమర్పించగలరని ప్రకటనలో పేర్కొన్నారు.

ఎంపిక ఐన అభ్యర్థులు తమ ఒరిజినల్ ధృవీకరణ పత్రాలతో వ్యక్తిగతంగా మే 02వ తేదీ రోజున ఉదయం 11.30 గంటలకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి కార్యాలయము, జనగామ నందు హాజరు కాగలరని కోరారు. కాగా,

(గమనిక : 29.03.2025 వరకు గల ధృవ పత్రములు మాత్రమే స్వీకరిస్తారని తదుపరి వచ్చిన ఎలాంటి ధృవీకరణ పత్రాలు అనుమతించరని, మెరిట్ జాబితా లకు సంబందించిన అభ్యంతరాలు మాత్రమే స్వీకరిస్తారని ప్రకటనలో పేర్కొన్నారు.

## కొత్తగూడెం తెలంగాణ రెల్లి కుల సంక్షేమ సేవా సంఘం ఎన్నిక

కొత్తగూడెం టౌన్, ఏప్రిల్ 29 - ప్రభాతవార్త:



తెలంగాణ రెల్లి కుల సంక్షేమ సేవా సంఘం కొత్తగూడెం కార్యవర్గం ఖమ్మం రిజిస్ట్రర్ ఆఫ్ సొసైటీస్ లో రిజిస్టర్ చేశారు. ఈ మేరకు కార్యవర్గం వివరాలు ఇలా ఉన్నాయి. అధ్యక్షుడిగా బండి ధర్మారావు ఉపాధ్యక్షుడు గంగాధర రావు, ప్రధాన కార్యదర్శి బండి ప్రసాదరావు, సంయుక్త కార్యదర్శి దాలి హరిబాబు,కోశాధికారి అర్జీ రాందాస్,కార్యవర్గ సభ్యులు కళ్యాణి మోహన్ రావు, బండి సాంబాశివరావు, కోన వెంకటేష్, దుర్గాప్రసాద్ కళ్యాణి,ధర్మరాజు జమ్ము, సలహాదారులు బండి గణేష్, ఏడుకొండలు బంగారి లు నియమితులయ్యారు. ఈ కార్యక్రమం లో సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా, రాష్ట్ర మైనారిటీ నాయకులు నయీమ్ ఖురేషి పాల్గొన్నారు.

## గ్రీవెన్స్ బాధితులకు అండగా కొమ్మూరి

జనగామ, ఏప్రిల్ 29 ప్రభాతవార్త:



సోమవారం జనగామ జిల్లా కలెక్టరేట్లో గ్రీవెన్సెల్లో దరఖాస్తు చేసుకున్న బాధితులకు అండగా ఉంటానని జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్ రెడ్డి స్పందించారు. ఈ సందర్భంగా కొమ్మూరి ప్రతాపరెడ్డి బాధితులు పర్వ మల్లయ్యలక్ష్మి దంపతుల ఇంటికి వెళ్లి వారి కుమారుడు సాయిరాం ఇంటికి వెళ్లి వారి పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. వెంటనే సంబంధిత అధికారులు ఆర్డీవో గోపి రామ్, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు కు ఆదేశాలు జారీ చేసి ఆ అన్ని రకాల అర్హతల ఉండి అవకాశాలు పథకాలు పొందలేని పరిస్థితిలో ఉంటే ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తుందని, ఇలాంటి పరిస్థితులు మరొకసారి పునరావృతం కావద్దని అధికారులు క్షేత్రస్థాయిలో అన్ని విధాలుగా పరిశీలన విచారణ జరిపి అర్హులైనటువంటి ప్రజలకు అన్ని రకాల పథకాలు వర్తింపజేసే క్రమంలో అలసత్వం వహిస్తే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఉరుకోదని అధికారులకు తెలిపారు. అనంతరం కొమ్మూరి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ జిల్లా పార్టీ అధ్యక్షుడిగా నేను అన్ని విధాలుగా మిమ్మల్ని మీ కుటుంబాన్ని ఆదుకుంటామని ఏ రోజు కూడా ఆత్మస్థైర్యాన్ని కోల్పోవద్దని మీకేదైనా సమస్య ఉంటే నేరుగా నా నంబర్ కు ఫోన్ చేసి చెప్పాలని వారికి సూచించారు. రాష్ట్ర యువ నాయకులు కొమ్మూరి ప్రశాంత్ రెడ్డి , కరుణాకర్ రెడ్డి, అలేటి సిద్దిరాములు,పట్టణ అధ్యక్షులు చెంచారపు బుచ్చిరెడ్డి, మేడ శ్రీనివాస్, జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ దాసరి క్రాంతి,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు ప్రకాష్ యాదవ్, బక్క ప్రవర్ధన్,వివిధ వార్డు అధ్యక్షులు మచ్చ ప్రవీణ్, బోరెల్లి సిద్దులు,పర్వతాలు, మధు,మంగ సత్యం, తదితరులు పాల్గొన్నారు.

## ఏఐవైఎఫ్ 17వ జాతీయ మహాసభలను జయప్రదం చేయండి

కొత్తగూడెం ఎడ్యుకేషన్, ఏప్రిల్ 29 - ప్రభాతవార్త:

మే 15 నుండి 18వ తేదీ వరకు ఆంధ్రప్రదేశ్‌లోని తిరుపతిలో జరిగే జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి నాగుల్‌మీరా పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రం కొత్తగూడెం శేషగిరి భవన్ లో గోడపత్రికను ఆవిష్కరించారు అనంతరం ఆయన మాట్లాడుతూ... భగత్‌సింగ్ నేషనల్ ఎంప్లాయిమెంట్ గ్యారెంటీ యాక్ట్ ను అమలు చేయాలని ,ప్రభుత్వ పబ్లిక్ సెక్టార్లో ఖాళీగా ఉన్న అన్ని పోస్టులను భర్తీ చేయాలని, దేశవ్యాప్తంగా ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్లు కల్పించాలని ,2020 నూతన జాతీయ విద్యా విధానాన్ని రద్దు చేయాలని ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. యువజన హక్కుల కోసం యువత మార్పు కోసం యువత పనిచేయాలని మే 15 చలో తిరుపతి బహిరంగ సభను విజయవంతం చేయాలని ఆయన యువతకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ఎండి ఖయ్యూం, ఏఐవైఎఫ్ నాయకులు ఎస్.కె రసూల్, చంద్రగిరి ప్రసాద్ రావు, షేక్ ఖాసీం,కోడూరు నాగేష్, భూక్యా గణేష్, తమ్మిశెట్టి వంశీ, నల్లబాల విజయ్ రాజ్, ఎస్కే జమీర్ భాష, ఎస్.కె సమీర్, నాగరాజు, షేక్ మదర్ సాహెబ్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా న్యాయవాదుల సంఘంతో ట్రైనీ ఎస్సైల ఇంటరాక్టివ్ ప్రోగ్రాం

కొత్తగూడెం లీగల్, ఏప్రిల్ 29 - ప్రభాతవార్త:

వృత్తిపరమైన శిక్షణలో భాగంగా, శిక్షణలో ఉన్న సబ్ ఇన్‌స్పెక్టర్లు మంగళవారం జిల్లా న్యాయవాదుల సంఘం కార్యనిర్వహణ కమిటీ సభ్యులతో ఇంటరాక్టివ్ సెషన్‌లో పాల్గొన్నారు. కేసులు, వాటికి సంబంధించిన వివరాలు, కేసులను చేదించడంలో మెళకువలు, సాక్షాల సేకరణ, పలు రకాల కేసులు, సెక్షన్లు తదితర విషయాలపై వారు పరస్పరం చర్చించుకున్నారు. శిక్షణలో ఉన్న ఎస్సైల సందేహాలను నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో బార్ అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ, బార్ అసోసియేషన్ సభ్యులు, ట్రైనీ ఎస్సైలు పాల్గొన్నారు.



# అక్రమ ఇళ్ల నిర్మాణదారులకు నోటీసులు జారీ చేసిన అధికారులు!!

## వార్త కథనానికి స్పందన

నర్సంపేట ఏప్రిల్ 29( ప్రభాత వార్త )

నర్సంపేట మండలం రాజుపేట ఏజెన్సీ గ్రామంలో అక్రమంగా ఇల్లు నిర్మిస్తున్న వారికి అధికారులు మంగళవారం నోటీసులు జారీ చేశారు. వార్త దినపత్రికలో ప్రచురితమైన రాజుపేట లో ఇష్టారాజ్యంగా అక్రమ ఇళ్ళ నిర్మాణాలు అనే కథనానికి స్పందించిన నర్సంపేట నర్సంపేట పంచాయతీ డివిజన్ అధికారి రాజీవ్ కుమార్ స్పందించారు. గ్రామంలో అక్రమంగా అనుమతులు లేకుండా



ఇల్లు నిర్మిస్తున్న వారికి నోటీసులు జారీ చేసి హెచ్చరించారు. ఏజెన్సీ గ్రామమైన రాజుపేట ఏరియాలో పేసా చట్టం అమల్లో ఉన్నందున అనుమతులు లేకుండా ఎలాంటి ఇంటి నిర్మాణాలు చేపట్టకూడదని ఆదేశాలు జారీ చేశారు. గ్రామంలో జరుగుతున్న అక్రమ నిర్మాణాల వెనుక ఉన్న అవినీతి బాగోతంపై విచారణ జరుపుతున్నట్లు అధికారులు వెల్లడించారు. స్థానిక పంచాయతీ అధికారి సక్రమంగా విధులు నిర్వహించాలని అన్నారు. పంచాయతీ అధికారి నిరక్ష్య వల్లనే గ్రామస్తులు ఇష్టారాజ్యంగా ఇల్ల నిర్మాణాల ను చేపడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మధ్య దళారీలు ఇంటి నిర్మాణానికి డబ్బులు దన్నుకుంటున్నారని ఆరోపణలు వచ్చాయని ఇందుకు సంబంధించి విచారణ చేపట్టి బాధ్యులపై చర్యలు తీసుకుంటామన్నారు. ఇప్పటికైనా అక్రమ నిర్మాణాలను ఆపేందుకు స్థానిక అధికారులు చర్యలు చేపట్టాలని హెచ్చరించారు. అనంతరం గ్రామపంచాయతీలో కార్యదర్శి సమక్షంలో పంచాయతీ రికార్డులను తనిఖీ చేశారు. అక్రమ ఇంటి నిర్మాణాలను ప్రోత్సహిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు ఆయనతో పాటు ఎంపీ ఓ రామ్మోహన్, పంచాయత్ కార్యదర్శి సాయిరాంలు ఉన్నారు.






## ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని కలిసిన ఎమ్మెల్యే దొంతి

నర్సంపేట ఏప్రిల్ 29 ప్రభాత వార్త



నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మంగళవారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని కలిశారు ఇప్పటివరకు పని చేసిన శాంతకుమారి పదవి విరమణ చేయడంతో రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి గా రామకృష్ణారావు నియమించింది ఈ మేరకు నర్సంపేట ఎమ్మెల్యే హైదరాబాద్ వెళ్లి నూతన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీ మర్యాదపూర్వకంగా కలిసి బొకే అందించి పలు విషయాలను చర్చించారు

## ప్లాస్టిక్ కాలుష్యం పై ప్రజలకు అవగాహన

చెన్నారావుపేట ఏప్రిల్ 29 ప్రభాతవార్త




మండలంలోని మద్దుంపురం గ్రామంలో ప్లాస్టిక్ కాలుష్యంపై మంగళవారం అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు స్థానిక జయముఖి ఫార్మసీ కళాశాల జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో స్పెషల్ క్యాంపులో భాగంగా ప్లాస్టిక్ కాలుష్యంపై గ్రామస్తులకు అవగాహన కల్పించినారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్లాస్టిక్ వాడకం బాగా పెరిగిపోయింది. కూరగాయల షాపుల దగ్గర్నుంచి కిరాణం అండ్ జనరల్ స్టోర్ వరకు ప్రతి షాపులోనూ ప్లాస్టిక్ వాడకం బాగా పెరిగిపోయింది. దానివల్ల అనేక అనారోగ్య సమస్యలు పర్యావరణం కాలుష్యం అవుతుందని వివరించారు ఇకపై ప్లాస్టిక్ వస్తువులకు దూరంగా ఉండాలని పేర్కొన్నారు వాటికి బదులు జూటు బ్యాగులు లేదా కాగితపు బ్యాగులు వాడాలన్నారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ అశ్విన్ కుమార్ , అధ్యాపకురాలు శ్వేత విద్యార్థిని విద్యార్థులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## సీసిఎస్ పోలీసు అధికారులు, సిబ్బందిని అభినందించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు

కొత్తగూడెం క్రైం, ఏప్రిల్ 29 - ప్రభాతవార్త:

ఈ నెల 26వ తేదీన తెలంగాణ రాష్ట్ర డిజిపి జితేందర్ ఐపిఎస్ గారి చేతుల మీదుగా ప్రశంసా పత్రాలను అందుకున్న జిల్లా సిసిఎస్ పోలీస్ అధికారులు మరియు సిబ్బందిని ఈరోజు జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ రోహిత్ రాజు ప్రత్యేకంగా అభినందించారు. గంజాయి వంటి మాదకద్రవ్యాల అక్రమ రవాణాను సమర్థవంతంగా అడ్డుకొని నిందితులను పట్టుకోవడంలో బాధ్యతగా విధులు నిర్వర్తించినందుకు గాను రాష్ట్ర డిజిపి గారు వీరికి ప్రశంసా పత్రాలను అందజేయడం జరిగింది. ఆంధ్రాఒరిస్సా అటవీ ప్రాంతాల నుండి అక్రమార్జనే ధ్యేయంగా ప్రభుత్వ నిషేధిత గంజాయిని రవాణా చేస్తూ పట్టుబడిన వారిపై కేసులు నమోదు చేసినందులకుగాను రాష్ట్రంలోనే అధికంగా భద్రాది కొత్తగూడెం జిల్లా పోలీస్ అధికారులు మరియు సిబ్బందికి నగదు రివార్డులు మరియు ప్రశంసా పత్రాలను అందజేశారు. ఎవరైనా ప్రభుత్వ నిషేధిత గంజాయిని రవాణా చేసినా, విక్రయించినా, కొనుగోలు చేసినా అట్టి వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. గంజాయి అక్రమ రవాణా గురించి ఎవరికైనా సమాచారం తెలిస్తే వెంటనే పోలీసు వారికి తెలియజేయాలని ఈ సందర్భంగా ఎస్పీ కోరారు. ఈ కార్యక్రమంలో సీసిఎస్ ఇన్స్పెక్టర్ రమాకాంత్, ఎస్సైలు ప్రవీణ్, రామారావు మరియు సిబ్బంది రవి, విజయ్, రామకృష్ణ, భాస్కర్, వెంకటనారాయణలు పాల్గొన్నారు.

## పలు గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

చెన్నారావుపేట ఏప్రిల్ 29 ప్రభాతవార్త



మండలంలోని పలు గ్రామాల్లో మంగళవారం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభమయ్యాయి నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు చెన్నారావుపేట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో మండలంలోని అక్కల్ చెడ కోనపురం ఉప్పర పెల్లి గ్రామాల్లో ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాలను కాంగ్రెస్ మండల అధ్యక్షుడు భూక్య గోపాల్ నాయక్ ఏవో గోపాల్ రెడ్డి తో కలిసి ప్రారంభించారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు పండించిన ప్రతి ధాన్యం గింజను రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేస్తుందన్నారు. ప్రభుత్వం రైతులకు మద్దతు ధర చెల్లించి కొనుగోలు చేస్తూ ఆర్థిక తోడ్పాటును అందించడం జరుగుతుందన్నారు. రైతులు తాము పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లో విక్రయించడం వల్ల ప్రభుత్వం 500 ప్రోత్సాహకాన్ని ఇస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈవో శశికాంత్ సీఈఓ చిట్టె రవి గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు పులిశేరు రాజేందర్ మండల ఉపాధ్యక్షుడు నన్నెబోయిన రమేష్ యాదవ్ కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు సంపత్ రెడ్డి ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు వీరన్న నాయక్ మాజీ సర్పంచ్ తూటి పావని రమేష్ మాజీ ఎంపీటీసీ ఆవుల రాములు మండల నర్సింహా రావులు నారాయణ రెడ్డి యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు రూపిక శ్రవణ్ కుమార్ బోనగిరి సారయ్య రాజశేఖర్ తిరుపతి రెడ్డి నర్సు నాయక్ షేక్ కయాజ్ పడిదం రాకేష్ పాలకవర్గ సిబ్బంది కట్ట రెడ్డి శ్రీనివాస్ సలీం రాజు గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రైల్వే స్టేషన్‌లో ఆర్పీఎఫ్ అధికారుల తనిఖీలు

కొత్తగూడెం క్రైం, ఏప్రిల్ 29 - ప్రభాతవార్త:

వేసవి రద్దీ దృష్ట్యా మంగళవారం ఆర్పీఎఫ్ ప్రయాణికులు, రైళ్ల భద్రతను కట్టుదిట్టం చేసింది. ఈ విషయంలో రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ భద్రాచలం రోడ్డులోని టీఎస్ఆర్ కృష్ణ, సబ్ ఇన్‌స్పెక్టర్ మట్టే సాయి, ఆర్పీఎఫ్ సిబ్బందితో కలిసి స్టేషన్ ప్రాంతం, రైళ్లలో మంటలు కలిగించే, మాదకద్రవ్యాల రవాణా కోసం తనిఖీలు నిర్వహించారు. ట్రాక్‌లపై అతిక్రమించడం గురించి ప్రయాణికులకు అవగాహన కల్పించారు. అనుమానాస్పద వ్యక్తులు, లగేజీలను తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో ఇన్‌స్పెక్టర్/ఆర్పీఎఫ్/భద్రాచలం రోడ్డులోని ప్రయాణికుల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వడానికి ముందస్తు చర్యలు తీసుకుంటున్నట్లు హామీ ఇచ్చారు.

## మేడే ఉత్సవాల గోడపత్రిక ఆవిష్కరణ

నర్సంపేట ఏప్రిల్ 29 ప్రభాతవార్త



నర్సంపేట పట్టణం లో ఏ ఐ టి యు సి ఆధ్వర్యంలో మంగళవారం మే డే వేడుకల వాల్పోస్టర్ ఆవిష్కరించారు మే 1 వేడుకను పురస్కరించుకొని వాటిని విజయవంతం చేయాలంటూ ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గుంపల్లి మునీశ్వర్ ఆధ్వర్యంలో సివిల్ సప్లై గోదాం ప్రాంగణం యందు హమాలీ కార్మికుల అధ్యక్షులు కే నరసింగం కార్య నిర్వహణలో ఆవిష్కరించారు సందర్భంగా ముఖ్యఅతిథిగా పాల్గొన్న రాష్ట్ర అధ్యక్షులు గుంపల్లి మునీశ్వర్ మాట్లాడుతూ ప్రతి కార్మికుడు ఎర్రచొక్క కాకి వస్త్రాలతో మేడే ఉత్సవాలలో పాల్గొని జెండా ఆవిష్కరణతో ప్రతి కార్మికుడి హక్కుల సాధనకై పోరాట పోరులో పాల్గొనాలని కోరారు ఈ కార్యక్రమంలో కొత్తగట్టు నర్సింగం కిషోర్ మహేందర్ శివ రాజు సతీష్ ప్రభాకర్ మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ జన సమితి ఆవిర్భావ వేడుకలు

నర్సంపేట ఏప్రిల్ 29 ప్రభాతవార్త

తెలంగాణ జన సమితి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నర్సంపేటలో మంగళవారం ఘనంగా జరిగాయి పార్టీ ఏడవ ఆవిర్భావాన్ని పురస్కరించుకొని డివిజన్ కార్యాలయంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు అంబటి శ్రీనివాస్ జిల్లా అధ్యక్షులు షేక్ జావిద్ ఆధ్వర్యంలో పార్టీ జెండాను ఆవిష్కరించారు అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు ప్రొఫెసర్ కోదండరాం యొక్క పాత్రను తెలంగాణ ప్రజలు మర్చిపోలేనిది అన్నారు ప్రజల ఆకాంక్షను నెరవేర్చాలని 2018లో తెలంగాణ జన సమితి పార్టీని ఏర్పాటు చేయడం జరిగింది అన్నారు పార్టీ ఏర్పాటు నుంచి 7 సంవత్సరాల కాలంలో ఎన్నో అద్భుత విజయాల ను సాధించిందని తెలంగాణ ఉద్యమ సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో అహర్నిశలు కృషి చేసిందన్నారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు భోనగాని రవీందర్ గుంటి రామచందర్ మహమ్మద్ మెహబూబ్ అలీ సాయికుమార్ సంధాని గుంటి సంజీవ సాంబరాతి మల్లేశం శివకుమార్ కత్తుల నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.



# కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యాన్ని విక్రయించాలి

**ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**

**రైతులను ఇబ్బందులకు గురి**

**చేస్తే చర్యలు తప్పవు**



*చిట్యాల, ఏప్రిల్ 29 (ప్రభాతవార్త) :*
కొనుగోలు కేంద్రాలలోనే రైతులు ధాన్యాన్ని విక్రయించాలని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. మండలంలోని నైన్ పాక, జడల్ పేట, ఒడితల, దూత్ పల్లి, గ్రామాలలో పిఏసిఎస్, ఐకెపి, ఒడిసిఎంఎస్, మ్యాక్స్ సొసైటీ ల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షేమం కోసం పాటుపడుతుందని చెప్పారు. రైతులు ఉత్పత్తి చేసిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల ద్వారా కొని మద్దతు ధరలు కల్పిస్తున్నట్లు చెప్పారు. ప్రతి క్వింటాలుకు రూ 500 రైతులకు బోనస్ సౌకర్యాన్ని కల్పించి ఆదుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు. రైతులు మధ్య దళారులను నమ్మి మోసపోవద్దని సూచించారు. కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించారు . కొనుగోలు కేంద్రాలు సాఫీగా జరిగేందుకు అధికారులు నిత్యం పర్యవేక్షించాలని తెలిపారు. . కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్పర్సన్ గుమ్మడి శ్రీదేవి సత్యనారాయణ, మండల పార్టీ అధ్యక్షుడు గూట్ల తిరుపతి, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ముకిరాల మధు వంశీకృష్ణ, సర్పంచుల ఫోరం మాజీ మండల అధ్యక్షుడు కామెడీ రత్నాకర్ రెడ్డి, పిఏసిఎస్ సీఈఓ మొగిలి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు బొట్ల రవి, కొత్తపేట మాజీ సర్పంచ్ గజ్జి రవి, ఏఈఓ రమణ కుమార్, మహిళా సమాఖ్య మండల అధ్యక్షురాలు కొక్కుల ఉమా, సీసీ లలిత, రైతులు పాల్గొన్నారు.

## దూరదర్శన్ ఎపిసోడ్ కు ఎంపికైన పుల్ల ప్రతాప్

*చిట్యాల, ఏప్రిల్ 29 (ప్రభాతవార్త):*



హైదరాబాద్ రామంతపూర్ దూరదర్శన్ యాదగిరి ఛానల్ లో ఆటపాట సీజన్ 2 పల్లె పాటల కార్యక్రమం నిర్వహించారు. గడ్డం రమేష్ బృందం లో వాళ్ల కేంద్రానికి చెందిన పుల్ల ప్రతాప్ పాల్గొన్నారు. గడ్డం రమేష్ చంద్ర రాసినటువంటి మళ్లీ మరుమల్లె పువ్వా అనే జానపదం పాటను పాడి ఆకట్టుకున్నారు. దూరదర్శన్ తరువాతి ఎపిసోడ్ కి ఎంపికైనట్లు న్యాయ నిర్ణేత యా స్ పాల్ తెలిపారు. నిర్మాత మధు నాయుడు, యాంకర్ నాగలక్ష్మి కృ, నిర్మాణ సహకారం ఏవి సత్యనారాయణ, దూరదర్శన్ యాజమాన్యం పాల్గొన్నారు.

## సింగరేణి హెల్త్క్యాంప్ విజయవంతం

*మణుగూరు, (ప్రభాతవార్త), ఏప్రిల్29 :*



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా సేవాసమితి, వైద్యఆరోగ్య విభాగం సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం మణుగూరు మున్సిపాలిటీలోని బాపనకుంట గ్రామంలో నిర్వహించిన వైద్యశిబిరం విజయవంతమైందని ఏరియా డీజీఎం(పర్స నల్) ఎస్.రమేష్ తెలిపారు. ఈ హెల్త్క్యాంప్లో డాక్టర్ ఇన్నయ్య గ్రామస్తులకు వైద్యపరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. అనంతరం వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రతపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. మణుగూరు ఓసీ పీవో శ్రీనివాసచారి, మేనేజర్ బైరెడ్డి వెంకటేశ్వర్లు, ఎస్వో ఆర్.భాస్కర్రావు, వెల్ఫేర్ ఆఫీసర్ అవినాష్, మేనేజ్మెంట్ ట్రైనీ సాయిశ్వేత, వైద్యసిబ్బంది అనంతలక్ష్మి, నాగసాయి, గ్రామస్తులు రవి, అంజిబాబు, ఈసాల వెంకటేశ్వర్లు, దశరథ్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన రేషన్కార్డు అందజేత

*మణుగూరు, (ప్రభాతవార్త), ఏప్రిల్29 :*



మణుగూరు ప్రజాభవన్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంగళవారం నూతన రేషన్కార్డును లబ్ధిదారునికి మండల కాంగ్రెస్పార్టీ అధ్యక్షులు పీర్నాకి నవీన్ అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. 10సంవత్సరాల రేషన్కార్డు కలను కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చిందని, ఈ సందర్భంగా సీఎం రేవంత్రెడ్డికి, పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లుకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్పార్టీ నాయకులు గాండ్ల సురేష్, ఎండీ.రహీంపాషా, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలి

**- సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మందా నర్సింహారావు**

*మణుగూరు, (ప్రభాతవార్త), ఏప్రిల్29 :*



కేంద్రప్రభుత్వం తీసుకువచ్చిన 4లేబర్ కోడ్లను నిలుపుదల చేయాలని, సింగరేణి పరిరక్షణ కోసం కొత్తగనులు కేటాయించాలని డిమాండ్ చేస్తూ వచ్చేనెల 20న తలపెట్టిన దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని సింగరేణి కాలరీస్ ఎంప్లాయీస్ యూనియన్(సీఐటీయూ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మందా నర్సింహారావు అన్నారు. ఆయన మంగళవారం మణుగూరు ఏరియా పీకేఓసీ-2లో నిర్వహించిన ఫిట్మీటింగ్లో పాల్గొని మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కార్మికవ్యతిరేక 4లేబర్ కోడ్లను తక్షణమే నిలిపివేయాలన్నారు. ప్రత్యేక్షంగా పరోక్షంగా లక్షలమందికి అన్నంపెడుతున్న సింగరేణి పరిరక్షణకు చర్యలు చేపట్టాలన్నారు. వచ్చేనెల 20న జరగనున్న దేశవ్యాప్త సమ్మెలో సింగరేణి కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మణుగూరు బ్రాంచి కార్యదర్శి బి.వెంకటరత్నం, లక్ష్మణరావు, సుమన్, సత్రపల్లి సాంబశివరావు, కొడిశాల రాములు, సాయికృష్ణ, విజయ్కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పహల్గామ్ మృతులకు నివాళి

*మణుగూరు, (ప్రభాతవార్త), ఏప్రిల్29 :*
ఉగ్రదాడిలో మృతిచెందిన పహల్గామ్ మృతులకు మంగళవారం మణుగూరు ఏరియా అఖిలపక్ష కార్మికసంఘాల ఆధ్వర్యంలో నాయకులు ఘనంగా నివాళులర్పించారు. మణుగూరు ఏరియా పీకేఓసీ-2లో పహల్గామ్ మృతులకు సంతాపసభ నిర్వహించారు. మృతులకు సంతాప సూచకంగా నివాళులర్పిస్తూ 2నిమిషాలు మౌనం పాటించారు. ఈ దాడి అతనయంత కిరాతకమైన చర్య అని, ఇలాంటి దుశ్చర్యలను ప్రతిఒక్కరు తీవ్రంగా ఖండించాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష కార్మిక సంఘాల నాయకులు వై.రాంగోపాల్, వి.కృష్ణంరాజు, ఎస్డీ నాసర్పాషా, ఎస్.కుమారస్వామి, మల్లిఖార్జున్, మందా నర్సింహారావు, వి.వెంకటరత్నం, సాంబశివరావు, రాములు, లక్ష్మణరావు, శంకర్, జానీ, సుదర్శన్రావు, రామారావు, అంజయ్య, శ్రీనివాస్, ప్రవీణ్, పెరుమాళ్, రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.






## ఇందిరమ్మ కమిటీలు రద్దు చేయాలి

**అర్హులైన నిరుపేదలకు ఇండ్లు మంజూరు చేయాలి**

*టేకుమట్ల ఏప్రిల్ 29 (ప్రభాతవార్త):*



ఇందిరమ్మ కమిటీలు రద్దుచేసి అరులైన నిరుపేదలకే ఇండ్లు మంజూరు చేయాలని బిజెపి మండల పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం టేకుమట్ల మండల కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తా వద్ద ధర్నా , రాస్తారోక చేసి ఎంపీడీవోకు వినతి పత్రం ఇచ్చినారు. ఈ సందర్భంగా బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు దేశెట్టి గోపాల్ మాట్లాడుతూ. గ్రామాలలో ఇందిరమ్మ కమిటీలను రద్దుచేసి నిరుపేదలకే ఇండ్లు మంజూరు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రజా పాలనలో ఇచ్చిన దరఖాస్తులను పక్కకు పెట్టి ఇందిరమ్మ కమిటీలు నిర్ణయించిన వారికే ఇండ్లు ఇవ్వడం సరి అయినది కాదని ఎద్దేవా చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు సర్వే చేసి, గ్రామ సభలు నిర్వహించి నిరుపేదలకే ఇండ్లు మంజూరు చేయాలని అన్నారు. లేనియెడల బిజెపి పార్టీ ఆధ్వర్యంలో ఇల్లు లేని నిరుపేదలతో ధర్నాలు చేయిస్తామని ఆయన హెచ్చరించారు. మండల ప్రధాన కార్యదర్శి లు గుర్రపు నాగరాజ్, బండారి సమ్మయ్య, బిజెపి సీనియర్ నాయకులు కూర సురేందర్ రెడ్డి, మండల నాయకులు రామారావు, ప్రభాకర్, గనుగంటి వెంకటేష్, బొడ్డు రాజేందర్, రాజయ్య, దేశెట్టి రవీందర్, రమేష్, మంద వెంకటేష్ హరీష్, తదితరులు పాల్గొన్నారు.

## వేసవి క్రీడా శిక్షణ శిబిరం ప్రారంభం

*భూపాలపల్లి, ఏప్రిల్ 29, (ప్రభాతవార్త)*
సింగరేణి కాలరీస్ భూపాలపల్లి ఏరియా లోని స్థానిక కృష్ణ కాలనీ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్టేడియంలో ఉచిత వేసవి శిక్షణ శిబిరాన్ని ఇంచార్జ్ ఎస్ ఓ టు జి ఎం పోశ మల్లు ప్రారంభించారని ఏరియా అధికార ప్రతినిధి కావూరి మారుతి తెలియజేశారు. కార్యక్రమ అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎస్ ఓ టు జిఎం గారు మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసానికే కాక శారీరక ధృడత్వానికి కూడా ఉపయోగ పడుతుందని ఆయన తెలియ జేశారు. సింగరేణి ఉద్యోగుల పిల్లలు మరియు పరిసర ప్రాంతాల పిల్లలు ఈ శిక్షణ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ శిక్షణ శిబిరం ద్వారా పిల్లలు సెల్ ఫోన్ కు మరియు టీవీ కి దూరంగా ఉంటారని తల్లిదండ్రులకు సూచించారు. సెల్ ఫోన్ ద్వారా ఊబకాయం వచ్చే అవకాశం ఎక్కువగా ఉంటుందని తెలియజేశారు. ఈ శిక్షణ తరగతులలో ఫుట్ బాల్, వాలీబాల్, బాస్కెట్ బాల్, అథ్లెటిక్స్ లో శిక్షణ ఇవ్వనున్నట్లు ఆయన తెలియజేశారు. కావున 18 సంవత్సరాలు లోపు ఉన్న బాలబాలికలు ఈ శిక్షణ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఎస్ ఓ 2 జిఎం పోషమల్లు , ఏజీఎం ఐ ఈ డి జోతి, ఇన్చార్జ్ ఏరియా ఇంజనీర్ అరుణ్ ప్రసాద్, యూనియన్ నాయకులు బేతెల్లి మధుకర్ రెడ్డి , మోటపలుకుల రమేష్ పాల్గొన్నారు. సీనియర్ పిఓ శ్రావణ్ కుమార్, స్పోర్ట్స్ సూపర్వైజర్ పర్స శ్రీనివాస్ ,కోచులు తిరుపతి నాయక్ , రఘువీర్, శరత్ , నెహ్రూ, సీనియర్ క్రీడా కారులు పాక శ్రీనివాస్, యు శ్రీనివాస్, శ్రీనివాస్ రెడ్డి, సురిమెళ్ళ శ్రీనివాస్, పాల్గొన్నారు బాలబాలికల తల్లిదండ్రులు, క్రీడాకారులు పాల్గొన్నారు.



# వైద్యులు ప్రజలకు అందుబాటులో ఉండాలి

**-జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారి రవిరాథోడ్**

*మరిపెడ,ఏప్రిల్29,(ప్రభాతవార్త):*

వేసవిలో ఎండలు తీవ్రత ఎక్కువ ఉందని వైద్యులు రోగులకు అందుబాటులో ఉండాలని జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారి రవిరాథోడ్ అన్నారు. మంగళవారం స్థానిక ప్రాథమిక ఆరోగ్యకేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రి పరిసరాలు, ఫార్మసి స్టోర్, వాక్సిన్‌స్టోర్, అటెండెన్స్ రిజిస్టర్,



అవుట్‌పెషంట్స్, ఇన్‌పెషంట్స్ రికార్డులు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవిలో మందుల కొరత లేకుండా చూడాలన్నారు. వడదెబ్బతో ఎవరైనా ఆసుపత్రికి వస్తే ప్రథమ చికిత్స చేసి జిల్లా ఆసుపత్రికి రిఫర్ చేయాలన్నారు. వైద్యసిబ్బంది సమయపాలన పాటించాలని, లేనియెడల పైసిపిఎ చట్టం ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ రవి, డాక్టర్ స్వామి, నర్సింగ్ సూపరింటెండెంట్ విజయలక్ష్మి, పబ్లిక్ హెల్త్ నర్సింగ్ ఆఫీసర్ మంగమ్మ, నర్సింగ్ ఆఫీసర్స్ మమత, చైతన్య, ఫార్మసి ఆఫీసర్ జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## మహబూబాబాద్ వార్త

## ఈతరాక ప్రమాదవశాత్తు పాఖాలేటిలో మునిగి వృద్ధుడు మృతి

*గార్ల, ఏప్రిల్29 (ప్రభాతవార్త):*

రాంపురం గ్రామంలో మృతుడి దహన సంస్కారాల కార్యక్రమానికి వెళ్ళి అదేగ్రామానికి చెందిన వృద్ధుడు పాఖాలయేటిలో ఈతరాకపోవడంతో మునిగి మృతిచెందిన విషాదసంఘటన మండలంలో సోమవారం జరిగింది. ఎస్సై షేక్ రియాజ్‌పాష తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధి రాంపురం గ్రామానికి చెందిన గుండ్లపల్లి కనకయ్య(68) అదేగ్రామానికి చెందిన సిరిమర్తి అప్పయ్య మృతిచెందగా దహనసంస్కారాల నిమిత్తం అందరితో కలిసి వెళ్ళి తిరిగి ఇంటికి రాకపోవడంతో అనుమానంతో పాఖాలయేటిలో వెతికినా ఆచూకి కనిపించలేదు. మంగళవారం ఉదయం పాఖాలయేటిలో మృతదేహం తేలినట్లు అందిన సమాచారం మేరకు మృతుడి కుటుంబ సభ్యులు వెళ్ళి చూసి మృతుడు గుండ్లపల్లి వెంకయ్యగా నిర్ధారించుకున్నట్లు, మృతుడు అందరితో పాటు స్నానానికి వెళ్ళి ఈతరాకపోవడంతో ఊపిరాడక మునిగి మృతిచెందాడని మృతుడి తల్లి గుండ్లపల్లి లచ్చమ్మ ధరఖాస్తులో పెర్కొని స్థానిక పోలీస్‌స్టేషన్‌లో అందించిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పెర్కొన్నారు.

## కార్మికులు ఏకం కావాలి

*మరిపెడ,ఏప్రిల్29,(ప్రభాతవార్త):*



కార్మికులందరు ఏకం కావాలని ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా టియుసిఐ జిల్లా అధ్యక్షుడు కొత్తపల్లి రవి కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక విశ్రాంతి భవన్‌లో మేడే పోస్టర్స్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడా కార్పోరేట్ కంపెనీల అధిక లాభాల కోసం దేశంలోని కోట్లాదిమంది కార్మిక వర్గానికి రక్షణ కవచాలుగా ఉన్న కార్మిక చట్టాలను రద్దుచేస్తూ లేబర్‌కోడ్స్‌ను మోడీ సర్కార్ తీసుకొచ్చిందన్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా కనీసం రూ. 26వేల వేతనం చెల్లించాలన్నారు. దేశంలో 40కోట్లమంది అసంఘటిత కార్మిక వర్గం చాలీచాలని వేతనాలతో అర్ధాకలితో జీవిస్తున్నా రన్నారు. కార్మికవర్గం సంఘటితమై పోరాడాలని పిలుపునిచ్చారు. అనంతరం మున్సిపల్ నూతన కార్యవర్గం 21మందితో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా గౌరవ కొత్తపల్లి రవి, అధ్యక్షులుగా అనంతగిరి వీరన్న, ఉపాధ్యక్షులుగా పద్మ, ధశరథ, పూల్‌సింగ్, ప్రధాన కార్యదర్శిగా ఇస్లావత్ శ్రీను, సహాయ కార్యదర్శి రవి, నీలమ్మ, కోశాధికారిగా రేఖ, కృష్ణతో పాటు కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు.

## ఈవోపై చర్యలు తీసుకోవాలి

*మరిపెడ,ఏప్రిల్29,(ప్రభాతవార్త):*



మాకుల వెంకటేశ్వరస్వామి ఆలయ ఈవో కలకోట వేణుగోపాల్‌పై చర్యలు తీసుకోవాలని లంబాడీల ఐక్యవేదిక రాష్ట్ర ముఖ్య సమన్వయ కర్త జాదవ్ రమేష్‌నాయక్ డిమాండ్ చేశారు. మంగళవారం ఆలయ ప్రాంగణంలో ఆయన మాట్లాడుతూ ఆలయ హుండి లెక్కింపులో అవకతవకలు జరిగాయన్నారు. భక్తులు స్వామివారికి సమర్పించిన వెండి మీసాలు, బంగారు ఆభరణాలు లెక్కింపులో లేవని ఆవేదన వ్యక్తం చేశారు. గిరిజనులను కించపరిచే విధంగా వ్యవహరించిన ఈవోపై వెంటనే చర్యలు తీసుకోవాలని లేనియెడల ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో భూక్యా సుధాకర్‌నాయక్, గోపినాయక్, రాజుసాద్, ఠాగుర్‌సాద్, సీతారాంనాయక్, అర్జున్‌స్వామి, సుమన్‌నాయక్, ఉజ్వల్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ యువజన కాంగ్రెస్ అధ్యక్షున్ని కలసిన బయ్యారం యూత్‌కాంగ్రెస్

*బయ్యారం,ఏప్రిల్29,(ప్రభాతవార్త):*



మండలానికి చెందిన నియోజకవర్గ యూత్ అధ్యక్షులు చెరుకుపల్లి నరేందర్, మండల యూత్ అధ్యక్షులు మండ నాగరాజులు రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు శివచరణ్ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం హైదరాబాద్‌లో పాలు కార్యక్రమాల్లో పాల్గొనడానికి వచ్చిన జాతీయ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ఉదయ్‌భాను చిబ్‌ను కలిశారు. అనంతరం జాతీయ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కీసరగుట్టలోని ప్రసిద్దిగాంచిన రామలింగేశ్వరస్వామి ఆలయాన్ని దర్శించుకొని పూజలు నిర్వహించారు. యూత్ కాంగ్రెస్ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## వేసవి సెలవులను వెంటనే ప్రకటించాలి

*మహబూబాబాద్ టౌన్,ఏప్రిల్29,(ప్రభాతవార్త):*



అంగన్వాడి టీచర్స్, హెల్పర్స్, మినీ టీచర్స్‌లకు మే నెల మొత్తం వేసవి సెలవులు మంజూరు చేయాలని సిఐటియు రాష్ట్ర కార్యదర్శి కాసు మాధవి ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం రాష్ట్ర స్త్రీ,శిశుసంక్షేమశాఖ మంత్రి సీతక్కకు విన్నవించుకోవడానికి వెళ్తున్న సిఐటియు జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్, యూనియన్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సంపూర్ణ, స్నేహ బిందులతో పాటు అంగన్వాడి టీచర్లు, సిఐటియు హన్మకొండ కార్యదర్శి రాగుల రమేష్, వరంగల్ జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు వీరగోని నిర్మల, తోపుచర్ల రాజేశ్వరిలతో పాటు జిల్లా నాయకత్వాన్ని అక్రమంగా అరెస్ట్ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. అంగన్వాడి టీచర్ల సమస్యలు పరిష్కరించకపోగా ఉదయమే మహిళలు అని చూడకుండా ఇండ్లలోకి పోలీసులను పంపి అరెస్ట్ చేయించడం అప్రజాస్వామికం అన్నారు. పలు రాష్ట్రాల్లో ఇప్పటికే వేసవి సెలవులు ఇచ్చారని అదేరీతిలో తెలంగాణ అంగన్వాడి కేంద్రాలకు సెలవులు ప్రకటించాలని కోరారు.

## పాఠశాల విద్యాశాఖ సిబ్బంది ఎన్నికలు ప్రశాంతం

*మహబూబాబాద్ బ్యూరో,(ప్రభాతవార్త):*



మహబూబాబాద్ జిల్లాలో మంగళవారం టిఎన్‌జీవోస్ పాఠశాల విద్యాశాఖ సిబ్బంది ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. ఈ ఎన్నికలకు ముఖ్య అతిథులుగా తెలంగాణ విద్యాశాఖ సెంట్రల్‌ఫోరం కార్యదర్శి ఎం.డి ఫక్రుద్దీన్, టిఎన్‌జీవోస్ జిల్లా అధ్యక్షులు వి.శ్రీనివాస్‌లు హాజరైయ్యారు. ఈ మేరకు ఎన్నికల అధికారిగా ఎం.దేవేందర్ వ్యవహరించి ఫలితాలను ప్రకటించారు. అధ్యక్షులుగా గణేష్, కార్యదర్శిగా ముజాహిద్ అలీ, అసోసియేషన్ అధ్యక్షులుగా సి.హెచ్ శ్రీనివాసరావు, ఎస్.బి శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా ఎం.డి సామద్, జాయింట్ సెక్రటరీగా రమేష్, కోశాధికారిగా శ్రీకాంత్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో పవన్‌కుమార్, అశోక్, దిలీప్‌కుమార్, ప్రశాంత్, ఉస్మాన్, రోహిత్, రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు డయల్‌యువర్ డీఎం

**- మణుగూరు ఆర్టీసీ డిపోమేనేజర్ కె.శ్యాంసుందర్**

*మణుగూరు, ప్రభాతవార్త, ఏప్రిల్ 29 :*

నేడు మణుగూరు ఆర్టీసీడిపో ఆధ్వర్యంలో డయల్‌యువర్ డీఎం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు మంగళవారం డిపోమేనేజర్ కె.శ్యాంసుందర్ తెలిపారు. బుధవారం సాయంత్రం 4గంటల నుంచి 5గంటల వరకు మణుగూరు, అశ్వాపురం, పినపాక, కరకగూడెం మండలాల ప్రజలు డయల్‌యువర్ డీఎం కార్యక్రమంలో పాల్గొని సలహాలు, సూచనలు ఇవ్వాలని ఆయన కోరారు. డయల్‌యువర్ డీఎం కార్యక్రమంలో భాగంగా 9959225963 నెంబరుకు ఫోన్‌చేయాలని డిపోమేనేజర్ తెలిపారు.

## సంస్థాగత నిర్మాణ కమిటి సమావేశానికి హాజరైన ధనియాకుల

*గార్ల, ఏప్రిల్29 (ప్రభాతవార్త):*



జిల్లా కేంద్రంలో మంగళవారం ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టి సంస్థాగత నిర్మాణ కమిటి సమావేశంలో పాల్గొన్నట్లు మండల కాంగ్రెస్‌పార్టి అధ్యక్షులు ధనియాకుల రామారావు తెలిపారు. మే4 నుండి 20వ తేది వరకు కాంగ్రెస్ పార్టి సంస్థాగత నిర్మాణ కమిటిల ఏర్పాటు కోసం కాంగ్రెస్‌పార్టి జిల్లా అధ్యక్షులు జెన్నారెడ్డి భరత్‌చంద్రారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో జిల్లా పరిశీలకులు రవళిరెడ్డి, పొట్ల నాగేశ్వరరావు పాల్గొని మాట్లాడారు. రాష్ట్రముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో దేశంలో ఎక్కడాలేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో సంక్షేమ అభివృద్ది పథకాలు ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టి అమలు చేయడం జరుగుతుందన్నారు. రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టి అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్ళి అర్హులందరు సద్వినియోగం చేసుకునేలా చూడాలన్నారు. మే4 నుండి 20వ తేది వరకు కాంగ్రెస్ బూత్ కమిటిలు, గ్రామకమిటిలు, మండల కమిటిలు ఏర్పాటు జరుగునని అందకు ఇల్లందు నియోజకవర్గ శాసనసభ్యులు కోరం కనకయ్య ముఖ్య అతిధిగా పాల్గొనున్నారని తెలిపినట్లు రామారావు పెర్కొన్నారు.

## బయ్యారంలో వడదెబ్బతో వ్యక్తి మృతి

*బయ్యారం,ఏప్రిల్29,(ప్రభాతవార్త):*



వడదెబ్బతో వ్యక్తి మృతిచెందిన సంఘటన మండలంలో చోటు చేసుకుంది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని కస్తూరి నగరం గ్రామానికి చెందిన కేలోత్ రంగ్య(52)వ్యవసాయం చేస్తూ జీవించేవారు. ఈ క్రమంలో సోమవారం మధ్యాహ్నం ఇంటి వద్ద ఎండకు తాళలేక అస్వస్థకు గురై కిందపడిపోగా కుటుంబ సభ్యులు వెళ్లి చూడగా విరోచనాలు, వాంతులు చేసుకొని ఇంటివద్దనే చనిపోయినట్లు తెలిపారు. మృతునికి భార్య, ముగ్గురు పిల్లలు ఉన్నారు.

# చెరువు కట్ట మరమత్తు పనులు ప్రారంభం : ఎమ్మెల్యే డా.మురళీనాయక్

**రూ.49.50లక్షల ఎఫ్‌డిఎఫ్ నిధులతో**

*నెల్లికుదురు,ఏప్రిల్ 29,ప్రభాతవార్త*



రైతులు ఆరైదర్యపడోద్దు వచ్చే నెల రోజుల్లో మండలంలోని చెరువుల గండ్లన్నీ పూడ్చివేసి,రైతుల పంటలకు ఇబ్బంది లేకుండా చూడటమే ప్రధాన లక్ష్యంగా కాంగ్రేస్ ప్రభుత్వం పనిచేస్తుందని స్దానిక ఎమ్మెల్యే డా.మురళినాయక్ అన్నారు.మంగళవారం మండలంలోని ఆలేరు గ్రామ చెరువుకట్టకు పడ్డగండిని పూడ్చివేసెందుకుగాను ఎఫ్‌డిఎఫ్ నిదుల నుండి మంజూరైన రూ.49.50లక్షలతో చేపట్టె మట్టిపనులను ప్రారంభించారు.ఈ సదర్భంగా ఎమ్మెల్యే డా.మురళినాయక్ మాట్లాడుతూ...ఆలేరు చెరువు కట్టయే కాకుండా మండలంలోని రాజులకొత్తపల్లి,రావిరాల గ్రామాల చెరువు కట్టలు కూడ బారీగా దెబ్బతిన్నాయని,వాటికి సంబందించిన మరమత్తు పనులకు సంబందిందిన ఉత్తర్వూలు త్వరలో రానున్నాయని,వచ్చిన వెంటనే ఓ నెల రోజుల్లో వర్షకాలం సీజన్ ప్రారంభం కాకముందే పనులు పూర్తి అయ్యేలా చర్యలు తీసుకుంటామని రైతులకు భరోసా కల్పించారు.ఈ కార్యక్రమంలో ఐబి డిఈ రామదాసు.ఏఈ,తొర్రూరు ఎఎంసి డైరెక్టర్ కాలేరు మల్లేషం,జిల్లా నాయకులు సత్యపాల్‌రెడ్డి,కాసం లక్ష్మారెడ్డి,గుగులోతు బాలాజీ నాయక్,శ్రీనివాస్,బుద్ద వెంకన్న,పురుమాండ్ల శంకర్,జిలుకర యాలాద్రీ,మల్లేషంలతోపాటు గ్రామ రైతులు,నాయకులు,వివిద గ్రామాల నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## తూకంతో బియ్యం సరఫరా చేస్తేనే తీసుకుంటాం

*నర్సింహులపేట. ఏప్రిల్ 29 ప్రభాతవార్త.*

ఎఫ్ సి ఐ గోదాం మరిపెడ నుండి తమకు సప్లై చేసే రేషన్ బియ్యం గోధుమ పాయింట్ నుండి తమకు అందించే బియ్యం బస్తాలు తూకంతో డీలర్లకు అందించాలని అలా కాకుండా తమకు బియ్యాన్ని సప్లై చేస్తే తీసుకోమని మండల రేషన్ డీలర్ అసోసియేషన్ అధ్యక్షులు గడ్డి వెంకటరెడ్డి అన్నారు మంగళవారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిరుపేదల సంక్షేమం దృష్టిలో పెట్టుకొని సన్నబియ్యం అందించాలని లక్ష ్యంతో గత నెల నుండి సన్న బియ్యాన్ని అందించడం జరుగుతుందని సన్నబియ్యం మార్కెట్లో అధికంగా ఉండడంతో ప్రభుత్వం అందించే సన్న బియ్య నాణ్యతగా ఉండడంతో లబ్ధిదారులు ఆసక్తి చెప్తున్నారని తమకు అందించే సివిల్ సప్లై గోదాం నుండి అందించే బియ్యం బస్తాకు ఒకటి నుంచి మూడు కేజీలు తక్కువ రావడంతో తమకు చాలా నష్టం ఏర్పడుతుందని ఇప్పటికైనా ప్రభుత్వం అధికారులు రేషన్ డీలర్ సంక్షేమ దృష్టిలో పెట్టుకొని కాంట్రా దారా బియ్యాన్ని సప్లై చేయాలని వారు డిమాండ్ చేశారు పేరు చెప్పు డీలర్ సంఘం నాయకులు పొన్నం ప్రభాకర్ గుండాల బిక్షం ధర్మారెడ్డి శ్యామ వీరస్వామి శ్రీధర్ ప్రమీల విజయ నారాయణ దేవయ్య జయమ్మ రామ్మూర్తి రేణుక తదితరులు పాల్గొన్నారు.

## పాలిటెక్నిక్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

*రుద్రంపూర్, ఏప్రిల్ 29 - ప్రభాతవార్త:*

రుద్రంపూర్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో 2007-2010 సంవత్సరం సివిల్ డిప్లొమా బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం మంగళవారం కళాశాలలో జరిగింది. 15ఏళ్ల క్రితం కలిసి చదువుకున్న వారంతా... పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో కలుసుకున్నారు. ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకున్నారు. యోగ క్షేమాలను అడిగి తెలుసుకున్నారు. అప్పటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతులుగా విచ్చేసినటువంటివారు ప్రస్తుత కళాశాల ప్రిన్సిపల్, మాజీ సివిల్ లెక్చరర్ వెంకటేశ్వర్లు, వరంగల్ పాలిటెక్నిక్ కాలేజ్ లెక్చరర్ న్యూరి, ఫిజిక్స్ లెక్చరర్ వినోద్, డ్రాయింగ్ లెక్చరర్ సుబ్రహ్మణ్యం, విశ్రాంతి ఉద్యోగి పాషా, ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులను సన్మానించారు. ప్రిన్సిపాల్ సూచన మేరకు కళాశాల భవన మరమ్మతులకు తమ వంతు సహకరిస్తామన్నారు. అనంతరం ఇటీవల మృతిచెందిన తమ తోటి విద్యార్థి నాగేశ్వరరావుకు, తమకు విద్యాబుద్ధులు నేర్పిన సివిల్ హెచ్ ఓ డి సత్యనారాయణ రెడ్డికి నివాళులర్పించారు. మృతి చెందిన మిత్రుడి కుమారుడి విద్య అవసరాల కోసం లక్ష రూపాయలను వారి కుటుంబ సభ్యులకు అందజేశామన్నారు.ఈ కార్యక్రమం యొక్క సమన్వయకర్తలు మంతెన బాలకృష్ణ, బజార్, కీర్తి, స్వర్ణలత , సిద్ధార్థ రెడ్డి, చైతన్య, షబ్బీర్ తదితర విద్యార్థులు.

# 2025నీట్ పరీక్షకు కట్టుదిట్టంగా ఏర్పాట్లు చేయాలి

**జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా**

*జనగామ టౌన్, ఏప్రిల్ 29 ప్రభాతవార్త:*



మే 4న జరగనున్న జాతీయ అర్హత ప్రవేశ పరీక్ష నీట్2025 కు జిల్లాలో కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అధికారులను ఆదేశించారు.మంగళవారం, జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మినీ సమావేశ మందిరంలో డీసీపీ రాజ మహేంద్ర నాయక్ లతో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ నీట్2025 పరీక్ష నిర్వహణపై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మే 4వ తేదీన మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు నీట్2025 పరీక్ష జరగనున్నట్లు పేర్కొన్నారు.జిల్లా నుంచి 582మంది విద్యార్థులు ఈ నీట్ పరీక్షకు హాజరుకానున్నట్లు వెల్లడించారు.వీరికి జిల్లా కేంద్రంలోని గీతా నగర్ లో గల ఏబీవీ డిగ్రీ కళాశాలలో 504మంది అభ్యర్థులు, అలాగే పెంబర్తిలోని ఎంజేపీటీబీసీడబ్ల్యూఆర్ఐఎస్ రెసిడెన్షియల్ విద్యా సంస్థలో 78మంది అభ్యర్థులతో మొత్తం 2 నీట్ పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు వివరించారు. విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా పకడ్బందీగా తగిన చర్యలు చేపట్టాలన్నారు. పరీక్ష రాసేందుకు వీలుగా తరగతి గదుల్లో బెంచీలు, కుర్చీలు లైటింగ్, ఫ్యాన్లను సమకూర్చాలన్నారు. అలాగే తాగునీరు, మూత్రశాలలు, తదితరాల వంటి మోలిక సదుపాయాలను కల్పించాలన్నారు.సీసీ కెమెరాల పనితీరును సరిచూసుకోవాలని, ఏవైనా పరీక్ష కేంద్రంలో సీసీ కెమెరాల పనితీరు బాగోలేకుంటే కొత్తవి బిగించాలన్నారు.నిరంతర విద్యుత్ సరఫరా ఉండేలా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పారిశుద్ధ్య నిర్వహణలో భాగంగా తరగతి గదులను శుభ్రంగా ఉంచాలని, పరిసరాల్లో పరిశుభ్రత పాటించాలన్నారు.అదే విధంగా పరీక్ష రాసే సమయానికి కేంద్రాల వద్ద 144 సెక్షన్ ను అమలు చేయాలన్నారు. జిరాక్స్ కేంద్రాలను మూసివేయాలన్నారు. భద్రత దృష్ట్యా పరీక్ష కేంద్రాల వద్ద గస్తీ పటిష్టంగా నిర్వహించాలన్నారు. అభ్యర్థులు పరీక్ష కేంద్రాలకు సకాలంలో చేరుకునే విధంగా బస్సుల సౌకర్యం కల్పించాలని, ఆరోగ్య శాఖ సిబ్బంది, సరిపడా ఔషధాలు అందుబాటులో ఉండాలని తెలిపారు.ప్రతి అభ్యర్థిని క్షుణ్ణంగా తనిఖీ చేశాకే పరీక్ష కేంద్రంలోకి అనుమతించాలని సూచించారు. అభ్యర్థులు హాండ్ కర్చీఫ్, మొబైల్ ఫోన్లు, వాచ్, బెల్ట్, పెన్, పెన్సిల్, రబ్బర్, శార్పనర్, ఎలక్ట్రానిక్ పరికరాలను కేంద్రంలోకి అనుమతి లేదని స్పష్టం చేశారు. విద్యుత్ ఎస్ఈ వేణుమాధవ్, మునిసిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, డీఈఓ రమేష్, జీసీడీఓ గౌసియా బేగం, డీఎంహెచ్ఓ మల్లిఖార్జున్ రావు, ఏబీవీ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ రవీందర్ నాయక్, కలెక్టరేట్ ఏఓ మన్సూర్, తదితరులు పాల్గొన్నారు.

# తొర్రూరు వార్త

## బాల్యవివాహాల చట్టరీత్య నేరం : సిడిపిఓ

*నెల్లికుదురు,ఏప్రిల్ 29,ప్రభాతవార్త*



బాల్య వివాహాలు చట్టరీత్య నేరమని,బాల్య వివాహాలను అరికట్టెందుకుగాను మండలంలోని రాజులకొత్తపల్లి గ్రామంలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో ప్రత్యేక అవగాహాణ కార్యక్రమం నిర్వహించినట్లు సిడిపిఓ కమలాదేవి అన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ...వివాహాం చేసుకునే అమ్మాయికి 18సంవత్సరాలు,అబ్బాయికి 21సంవత్సరాలు నిండిన తరువాతనే వివాహాం చట్టరీత్య ఆమోదయోగ్యమని,తల్లితండ్రులు ఆడ,మగ అనే బేదాబిప్రాయం లేకుండా సమానంగా పెంచాలని,చదువు పట్ల అమ్మాయిలపై నిర్లక్ష్యం వహించొద్దని,చట్ట విరుద్దంగా వయస్సు తక్కువగా అంటే అమ్మాయికి 18,అబ్బాయికి 21 ఏండ్లకంటే తక్కువగా ఉన్నవారికి వివాహాం చేయడం నేరమని సమాజంలో ఈలాంటి కార్యక్రమాలు సంబవిస్తే 1098 టోల్‌ప్రీ నెంబర్‌కు కాల్ చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో క్లస్టర్ అంగన్‌వాడీ సూఫర్‌వైజర్ మల్లీశ్వరీ,పంచాయతీ కార్యదర్శి యాకుబ్‌రెడ్డి,ఎంఎల్‌ఎచ్‌ని సంద్య,ఎడబ్లుటి సారమ్మ,ఎల్లమ్మ,పద్మ తదితరులు పాల్గొన్నారు.

## ఐకెపి సెంటర్లో రైతులకు అన్ని వస్తువులు ఏర్పాటు చేయాలి

**తాసిల్దార్ నాగరాజు**

*నరసింహుల పేట, ప్రభాత వార్త29*



ప్రభుత్వం రైతుల సంక్షేమం దృష్టిలో పెట్టుకుని రైతులు పండించిన ధాన్యానికి మద్దతు ధర కల్పించేందుకు ప్రభుత్వం ఏర్పాటు చేసే ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు అన్ని వసతులు ఏర్పాటు చేయాలని తాసిల్దార్ నాగరాజు కొనుగోలు నిర్వాహకులకు సూచించారు మంగళవారం మండలంలోని వంతాడపుల పెద్దనాగర స్టేజి గ్రామాల్లో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించి కొనుగోలు కేంద్రాల్లో మ్యాచరు వచ్చిన విని వెంటనే కాంటాలు నిర్వహించి కాంటాలు నిర్వహించిన బస్తాలను వెంటనే మిల్లుకు తరలించాలని వారికి సూచించారు తాసిల్దార్ వెంట సిసి బీముడు సొసైటీ వైస్ చైర్మన్ బొబ్బ సంజీవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు

*నరసింహుల పేట. ఏప్రిల్ 29,ప్రభాతవార్త.*



అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించడం జరుగుతుందని కాంగ్రెస్ పార్టీ నాయకులు చల్ల మధు అన్నారు మంగళవారం మండలంలోని కౌసల్య దేవి పెల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీల మేరకు ప్రతి హామీని నెరవేర్చడం జరుగుతుంది మండలాన్ని డోర్నకల్ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రనాయక్ సహకారంతో మండలాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దామని ఆయన అన్నారు.

# సహజ శీతలీకరణి గా తాటి ముంజ

### ఐస్ ఆపిల్ గా పేరుగాంచిన తాటి ముంజ

ప్రభాతవార్త సుబేదారి:

సీజనల్ ఫ్రూట్, ఇది శరీరంలో టాక్సిన్స్ వదిలించుకోవడానికి సహాయపడుతుంది, ఇది శరీరం యొక్క సహజ ఉష్ణోగ్రతను నిర్వహించడానికి కూడా సహాయపడుతుంది. ఐస్ యాపిల్ లేదా నంగు సహజ శీతలకరణి, ఇది అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుంది. ఇది .తాటి ముంజెల వల్ల కలిగే ఆరోగ్య లాభాలు!!తాటి ముంజెలు ఎండధాటి నుంచి రక్షణ కల్పిస్తాయి.!!100గ్రాముల ముంజెల్లో 43 కేలరీలు ఉంటాయి.!!మూడు తాటి ముంజెలు తిన్నట్లయితే, ఒక కొబ్బరిబొండాన్ని తాగినంత ఫలితం ఉంటుంది. !!లేత తాటిముంజెల్లో దాదాపు ఎనభై శాతానికి పైగా నీరే ఉంటుంది.!!వీటిలో విటమిన్లు, ఖనిజ లవణాలు పుష్కలంగా ఉంటాయి.!!బరువును అదుపులో ఉంచుకోవాలనుకునే వారికి తాటిముంజెలు చక్కని ఫలహారం. !!ఆటలమ్మ వంటివి సోకినప్పుడు శరీరంపై ఏర్పడే పుండ్లపై తాటిముంజెల నీటిని పట్టిస్తే దురద తగ్గి, అవి త్వరలోనే మానిపోతాయి. !!కొన్ని ప్రాంతాల్లో తాటిముంజెలతో శీతలపానీయాలను కూడా తయారు చేస్తారు. తమిళనాడులో తాటిముంజెల పానీయాన్ని 'ఎలనీర్ నుంగు' అంటారు.



# కేంద్ర బలగాలు వెంటనే వెనుకకి మరలాలి

### మావోయిస్టుల శాంతి చర్చల డిమాండ్ ను ఆమోదించాలి

### ప్రజాసంఘాల జేఏసీ

ఏప్రిల్ 29, ప్రభాతవార్త హనుమకొండ టౌన్ :

ఆదివాసి హక్కులను కాపాడాలి, మతోన్మాద హింసాత్మక కాషాయక చర్యను తీవ్రంగా ఖండిస్తూ ఎన్డీఏ ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తుందని నిరసన వ్యక్తం చేస్తూ.ప్రజా సంఘాల ఆధ్వర్యంలో అంబేద్కర్



సర్కిల్ వద్ద నేడు కగార్ ఆపరేషన్ను నిలిపివేయాలని వివిధ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు, కార్యక్రమంలో గిరిజన సంఘం జాతీయ నాయకులు పిడిఎస్యు విద్యార్థి సంఘం హనుమకొండ జిల్లా అధ్యక్షుడు వంశీకృష్ణ, న్యూ డెమోక్రసీ జిల్లా నాయకుడు నున్న అప్పా రావు, పి డి ఎస్ యు రాష్ట్ర సహాయ కార్యదర్శి మీ్రాన్ సుల్తానా, సోమ రామ్మూర్తి చర్చల కమిటీ ప్రతినిధి, భారత్ బచావో వెంగల్ రెడ్డి, విసికె పార్టీ రాష్ట్ర అధ్యక్షులు జిలకర శ్రీనివాస్, డీఎస్యు నాయకులు శివ, పవన్ పాల్గొన్నారు.

# పరకాల లో ట్రాఫిక్ సమస్య జఠిలం!!

### ప్రధాన రహదారుల్లో సైతం అడ్డదిడ్డంగా వాహనాలు!!

### ఆక్రమణలతో కుచించుకుపోయిన రహదారి!!

### పట్టించుకోని అధికారులు

( పరకాల ప్రభాత వార్త)

పరకాల పట్టణంలో ట్రాఫిక్ సమస్య నానాటికి జటిలమవుతున్నది. ప్రధాన రహదారుల్లో సైతం ఎక్కడ వాహనాలు అక్కడ రోడ్డుపై అడ్డదిడ్డంగా నిలుపుతుండటంతో పాదచారులు, వాహనదారులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. దీనికి తోడు పట్టణంలో ప్రధాన రహదారులు కూడా ఆక్రమణలతో కుచించుకుపోయి ఇరుకు మార్గాల్లా తయారయ్యాయి. దీంతో ఆయా మార్గాల్లో ప్రయాణించడం నరకప్రాయంగా మారిందని ప్రజలు బాహాటంగా విమర్శిస్తున్నారు. పట్టణంలో అడ్డగోలుగా అడ్డదిడ్డంగా వాహనాలు నిలపటంతో పాదచారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. బస్టాండ్ చౌరస్తా హుజురాబాద్ రోడ్డులో హోటల్స్ నిర్వహణ, దుకాణాలు, అక్రమ నిర్మాణాలు.... వెరసి ఆ రోడ్డులో ప్రయాణించాలంటే పాదచారులకు వాహనదారులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. కనీసం వాహనాలు రాకపోకలు జరిగే సమయంలో రోడ్లపై అడ్డదిడ్డంగా వాహనాలను పార్కు చేయటంతో పాటు., అదేమిటని ప్రశ్నిస్తే ఘర్షణలకు దిగుతున్నారు. ఈ రోడ్డుతో పాటుగా ప్రభుత్వ ఆసుపత్రి రోడ్డులో అడ్డగోలుగా ఆక్రమణలు చేయడంతో పాటు ఏచిన్నపాటి కార్యక్రమం ప్రైవేటు వ్యక్తులు నిర్వహించిన ఆ రోడ్డు పూర్తిగా వారి ఆధీనంలోనే ఉంచుకొని ఇష్టానుసారంగా రాకపోకలు బంద్ చేయటంతో పాదచారులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా జయ థియేటర్ రోడ్డు లో ప్రైవేటు వ్యక్తులు ఇష్టానుసారంగా తమ సొంత అవసరాలతో పాటు ఫంక్షన్లు నిర్వహించుకోవటానికి కనీసం ఒకవైపు అయినా నడవటానికి అవకాశం లేకుండా రోడ్లను మూసివేసి పాదచారులను తీవ్ర ఇబ్బందులు పెడుతున్నారు. ఈ విషయంలో అటు పురపాలక సంఘం అధికారులు కానీ పోలీసులు కానీ దృష్టి సారించటంలేదు. ఏదైనా ప్రైవేటు ఫంక్షన్ నిర్వహించదలచుకుంటే ఒకరోడ్డులోనే కార్యక్రమాలు నిర్వహించుకుని కొన్ని గంటల తర్వాత కార్యక్రమాలు పూర్తిచేసి కొని ట్రాఫిక్ ని వదిలితే ఇబ్బందులు ఉండవు. కానీ వారి అవసరాల కోసం రాకపోకలకు ఇబ్బంది కలిగిస్తున్న వారిపై అధికారులు చర్యలు తీసుకోవాలని పట్టణ వాసులు కోరుతున్నారు. ముఖ్యంగా బస్టాండ్ వద్ద కూడా నిత్యం ఆటోలు రోడ్డుపై అడ్డదిడ్డంగా నిలుపుతున్నారు. అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని ముక్తకంఠంతో పట్టణ ప్రజలు కోరుతున్నారు.



# సీసీ వేశారు.. సైడ్లు మరిచారు!!

### కనీసం మట్టి కూడా పోయని వైనం

(పరకాల ప్రభాత వార్త)

పరకాల మండల పరిధిలోని వెంకటాపూర్ గ్రామ పంచాయతీ పరిధిలోని సీసీరోడ్డు వేసి సైడ్లు మట్టి పోయకుండ మరిచారని గ్రామస్తులు



తెలిపారు. గ్రామంలో నూతన సీసీరోడ్లు ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నాయి. సీసీ రోడ్లు వేసి కనీసం మట్టి కూడా వేయలేని దుస్థితి నెలకొంది. గ్రామస్తులు పంచాయతీ అధికారులకు సమాచారం ఇచ్చినా పట్టించుకొని పరిస్థితి లేదు. అదే విధంగా ఆయా గ్రామాల్లో ఇదే పరిస్థితి నెలకొంది. రోడ్లు వేసి సైడ్లకు మట్టి పోయని పరిస్థితి. లక్షలు పెట్టి రోడ్లు వేస్తారు కానీ వేల రూపాయలు మట్టి పోయడానికి ఎందుకు సంకోచిస్తున్నారో అర్థం కావడం లేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.

# కేసీఆర్ మాటలు ప్రజలు నమ్మరు!!

### బీజేపీ పట్టణ అధ్యక్షుడు గాజుల నిరంజన్

పరకాల ఏప్రిల్ 29 (ప్రభాత వార్త)

పదేళ్ల బీఆర్ఎస్ పాలన లో ప్రజలను పట్టించుకోని కేసీఆర్ వరంగల్ సభలో నీతులు మాట్లాడితే ఇంకా ప్రజలు నమ్మే స్థితిలో లేరని పరకాల బీజేపీ పట్టణ అధ్యక్షుడు గాజుల నిరంజన్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వరంగల్ సభలో కేసీఆర్ మాట్లాడిన మాటలు విన్న తరువాత అధికారం పోయిన భ్రమలో మాట్లాడుతున్నారని పేర్కొన్నారు. ఇచ్చిన హామీలు తుంగలో తొక్కి పదేళ్ల ప్రజలను అన్ని రంగాల్లో మోసం చేసి ఇంకా కాకమ్మ కథలు చెబితే ప్రజలు నమ్మరు కేసీఆర్ అంటూ విమర్శించారు. అధికారంలో ఉన్నప్పుడు ఇచ్చిన ప్రధాన హామీలు ఎందుకు నెరవేర్చలేదో వాటి గురించి మాట్లాడలేదు అని ఎద్దేవా చేశారు. పదేళ్ల మీ పాలన పట్ల ప్రజలకు బేజారయి గద్దెదించారని గుర్తు చేశారు. మళ్ళీ అధికారంలోకి రావడానికి ఎన్నో ప్రయత్నాలు చేస్తున్న బీఆర్ఎస్ ఆశలు పగటి కలలు మాత్రమే అని స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్రం కోసం ప్రాణ త్యాగాలు చేసిన అమర వీరుల కుటుంబాలను మరిచిపోయారని అన్నారు. వాళ్లకు ఏం చేశారని ప్రశ్నించారు.



# గూడూరు వార్త

గూడూరు, కొత్తగూడ, గంగారం, కేసముద్రం

# పద్మశాలి సంఘం మండల కమిటీ ఎన్నిక.

శాయంపేట, ఏప్రిల్ 29, (ప్రభాతవార్త)

మండల కేంద్రంలోని చేనేత సహకార సంఘంలో అఖిల భారత పద్మశాలి సంఘం అనుబంధ తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం మండల కమిటీ సమావేశానికి మండల అధ్యక్షుడు వంగర సాంబయ్య అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా జిల్లా ప్రధాన కార్యదర్శి డిడి రమేష్ పాల్గొని మాట్లాడుతూ మండల కమిటీ పూర్తిస్థాయి ఎన్నిక, సభ్యత్వ నమోదు గ్రామ, మండల మహిళా కమిటీల పై చర్చ, యువజన సంఘం పూర్తి స్థాయి ఎన్నిక గురించి దిశా నిర్దేశం చేశామని అ



ఖిల భారత పద్మశాలి సంఘ మండల అధ్యక్షునిగా వంగర సాంబయ్య, ఉపాధ్యక్షుడుగా చిందరవి,ముదిగొండ సంతోష్ ప్రధాన కార్యదర్శిగా సామల ధనుంజయ్, సహాయ కార్యదర్శి మోత్కూరి సత్యనారాయణ కుసుమ చంద్రమోళి, కొండా ముకుందం కార్యనిర్వాహణ కార్యదర్శి బాసని మల్లికార్జున్, కోశాధికారిగా దిడ్డిప్రభాకర్, ప్రచార కార్య దర్శిగా వలుప దాసు రాము లను ఎన్నుకున్నారు.

# బీఆర్ఎస్ పార్టీ నుండి గణేష్ బహిష్కరణ.

శాయంపేట, ఏప్రిల్ 29, (ప్రభాతవార్త)

బీఆర్ఎస్ పార్టీ నుండి శాయంపేట గ్రామానికి చెందిన పోలిశెట్టి గణేష్ ను బహిష్కరిస్తున్నట్లు ఆ పార్టీ మండల అధ్యక్షుడు గంగుల మనోహర్ రెడ్డి ఒక ప్రకటనలో వెల్లడించారు.బీఆర్ఎస్ పార్టీ కార్యక్రమాలకు రావాలని సమాచారం ఇచ్చిన ఇవ్వలేదని గ్రామ శాఖ అధ్యక్షుడు గాజె రాజేందర్ తప్పుడు ప్రచారం చేస్తూ పార్టీ వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడుతున్నాడని అన్నారు. పార్టీ ఆవిర్భావ సభకు జన సమీకరణ చేపట్టాలని గ్రామంలో నిర్వహించిన సమావేశానికి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి వచ్చిన రోజు కూడా పార్టీ సమావేశాలకు మాకు సమాచారం ఇవ్వడం లేదని పొడి శెట్టి గణేష్ పార్టీకి వ్యతిరేకంగా అనుసరిస్తూ, పార్టీ సమావేశాలకు హాజరుకాకుండా తప్పుడు ప్రచారం చేస్తున్నందుకే పార్టీ నుండి శాశ్వతంగా బహిష్కరిస్తున్నట్లు మనోహర్ రెడ్డి తెలిపార

# కామ్రేడ్ గంగిల్ల లింగారెడ్డి విగ్రహావిష్కరణ

హసన్ పర్తి, ఏప్రిల్ 29, (ప్రభాతవార్త.:

హసన్ పర్తి మండలం ఎల్లాపూర్ గ్రామంలో మే 1న ఉదయం 10 గంటలకు సిపిఐ సీనియర్ నాయకులు గంగిల్ల లింగారెడ్డి విగ్రహాన్ని తెలంగాణ రాష్ట్ర సిపిఐ సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాస్ రావు ఆవిష్కరించనున్నారని బికేఎంయు జాతీయ నాయకులు మోతె లింగారెడ్డి, హసన్ పర్తి మండలం సిపిఐ కార్యదర్శి మెట్టు శ్యాంసుందర్ రెడ్డి, ఆల్ ఇండియా ప్రోగ్రెస్ ఫోరం నాయకులు నేదునూరి రాజమోళి తెలిపారు. మంగళవారం మండలంలోని అనంతసాగర్, మడిపల్లి, సుబ్బయ్య పల్లి, జయగిరి, మునిపల్లి, చింతగట్టు, ఎల్లాపూర్ గ్రామాలలో తిరిగి గంగిల్ల



లింగారెడ్డి విగ్రహావిష్కరణ, వర్ధంతి సభను విజయవంతం చేయాలని వారు కోరారు. అలాగే మే 26,27 తేదీలలో హసన్ పర్తి మండల కేంద్రంలో జరుగు జిల్లా సిపిఐ మహాసభలను విజయవంతం చేయాలని మడిపల్లి గ్రామంలో గ్రామ శాఖ కార్యదర్శి జక్కుల సాంబరాజు నేతృత్వాన కరపత్రాలను విడుదల చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాయకులు డి రాము, వెంకటేష్, సాంబరాజు, సమ్మయ్య, బుర్ర వెంకటేష్, బుర్ర చంద్రమోళి, జక్కుల ఓదెల్, బుర్ర సుధాకర్, ముద్రవేణి రాజు, జక్కుల బన్నీ, జక్కుల అశోక్, ముంజ రంజిత్, అనిల్, జక్కుల రాజు, జక్కుల రాజ్ కుమార్, సమ్మయ్య, జంపాల రాము తదితరులు పాల్గొన్నారు.

# వాగులను తోడేస్తున్న ఇసుక తోడేళ్లు..!

**-మహముత్తారంలో జోరుగా అక్రమ ఇసుక రవాణా..**

**-బరితేగించేస్తున్న ఇసుక అక్రమ రవాణాదారులు..**

**-వాల్టా చట్టానికి తిలోదకలిస్తున్న మిన్నకుండి పోయిన వైనం**

**-పెదవి విరుపు మాటలతో అధికారుల అండదండలు..!**

**-స్మగ్లర్లకు స్వర్గ ద్వారమైన జిల్లెళ్ల వాగు..**

**-జిల్లా కలెక్టర్ సారు చొరవతో నియంత్రించాలని వేడుకోలు..**

*మహముత్తారం, ఏప్రిల్ 29, ప్రభాతవార్త*

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహముత్తారం మండలంలోని వాగులల్లో అధికారుల అండదండలతో ఇసుక అక్రమ రవాణాదారులు బరితెగించేస్తున్నారనే దానికి నిదర్శనం మహముత్తారం మండలంలోని జిల్లెళ్ల వాగు. ఇందుకు సంబంధించిన వివరాల మేరకు..మహముత్తారం మండలంలోని పోలారం-ఊట్లపల్లి గ్రామాల మధ్య గల జిల్లెల్ల వాగులో ఎలాంటి అనుమతులు లేకుండా గత కొద్ది కాలంగా లక్షల విలువ చేసే ఇసుక సహజ వనరును తోడేసుకుంటు సోమ్ము చేసుకుంటున్నా కానీ అధికారులు మాత్రం నిశ్శబద్ధం



పాటిస్తున్నారు. వారికి సమాచారం ఉన్నా కానీ ఇసుక రవాణాను మాత్రం నియంత్రించడంలో విఫలమౌతున్నారనే అనేక ఆరోపణలు ఉన్నాయి. అధికారులకు ఇసుక అక్రమార్కులు మాముళ్ల కురిపిస్తు తమ దందాను మాత్రం ఆగనీయకుండా యధేచ్ఛగా కొనసాగించడం గమనార్హం. ఇంత అండదండలు లేకుంటే మండలకేంద్రంలో యధేచ్ఛగా అక్రమ ఇసుక రవాణా ఎలా సాగుతుందని జనం చర్చించుకోవడం గమనార్హం. ఏది ఏమైనా కానీ సంబంధిత అధికార యంత్రాంగం ఇసుక అక్రమ రవాణాదారుల మాముళ్లకు కక్కుర్తిపడే ఇంతా జరుగుతున్నా వారికి సైరన్ సిగ్నల్‌గా మారిపోతుందనే చెప్పుకోవచ్చు. రాత్రి వేళల్లో ట్రాక్టర్ల మోతతో వైరనా పడుతున్న గ్రామీణ ప్రాంత ప్రజలు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నారని ఆరోపిస్తున్నారు. అర్ధరాత్రి అయితే చాలు మైనర్లు, మేజర్లు, లైసెన్సు లు లేని వారు సైతం ఇసుక రవాణాలో అతి వేగంతో రవాణా చేస్తూ జనాల ప్రాణాలతో చలాగాటం ఆడుతున్నారని అంటున్నారు. ఇంతా జరుగుతున్న కానీ సబంధిత తహశీల్దార్, వారి కార్యాలయ సిబ్బంది మాత్రం పెదవి విరుపున ఉండడం వెనుకాల ఆంతర్యాం ఏంటోనని జనం జుగుబ్స వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ ఆదాయానికి గండికొడుతున్న కానీ స్మగ్లర్లకే ఒకింత వంత పాడుతూ వారికే సైరన్‌ను ఇండైరెక్ట్‌గా మోగిస్తు వారు సోమ్మును కూడబెట్టుకుంటున్నారని, ఇలాంటి వారు ప్రజలకు ఎలాంటి సేవలు చేస్తారని పలువురు చర్చించుకోవడం కొసమెరుపు. ఏదిఏమైనా కానీ నిబంధనలకు విరుద్ధంగా వాల్టా చట్టానికి తూట్లు పొడుస్తూ భూగర్భ జలాలను అడుగంటిపోయే విధంగా ఇసుకను అక్రమంగా తరలించుకుంటూ సోమ్ము చేసుకుంటున్నా వారిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ సార్‌ను మహముత్తారం మండల ప్రజలు వేడుకుంటున్నారు. అదేవిధంగా ఈస్మగ్లర్లకు అండదండలుగా నిలుస్తున్న వారేవరో కలెక్టర్ సారు ప్రత్యేక విచారణ చేపట్టి కఠిన చర్యలు



చేపడితే కానీ మండలంలోని సహజవనరు అయిన ఇసుక అక్రమ రవాణా సాగకుండా అడ్డుకట్ట వేసినట్లు అవుతుందని మండల ప్రజలు కోరుతున్నారు.

# మాజీ ఎమ్మెల్యే ఒంటెద్దు పోకడలతో పార్టీకి తీరని నష్టం

**-ఎల్కతుర్తి సభకు జనాలను తరలించడంలో ఫెయిల్**

**-బిఆర్ఎస్ మాజీ ప్రజాప్రతినిధులెక్కడా**

**-మానుకోటలో చర్చనీయాంశంగా మారిన అంతర్గాత విభేదాలు**

*మహబూబాబాద్ బ్యూరో,ప్రభాతవార్త:*

మహబూబాబాద్ మాజీ ఎమ్మెల్యే ఒంటెద్దు పోకడలతో నియోజకవర్గంలో పార్టీకి తీవ్ర నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని సొంతపార్టీ నాయకులే బహిరంగంగా విమర్శిస్తున్నారు. గత ఆదివారం ఎల్కతుర్తిలో జరిగిన బిఆర్ఎస్ రజతోత్సవ వేడుకలకు మహబూబాబాద్ నుండి ప్రజలను తీసుకెళ్లడంలో తీవ్రంగా విఫలం కావడంతో నియోజకవర్గంలో పార్టీ మనుగడ లేకుండా



పోతుందనే అనుమానాలను పలువురు వ్యక్తం చేస్తున్నారు. పార్టీ అధినాయకత్వం నాయకులందరిని కలుపుకొని పోవాలని సూచిస్తుంటే మానుకోటలో మాత్రం మాజీ ఎమ్మెల్యే తీరు అందుకు భిన్నంగా ఉందని కార్యకర్తలు చర్చించుకుంటున్నారు. మంగళవారం స్థానిక మాజీ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగిన విలేఖరుల సమావేశంలో కనీసం మాజీ మున్సిపల్ చైర్మన్, మాజీ వైస్‌చైర్మన్‌లు కూడా లేకపోవడమే కాకుండా మాజీ వార్డు కౌన్సిలర్లు కూడా లేకపోవడంతో కార్యకర్తలు అయోమయంలో పడ్డారు. పార్టీ కోసం ఆహర్నిశలు కృషిచేస్తే మాకు కనీసం సమాచారం లేకుండా కార్యక్రమాలు కొనసాగిస్తున్నారని మాజీ వార్డు కౌన్సిలర్లు ఆరోపిస్తున్నారు. అదేవిధంగా నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో పార్టీ కార్యకర్తలకు కనీస సమాచారం ఇవ్వకుండా స్థానిక లీడర్లు మాత్రమే వెళ్లారని కార్యకర్తలను పట్టించుకోలేదని గ్రామాల్లోని బిఆర్ఎస్ కార్యకర్తలు ఆగ్రహంతో ఊగిపోతున్నారు. నాయకులల్లో సమన్వయం లోపించిందనడానికి మాజీ ఎమ్మెల్యే నిర్వహించిన విలేఖరుల సమావేశమే నిదర్శనం. నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీలో అసలు ఏం జరుగుతుందోనని ఇలాగే కొనసాగితే రాబోయే రోజుల్లో నియోజకవర్గంలో పార్టీ కనుమరుగయ్యే దుస్థితి ఏర్పడుతుందని పార్టీ సీనియర్ నాయకులు, మేధావులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా మాజీ ఎమ్మెల్యే తీరు మార్చుకోకపోతే రాబోయే రోజుల్లో అధినాయకత్వానికి పిర్యాదు చేయక తప్పదని మాజీ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు బహిరంగంగానే చర్చించుకుంటున్నారు.

# రైతుల కోసమే భూభారతి చట్టం

**జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్**

*దంతాలపల్లి ఏప్రిల్ 29 ప్రభాతవార్త*



రాష్ట్రంలో రైతులు పడుతున్న ఇబ్బందులను గుర్తించి, ధరణి పోర్టల్ లో నెలకొన్న భూ సమస్యల శాశ్వత పరిష్కారం కోసమే రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భూభారతి చట్టం అమలులోకి తెచ్చిందని మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు. మండల కేంద్రంలోని శ్రీ బాలాజీ ఫంక్షన్ వేదికలో భూభారతి చట్టం పై అవగాహన సదస్సు తొర్రూరు ఆర్డీవో గణేష్ అధ్యక్షతన మంగళవారం నిర్వహించారు. సదస్సు ముఖ్య అతిథిగా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ హాజరయ్యారు. కార్యక్రమాన్ని తెలంగాణ గీతం ఆలపించి, పీపీటీ చదివి, చట్టంలోని అంశాలను రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయనున్న భూభారతి చట్టం చారిత్రాత్మకమన్నారు. సులభరీతిలో, అత్యంత పారదర్శకంగా ఈ నూతన చట్టాన్ని ప్రభుత్వం రూపొందించిందని వెల్లడించారు. భూ సమస్యల పరిష్కారానికి భూభారతి చట్టం రైతులకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. గతంలో ధరణి వలన భూ సమస్యలు పూర్తి స్థాయిలో పరిష్కారానికి నోచుకోలేదని, కోర్టు ను ఆశ్రయించలేక రైతులు ఇబ్బందులు ఎదుర్కొన్నారని తెలిపారు. భూభారతి ఆర్.ఓ.ఆర్ చట్టం 2025 ద్వారా భూ సమస్యల పరిష్కారానికి వివిధ సెక్షన్లను రూపొందించి, తహశీల్దార్, ఆర్డీవో, కలెక్టర్ స్థాయిలో మూడంచెల పరిష్కార మార్గాలను రూపొందించినట్లు తెలిపారు. దీనితో పాటుగా ఉచిత న్యాయ సేవలను సైతం ప్రభుత్వం అందిస్తుందన్నారు. ప్రభుత్వం క్షేత్రస్థాయిలో గ్రామ పరిపాలన అధికారులను, సర్వేయర్లను నియమించడం కోసం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందన్నారు.

# విశ్రాంత జీవితం ప్రశాంతంగా గడపాలి

**-జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే**

*ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో*



పదవి విరమణ అనంతరం విశ్రాంత జీవితం ప్రశాంతంగా గడపాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే అన్నారు. టేకుమట్ల పోలీసు స్టేషన్‌లో విధులు నిర్వర్తిస్తూ మంగళవారం పదవి విరమణ పొందిన ఏఎస్ఐ పింగళి అమరేందర్ రెడ్డిని జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ కిరణ్ ఖరే పూలమాలవేసి, శాలువాతో సత్కరించి, గృహపకరణాలు అందించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ..ప్రతీ ప్రభుత్వ ఉద్యోగికి పదవీ విరమణ అనివార్యమన్నారు. ఎన్నో సవాళ్లతో కూడుకుని వున్న పోలీస్ ఉద్యోగం సంపూర్ణంగా పూర్తి చేసి పదవి విరమణ పొందడం గొప్ప విషయం అన్నారు. పదవీ విరమణ పొందుతున్న అధికారులు, సిబ్బంది ఆరోగ్యాన్ని కాపాడుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ బోనాల కిషన్, ఏఆర్ అదనపు ఎస్పీ వేముల శ్రీనివాస్, రిజర్వ్ ఇన్స్‌పెక్టర్‌లు నగేష్, రత్నం, కిరణ్, శ్రీకాంత్, అమరేందర్ రెడ్డి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# నిరుపేదలకు అండగా ఉంటాం

**పర్శ సాయి కుటుంబాన్ని తప్పకుండ ఆదుకుంటాం జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాష**

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ:*

జనగామ లోని కుర్మ వాడ కి చెందిన పర్శ సాయి మల్లయ్య, లక్ష్మి ౖ అనే దంపతులు తమ చిన్న కుమారుడు సాయి మానసిక, శారీరక వైకల్యం తో బాధ పడుతున్నాడని... తమ ఆర్థిక పరిస్థితి బాగా లేనందున ఆ కుమారున్ని పోషించ లేకపోతున్నామని...తమను ప్రభుత్వ పరంగా ఆదుకోవాలని వేడుకుంటు..నిన్నటి గ్రీవెన్స్ లో అర్జీ పెట్టుకున్నాడు అయితే భూ భారతి చట్టం మీద నిన్న దేవరోప్పుల మండలం జరిగిన అవగాహన సదస్సు కు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ హాజరు కాగా.. నిన్నటి గ్రీవెన్స్ కార్యక్రమాన్ని అదనపు కలెక్టర్ లు నిర్వహించారు. ఈ నేపథ్యంలో సి ఎం ఓ కార్యాలయం ఆదేశాల మేరకు రెవెన్యూ, మున్సిపల్ అధికారులను పర్శ సాయి నివాసం కి వెళ్లి వారి పరిస్థితి ని ప్రత్యక్షంగా తెలుసుకొని... నివేదిక సమర్పించాలిసిందిగా కలెక్టర్ ఆదేశించారు. మంగళవారం జనగామ ఆర్డీఓ గోపీరామ్, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు పర్శ సాయి ఇంటికి వెళ్లి వారి పరిస్థితి ని గమనించి ప్రస్తుతం వారు ఉంటున్న నివాసం, ఆర్థిక పరిస్థితి గురించి కలెక్టర్ కి వివరించారు. వారికి ఉన్న స్థలం లో ప్రభుత్వ నియమ నిబంధనలకు అనుగుణంగా ఇందిరమ్మ ఇల్లు మంజూరు అయ్యేలా ప్రభుత్వానికి నివేదిక తయారు చేసి పంపించాలని కలెక్టర్ సంబంధిత అధికారులకు తెలిపారు. అలాగే రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా వారికి ఉపాధి కల్పించుటకు అలాగే వారి కుమారుడు సాయి కి మెరుగైన వైద్య సౌకర్యం కోసం నిమ్స్ కి పంపించేందుకు తగు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.

# దీర్ఘకాలిక భూ సమస్యలు శాశ్వత పరిష్కారానికి భూ భారతి

## జిల్లా కలెక్టర్ ప్రావీణ్య,

పరకాల ఏప్రిల్ 29( ప్రభాత వార్త)

సమస్యల శాశ్వత పరిష్కారానికి భూ భారతి ఎంతగానో దోహద పడుతుందని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య అన్నారు. మంగళవారం పరకాల పట్టణంలోని ఆర్ఆర్ గార్డెన్ లో నిర్వహించిన భూభారతి చట్టం పై అవగాహన సదస్సులో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, ఆర్డీవో డాక్టర్ నారాయణ, తదితరులు పాల్గొన్నారు. భూభారతినూతన ఆర్వోఆర్ చట్టం పై పరకాల మండలం పరిధిలోని గ్రామాలు, మున్సిపాలిటీ పరిధిలోని రైతులు, ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సదస్సులో భూభారతి నూతన ఆర్వోఆర్ చట్టంలోని మార్గదర్శకాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ప్రదర్శించగా పరకాల ఆర్డీవో డాక్టర్ కె. నారాయణ రైతులు, ప్రజలకు చదివి వినిపించారు. ఈ సదస్సులో పరకాల పరిధిలోని వివిధ గ్రామాలు, మున్సిపల్ పరిధిలోని రైతులు, ప్రజలు తాము గత కొంతకాలంగా ఎదుర్కొంటున్న భూసమస్యల పరిష్కారం గురించి జిల్లా కలెక్టర్, అధికారాలకు వివరించగా ఆర్డీవో సమాధానమిచ్చారు. రైతులు ప్రజలు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ భూ సమస్యల పరిష్కారం కోసం తీసుకువచ్చిన భూభారతి చట్టంలోని మార్గదర్శకాలను రైతులు, ప్రజలు తెలుసుకోవాలన్నారు. భూభారతి చట్టంలోని అంశాలకు సంబంధించిన కరపత్రాలను అందించామని, అందులోని ప్రతి సెక్షన్ గురించి సదస్సుకు హాజరైన ప్రతి ఒక్కరు తెలుసుకొని తమ తమ గ్రామాల్లోని రైతులు ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. భూభారతి చట్టానికి సంబంధించి అన్ని అంశాలు జూన్ రెండో తేదీ నుంచి అందుబాటులోకి రానున్నాయని అన్నారు. భూ సమస్యలపై భూభారతి చట్టం ద్వారా అప్పీల్ చేసుకున్నట్లయితే వాటిని విచారించి చట్టం ద్వారా తగిన పరిష్కారం లభిస్తుందన్నారు. భూ సమస్యల పరిష్కారానికి కొత్తగా సాదా బైనామా ద్వారా దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం కల్పించాలని అవగాహన సదస్సులలో పాల్గొన్న రైతులు, ప్రజలు తమ దృష్టికి తీసుకువస్తున్నారని పేర్కొన్నారు. గ్రామాలు, హనుమకొండ అర్బన్ ప్రాంతం తో పాటు పరకాల టౌన్ కు సంబంధించి రైతులు, ప్రజలు సూచించిన విధంగా సాదాబైనామా దరఖాస్తుల అంశాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామన్నారు. త్వరలో భూభారతి ఆన్లైన్ పోర్టల్ అందుబాటులోకి రానుందని, భూ సమస్యల పరిష్కారం కోసం పోర్టల్లో దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ విజయలక్ష్మి ,, ఎంపీడీవో ఆంజనేయులు, మున్సిపల్ కమిషనర్ వెంకటేష్, వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ రాజిరెడ్డి, కుంకుమేశ్వర స్వామి ఆలయ కమిటీ చైర్మన్ రాజేశ్వరరావు,ఆయా గ్రామాల రైతులు,



# ప్రమాదాల నివారణకు వేగంగా చర్యలు

హసన్ పర్తి, ఏప్రిల్ 29 ప్రభాతవార్త.

వర్ధన్నపేట ఎమ్మెల్యే కె. ఆర్ నాగరాజు సూచన మేరకు, హసన్ పర్తి మండల తహసిల్దార్ ఆఫీస్ నుంచి సీతంపేట క్రాస్ వరకు నిత్యం రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రదేశాలను సంబంధిత అధికారులు మంగళవారం పరిశీలించారు. ప్రమాదాల నివారణకు వెంటనే స్పందించి రోడ్డు ప్రమాదాల నుంచి కాపాడేందుకు తక్షణమే 2 కోట్ల నిధులు కేటాయించగా నేడు ప్రత్యక్షంగా సంబంధిత అధికారులతో హసన్ పర్తి డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కలిసి ప్రమాదం జరిపి స్థలాలను పరిశీలించారు. పెద్ద చెరువు కట్ట సమీపంతో పాటు సీతంపేట క్రాస్ రోడ్ ప్రాంతాలలో నిత్యం తరచూ రోడ్డు ప్రమాదంలో జరుగుతూ చాలావరకు మరణిస్తున్నారనీ ఈ రోడ్డు మార్గంలో సెంట్రల్ లైటింగ్, డివైడర్లు లేకపోవడంతో నిత్యం రోడ్డు ప్రమాదాలు సంభవించే అనేకమంది మరణించడం జరుగుతుందని వారు అధికారులకు సూచించారు. ఇట్టి ప్రమాదాలను ఎలాగైనా నివారించాలని స్థానిక ఎమ్మెల్యే కె. ఆర్ నాగరాజు తక్షణమే 2 కోట్ల రూపాయల తో పనులు చేపట్టాలని అధికారులకు సూచించడం. జరిగిందని కార్యకర్తలు తెలిపారు. అందులో భాగంగా మంగళవారం సంబంధిత అధికారులు ప్రమాదాలు చెరుకు స్థలాలను పరిశీలించి ఒక అంచనాకు రావడం జరిగినదని వారు తెలిపారు.గత పాలకులు 10సం. లుగా ఎన్నో ప్రమాదాలు జరిగిన పట్టించుకున్న పాపాన పోలేదు కాని ఇప్పుడు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రజల ప్రాణాలను దృష్టిలో పెట్టుకొని దూర దృష్టితో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో నిధులు తెస్తే, బిజెపి, బీఆర్ఎస్ నాయకులు అసత్య ప్రచారాలతో జబ్బలు తడుముకోవడం సిగ్గుచేటని వారు హేళన చేశారు. నాలుగున్నర ఏళ్ళు కళ్ళు మూసుకున్న కార్పొరేటర్ పదవి కాలం దగ్గర పడటంతో ప్రజల దృష్టిని మళ్లించడానికి అనవసరపు పనులు చేపడుతూ ఉనికిని చాటుకునే ప్రయత్నం చేయడం ప్రజలు గమనిస్తున్నారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు కనపర్తి కిరణ్ మాజీ దేవస్థానం చైర్మన్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు. జన్ను రవీందర్. మాజీ జడ్పిటిసి లు వింజమూరి వెంకటేశ్వర్లు, పోతరాజు ప్రభాకర్. మాజీ వరంగల్ గ్రీన్ మార్కెట్ డైరెక్టర్ వీసం సురేందర్ రెడ్డి,కొడల మురళి. పెద్దమ్మ నరసింహా రాములు యూత్ అధ్యక్షులు ఇందిరమ్మ కమిటీ సభ్యులు తాళ్ల మధు. బోయిని శశికాంత్. సోషల్ మీడియా కోఆర్డినేటర్ ,ఎర్రగట్టుగుట్ట ధర్మకర్త బిగుళ్ల సురేష్. కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



# ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే.

శాయంపేట, ఏప్రిల్ 29, (ప్రభాతవార్త)

శాయంపేట మండలం తహరాపూర్ గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ప్రారంభించారు.ఈ మేరకు ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులు మద్దతు ధర పొందాలంటే ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలకే వరి ధాన్యాన్ని తీసుకురావాలన్నారు. దళారులను నమ్మి మోసపోకుండా జాగ్రత్తపడాలని అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రంకు తీసుకువచ్చే రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా నిర్వాహకులు తగిన ఏర్పాట్లు చేయాలని పేర్కొన్నారు. అధికారుల పర్యవేక్షణలో కొనుగోలు కేంద్రాలు నడవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్థానిక తహసిల్దార్ కల్యల సత్యనారాయణ,ఎంపీడీవో ఫణి చంద్ర, ఏపీఎం శ్రీధర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దూదిపాల బుచ్చిరెడ్డి, చిందం రవి, నిమ్మల రమేష్, పోలేపల్లి శ్రీనివాసరెడ్డి, జిన్న రాజేందర్, రేణుకుంట్ల సదయ్య, కుక్కల తిరుపతి,బడుగు అశోక్, ఎల్ సమ్మయ్య, చందనాల సునీల్ మండల మాజీ ప్రజా ప్రతినిధులు ఐకెపి సెంటర్ నిర్వాహకులు పాల్గొన్నారు.



# మృతుల కుటుంబాలను పరామర్శించిన ఝాన్సీ రాజేందర్ రెడ్డి

రాయపర్తి ప్రభాతవార్త మార్చి 29

నేడు రాయపర్తి మండలం,సూర్య తండా గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు దేశ్యా నాయక్ గారు నిన్న సాయంత్రం ఆనారోగ్యంతో మరణించగా,ఈరోజు వారి పార్థీవ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి,ప్రగాఢ సానుభూతి తెలియజేసిన. గౌరవ పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ శ్రీమతి ఝాన్సీ రాజేందర్ రెడ్డి గారు, అనంతరం పొన్న నాయక్ తండా గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కోళ్య నాయక్ గారు,ఆనారోగ్యంతో మరణించగా,ఈరోజు వారి పార్థీవ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి,కుటుంబ సభ్యులను పరామర్శించిన. గౌరవ పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ శ్రీమతి ఝాన్సీ రాజేందర్ రెడ్డి గారు ఝాన్సీ రెడ్డి గారి వెంట ఈ కార్యక్రమంలో బ్లాక్ అధ్యక్షులు హమ్య నాయక్,మండల పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి మరియు,మండల ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సాఫ్ట్ బాల్ మహిళా జట్టు ఎంపిక

ఎడ్యుకేషన్ కేయు, ఏప్రిల్ 29 ప్రభాతవార్త:

కాకతీయ యూనివర్సిటీ ఆల్ ఇండియా ఇంటర్ యూనివర్సిటీ మహిళ



సాఫ్ట్ బాల్ జట్టును ఎంపిక చేసినట్టు కేయూ క్రీడా కార్యదర్శి ఆచార్య వై వెంకయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని నెల్లూరు జిల్లాలో విక్రమ సింహపురి యూనివర్సిటీలో జరిగే పోటీలలో ఈ జట్టు పాల్గొంటుందని వారు తెలిపారు. క్రీడాకారులకు కేయూ ఉపకులపతి ఆచార్యకే ప్రతాపరెడ్డి రిజిస్ట్రార్ ఆచార్య రామచంద్రం అభినందనలు తెలిపారు.

# సీఎంను కలిసిన కాంట్రాక్ట్ అధ్యాపకులు

ఎడ్యుకేషన్ కేయూ, ఏప్రిల్ 29 ప్రభాతవార్త:

యూనివర్సిటీ లలో పని చేస్తున్న కాంట్రాక్ట్ అధ్యాపకులను రెగ్యులర్ చేయాలని కోరుతూ ముఖ్యమంత్రి యనమల రేవంత్ రెడ్డి ని కాకతీయ యూనివర్సిటీ కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్ కోఆర్డినేషన్ కమిటీ కేయూ



నేతలు డా. సాదు రాజేష్, డా. జూల సత్య, డా. టీ. నాగయ్య తదితరులు కలిసి తమ సమస్యలకు సంబంధించిన వినతి పత్రాన్ని అందజేశారు. దీర్ఘ కాలంగా యూనివర్సిటీలలో పనిచేస్తున్న మాకు తగిన న్యాయం చేయాలని గత పది రోజుల నుండి సమ్మెను కొనసాగిస్తున్నామని, అనేక సంవత్సరాల యూనివర్సిటీలలో కాంట్రాక్ట్ అధ్యాపకులుగా చాలి చాలని వేతనాలతో పనిచేస్తున్నామని తక్షణమే యూజీసీ పే స్కేల్ ను అమలు చేయాలని కోరడం జరిగింది. సీఎం సానుకూలంగా స్పందిస్తూ అధికారులకు సమాచారం ఇచ్చి తొందరలోనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారని తెలిపారు.

# సమ్మె కొనసాగిస్తున్న యూనివర్సిటీ కాంట్రాక్ట్ అధ్యాపకులు

ఎడ్యుకేషన్ కేయూ, ఏప్రిల్ 29 ప్రభాతవార్త:

కాకతీయ యూనివర్సిటీ కాంట్రాక్ట్ అధ్యాపకులు 11 వ రోజు తమ సమ్మెను కాకతీయ యూనివర్సిటీ అడ్మినిస్ట్రేషన్ బిల్డింగ్ ఎదురుగా కొనసాగించడం జరిగింది. ఈ సందర్భంగా కాంట్రాక్ట్ అధ్యాపకుల జేఏసీ నేతలు డాక్టర్ ఆశీర్వాదం, డాక్టర్ ఏటీపీటీ ప్రసాద్, డాక్టర్ గడ్డం కృష్ణ తదితరులు మాట్లాడుతూ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు వివిధ యూనివర్సిటీలలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్ల కి ఉద్యోగ భద్రత కల్పించాల్సిన బాధ్యత ఉందని, లేనట్లయితే రాష్ట్రంలో 12 యూనివర్సిటీలు సంక్షోభంలోకి వెళ్లబోతున్నాయని, అనేక సంవత్సరాల తరబడి విద్యా ప్రమాణాలను కాపాడుతున్న కాంట్రాక్ట్ అధ్యాపకులను విస్మరించడం తగిదు కాదని ఈ సందర్భంగా విమర్శించారు 1270 కు పైగా కుటుంబాలు ఆవేదనతో సమ్మెలోకి రావడం జరిగిందని ఆయా యూనివర్సిటీలో వి.సీలు బాధ్యతలు తీసుకొని ఈ సమస్య పరిష్కారానికి చొరవ చూపాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో డా. శ్రీధర్ కుమార్ లోథ్,,డాక్టర్ కనకయ్య, డాక్టర్ సతీష్ ,డా. సూర్యనారాయణ, డా. చంద్రశేఖర్, ప్రసాద్, వీణ, కవిత , రాజు,రఘు వర్ధన్ రెడ్డి,డా.సునీత,డా. భాగ్య, డా.శ్రీలత డా. సత్యనారాయణ, విద్యాసాగర్, బ్రహ్మం, డాక్టర్ కే మధుకర్ రావు, డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ శ్రీదేవి, డాక్టర్ ఆరూరి సూర్యం డాక్టర్ రమేష్ సౌజన్య, లక్ష్మి ,, సుచరిత పాల్, సరిత, రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

